సప్తగిరి రియల్ ఎస్టేట్

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 21 | సంచిక : 359 | వెల : 4 | శుక్రవారం 06 డిసెంబర్ 2024 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12



- అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత
- వారికి మొదటగా ఇండ్ల కేటాయింపు
- ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల కేటాయింపు
- మొత్తంగా 4.50 లక్షల ఇండ్ల నిర్మాణం
- ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులు
- పరిపాలనా అనుమతులు కూడా ఇచ్చేశాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- లబ్ధిదారుల ఎంపిక ప్రత్యేక మొబైల్ యాప్
- ఎంపికపై ప్రభుత్వం కీలక నిర్ణయం
- సచివాలయంలో యాప్‌ను ఆవిష్కరించిన సీఎం

## ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత

# క్రమంలో కేటాయిస్తాం

**హైదరాబాద్,డిసెంబర్ 5:** ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకే లబ్ధికారుల ఎంపికపై ఎలాంటి విమర్శలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియో గిస్తోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను జోడించి ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. గురువారం తెలంగాణ సచివాలయంలో ఈ యాప్‌ను ఆవిష్కరించారు. ఇండ్ల లబ్ధికారుల ఎంపికపై సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చారు. దీనికి సంబంధించిన 10 ముఖ్యమైన అంశాలు విధించారు. ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యం ఎంత గొప్పదైనా.. అమలులో లోపాలుంటే ప్రభుత్వంపై విశ్వసనీయత దెబ్బతింటుంది. పేదవారికి అన్యాయం జరుగుతుంది. అందుకే సాంకేతిక నైపుణ్యాన్ని జోడించి ఇళ్లు అనర్హులకు చెందకూడదని ప్రత్యేకంగా యాప్ అందుబాటులోకి తెచ్చామని రేవంత్ రెడ్డి వివరించారు. ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో కేటాయి స్తామని.. అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కింద ఇండ్ల కేటాయింపు జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్స్... ఈ క్రమంలో ప్రాధా న్యత ఇస్తూ ఇండ్లను కేటాయిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. లబ్ధిదారులు తమకున్న స్థలాన్ని గరిష్టస్థాయిలో వినియోగించుకుని నిర్మించుకునేలా.. ప్రతి మండల కేంద్రంలో ఒక నమూనా వివరాలు 2లో

## మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం

- ప్రధాని మోదీ సమక్షంలో ప్రమాణ స్వీకారం
- డిప్యూటీలుగా షిండే, అజిత్ పవార్ ప్రమాణం



వివరాలు 2లో

## హరీశ్‌రావును అరెస్టు చేయొద్దు

- మినహా తదుపరి దర్యాప్తు చేయొచ్చు
- విచారణకు వాయిదా



వివరాలు 2లో

## నిర్లక్ష్యం వల్లే రోడ్డు ప్రమాదాలు

- ప్రజలకు చట్టాలంటే భయం లేదు..
- ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమాదాలు తగ్గించలేం
- ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి
- ప్రజల నిర్లక్ష్యం వల్ల బాధితుల సంఖ్య ఏటికేడు పెరుగుతోంది
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన



వివరాలు 2లో



వివరాలు 2లో

## పోషకాహారంతో కూడిన

# భోజనాన్ని అందించాలి

- పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై పిటిషన్..
- తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు



## ప్రభుత్వ పాలనను

# ప్రశ్నిస్తే జైలుకా..?

- ఎక్స్ వేదికగా కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్,డిసెంబర్ 5:** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, పాడి కౌశిక్ రెడ్డి, జగదీశ్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ అరెస్టులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా రేవంత్ సర్కార్‌పై ధ్వజమెత్తారు. ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు..! పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు..! చేస్తున్నారంటూ కేటీఆర్ మండిపడ్డారు. పాలనలో లోపాలను గుర్తు చేస్తే కేసులు.. గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలిస్తే కేసులు.. ప్రభుత్వం లాక్కుంటున్న భూములపై ఎదిరిస్తే కేసులు.. ప్రభుత్వం కూల్చుతున్న ఇండ్లకు అడ్డొస్తే కేసులు.. ప్రభుత్వంలోని వ్యవస్థలను వాడుకుని దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే కేసులు.. చివరకు ప్రజలపై కూడా కేసులు నమోదు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం హింసిస్తుందని కేటీఆర్ నిప్పులు చెరిగారు. కేసులు.. కేసులు.. కేసులు.. ఈ పేర్లతో అటు ప్రజలను, ఇటు ప్రతిపక్షాన్ని బెదిరింపులకు గురి చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాసులు మీకు కేసులు మాకు.. సూటుకేసులు మీకు.. అరెస్టులు మాకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు మా నాయకులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి గార్లతోపాటు మా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నాయకుల అరెస్ట్‌లు అప్రజాస్వామికం.. తక్షణం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చివరగాజాగోతెలంగాణజాగోఅని కేటీఆర్ నినదించారు.



వివరాలు 2లో

## ప్రజా పాలన రవాణా శాఖ ఎన్నో విజయాలు సాధించింది...

# తప్పులు చేస్తే ఉపేక్షించం

- యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుంది
- నూతన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం
- జీపీఎస్సీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బుర్రా
- 2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగే అవకాశం



వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ !



హైదరాబాద్, డిసెంబర్ 5: ఈ నెల 9 వ తేదీన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం ప్రధాన ముఖద్వారం ముందు భాగంలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి శాసనసభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కె. చంద్రశేఖర్ రావు తో పాటు కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డిని, బండి సంజయ్ ని ఆహ్వానం అందించాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 7, 8, 9 తేదీలు మూడు రోజుల పాటు సచివాలయ ప్రాంగణం, నెక్లెస్ రోడ్డు మార్గం, బుద్ధపూర్ణిమ ప్రాంతమంతా తెలంగాణ సంబురాలు జరుగుతాయని వివరించారు. ఈ మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న పండుగ తెలంగాణ ప్రజలది అని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి కేసీఆర్ ని, కిషన్ రెడ్డి ని, సంజయ్ ని కలిసి ప్రత్యేక ఆహ్వాన లేఖలను అందించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను ప్రొటోకాల్ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

# ఇందిరమ్మ ఎమర్జెన్సీలా ఉంది రాష్ట్రం : కవిత

హైదరాబాద్, డిసెంబర్ 5: బీఆర్ఎస్ నేతల అరెస్టులపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు.



ఇది ప్రజా పాలన కాదు.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కవిత పేర్కొన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన మా పార్టీ సీనియర్ నేతలను తక్షణమే విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీని కవిత డిమాండ్ చేశారు.

# తప్పులు చేస్తే ఉపేక్షించం

- యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుంది
- నూతన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం
- జీపీఎస్సీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బుర్రా
- 2030 ఏప్రిల్ 4 వరకు కొనసాగే అవకాశం

హైదరాబాద్, డిసెంబర్ 5: యూపీఎస్సీతో సమానంగా టీజీపీఎస్సీ పని చేస్తుందని, కమిషన్?పై పూర్తి విశ్వాసాన్ని తిరిగి తీసుకురావడానికి కృషి చేస్తామని నూతన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం అన్నారు. గురువారం మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్?గా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో కమిషన్ సభ్యులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన టీజీపీఎస్సీ అభ్యర్థులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. పరీక్షల నిర్వహణ ప్రక్రియను వేగవంతం చేస్తామని, ఎడ్యుకేషన్?లో ఉన్న సమయంలో 60 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రణాళిక బద్ధంగా ప్రతి పరీక్ష నిర్వహిస్తామని, పరీక్షలు ప్రశాంతంగా, విశ్వాసభరితంగా రాసేలా చర్యలు తీసుకుంటామని బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. అభ్యర్థులు, నిరుద్యోగులకు న్యాయం చేసేందుకు మూడున్నర ఏళ్ల సర్వీస్?ను వదులుకుని టీజీపీఎస్సీ ఛైర్మన్?గా బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు. అభ్యర్థులు ఎలాంటి అపోహలు లేకుండా పరీక్షలు రాయాలని, టీజీపీఎస్సీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా అంటే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కమిషన్?కు సమాచారం ఇచ్చేందుకు ప్రత్యేక ఫోన్ నంబర్ కూడా కేటాయిస్తామని ప్రకటించారు. టీజీపీఎస్సీకి స్వయం ప్రతిపత్తి ఉందని, దీంతో ఎవరికీ భయపడకుండా పని చేస్తామని ఉద్ఘాటించారు.

# ప్రజా పాలన రవాణా శాఖ ఎన్నో విజయాలు సాధించింది...

### మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, డిసెంబర్ 05 : తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రవాణా శాఖ పక్షాన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు రవాణా శాఖ ఎన్నో విజయాలు సాధించిందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎన్టీఆర్ మార్గ్ లోని హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ వేడుకలలో భాగంగా గురువారం రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సభా ప్రాంగణంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సీఎం సందర్శించారు. రవాణా శాఖ కొత్త లోగో, రవాణా శాఖ ఆర్టీసీ సాధించిన విజయాలపై బ్రోచర్ సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. స్క్రాపింగ్ పాలసీ ఆర్డర్స్ ను అందించారు. కారుణ్య నియామకాల కింద ఉద్యోగ నియామకాల పత్రాలు అందించారు. 115.76 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఇంటిని నిర్మించి చూపిస్తామని రేవంత్ వివరించారు. అచ్చం అలాగే కట్టాలని కాకుండా అవగాహన కోసం మాడల్ హౌజ్‌ను చూపిస్తామని చెప్పారు. మొదట ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్ల కేటాయింపు ఉంటుందని రేవంత్ స్పష్టం చేశారు. మొత్తంగా 4.50 లక్షల ఇండ్లకు ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులకు పరిపాలనా అనుమతులు ఇచ్చామని వెల్లడిం చారు. ఆదివాసీలు, ఆదివాసీ తండాలు (ఐటీడీఏ తండాలకు) జనాభా ప్రాతిపదికన ప్రత్యేకంగా పరిశీలించి అదనంగా కొన్ని వేల ఇండ్లను నిర్మిస్తామని సీఎం ప్రకటించారు. ఇప్పుడు కేటాయించిన ఇండ్లు కాకుండా ఆదివాసీలకు ప్రత్యేక కోటా ఇస్తామని చెప్పారు. గతంలో రుణాలు తీసుకుని ఇండ్లు కట్టుకున్న 7 వేల కుటుంబాల రుణాలను కూడా.. ప్రభుత్వం తీర్చి వారిని రుణ విముక్తులను చేస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. పెరిగిన ధరలు, పేదవాడి అవసరాలను దృష్టిలో పెట్టుకుని వారికి ఇండ్లు కట్టుకోవడానికి అండగా నిలవాలని.. ఈ పథకం తీసుకొచ్చినట్టు సీఎం వివరిం చారు. అందుకే ప్రతి పేద వాడికి 5 లక్షలు ఇచ్చి ఇండ్లు కట్టుకో వడానికి ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. ఈ పథకంలో పేదలకు వెసులుబాటు కల్పిస్తూ విధివిధానాలను నిర్ణయించామని సీఎం రేవంత్ చెప్పారు. అదనంగా ఒక గది కట్టుకుంటామంటే అందుకు వెసులుబాటు కల్పించామని వివరించారు. ఇదొక పండగ సందర్భమని.. ఇండ్లు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఆత్మగౌరవంతో బతకాలన్నది ప్రతి ఒక్కరి కల అని.. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటిముందు వెలుగుల్లో పండగ చేసుకునే సందర్భమిదని అభిప్రాయపడ్డారు. కాగా తెలంగాణలో తొలిసారిగా అధికారంలో చేపట్టిన కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తి కావొస్తోంది. గత ఏడాది డిసెంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాగా.. 9వ తేదీన కాంగ్రెస్ సర్కార్ పీఠమెక్కింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. అయితే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రధానంగా ఆరు గ్యారెంటీలను ప్రస్తావించింది. కాంగ్రెస్ ప్రకటించిన 'సిక్సర్' వర్కౌట్ కావటంతో తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రధానంగా ఆరు గ్యారెంటీల అమలుపై దృష్టి పెట్టింది. సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకం కూడా ఆరు గ్యారెంటీల హామీలపైనే చేశారు. అంతేకాదు సచివాలయంలో తొలి కేబినెట్ భేటీ జరిగింది. ఇందులో కూడా ఆరు గ్యారెంటీల హామీల అమలుపైనే చర్చించారు. పథకాల అమలు కోసం ప్రజా పాలన అనే కార్యక్రమాన్ని చేపట్టింది.

# మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం

- ప్రధాని మోదీ సమక్షంలో ప్రమాణ స్వీకారం
- డిప్యూటీలుగా షిండే, అజిత్ పవార్ ప్రమాణం

ముంబై, డిసెంబర్ 5: ముంబైలోని ఆజాద్ మైదానంలో గురువారం జరిగిన భారీ కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ మూడోసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఫడ్నవీస్ కు ఇది మూడోసారి. ఆజాద్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా శివసేన చీఫ్ ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ కూడా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇతర మంత్రులు ఎప్పుడు ప్రమాణ స్వీకారం చేస్తారనే ప్రశ్నకు బీజేపీ (%ఎయిజా%) నేత సుధీర్ ముంగంటివార్ సమాధానమిస్తూ.. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభానికి ముందే కొత్త మంత్రివర్గం ఏర్పాటు అవుతుందన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ



ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మహాయుతి కూటమిలోని పార్టీల మధ్య రెండు వారాల తీవ్ర చర్చల తర్వాత కొత్త ప్రభుత్వ ఏర్పాటు జరిగింది. ఇటీవలి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మిత్రపక్షాలైన శివసేన, ఎన్సీపీలతో కలిసి బీజేపీ నేతృత్వంలోని మహాకూటమికి 230 సీట్లు సాధించింది. బీజేపీ ఒంటరిగా 132 సీట్లు గెలుచుకుంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడణవీస్ ప్రమాణ స్వీకారానికి పలువురు సినీ, రాజకీయ, వ్యాపార, క్రీడా రంగ ప్రముఖులు హాజరయ్యారు. వారిలో పలువురు కేంద్ర మంత్రులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, బిహార్ సీఎం నితీశ్ కుమార్, పలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉన్నారు. అలాగే, బాలీవుడ్ నుంచి షారూఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, సంజయ్ దత్, మాధురి దీక్షిత్, క్రికెటర్ సచిన్ టెండూల్కర్, ప్రముఖ వ్యాపారవేత్త కుమార మంగళం బిర్లా కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ సకుటుంబ సపరివారంగా హాజరయ్యారు. అలాగే, ఈ కార్యక్రమానికి సుమారు 40 వేల మంది బీజేపీ మద్దతుదారులు, మతపెద్దలు హాజరయ్యారు.ెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఫడ్నవీస్ రెండోసారి 2014 నుంచి 2019 వరకు బీజేపీ–శివసేన ప్రభుత్వానికి నాయకత్వం వహించారు. 2019 ఎన్నికల తరువాత, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన సిఎం పదవి కోసం బిజెపితో సంబంధాలు తెంచుకున్నప్పుడు, ఫడ్నవీస్ తిరిగి అజిత్ పవార్ మద్ధతుతో సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఎన్సీపీ ఎమ్మెల్యేల నుంచి తగినంత మద్దతు పొందడంలో అజిత్ పవార్ విఫలం కావడంతో ఈ ప్రభుత్వం కేవలం 72 గంటలు మాత్రమే కొనసాగింది. అనంతరం, శివసేనలో చీలిక రావడంతో షిండే నేతృత్వంలోని మహాయుతి ప్రభుత్వంలో ఫడ్నవీస్ డిప్యూటీ సీఎం అయ్యారు.

# హరీశ్‌రావును అరెస్టు చేయొద్దు

- మినహా తదుపరి దర్యాప్తు చేయొచ్చు
- విచారణకు వాయిదా


/హైదరాబాద్, డిసెంబర్ 5: పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో హరీశ్ రావును అరెస్టు చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. అరెస్టు మినహా తదుపరి దర్యాప్తు చేపట్టవచ్చని స్పష్టం చేసింది. దర్యాప్తునకు సహకరించాలని హరీశ్‌రావుకు సూచించింది. హరీశ్‌పై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత చక్రధర్‌గౌడ్‌కు నోటీసులు జారీసింది. విచారణను వాయిదావేసింది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న హరీశ్ రావును అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ సిద్దిపేట కాంగ్రెస్ ఇన్‌చార్జి చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో హరీశ్‌రావుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ హైకోర్టులో హరీశ్‌రావు పిటిషన్ దాఖలు చేశారు. పంజాగుట్ట పీఎస్‌లో తనపై తప్పుడు కేసు నమోదు చేశారని అందులో పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారని ఆయన తెలిపారు. నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు నమోదు



చేస్తున్నారని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌పై ముందుకు వెళ్లకుండా స్టే ఇవ్వాలని కోర్టును కోరారు. ఈనేపథ్యంలో హరీశ్ రావును అరెస్టు చేయవద్దని పోలీసులకు హైకోర్టు స్పష్టం చేసింది. చక్రధర్ తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందంటూ గతంలోనే హరీశ్‌రావుపై కేసు పెట్టారు. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారంటూ నిరుడు ఆగస్టు 29న తనకు ఆపిల్ కంపెనీ నుంచి మెయిల్ వచ్చిందని ఈ ఏడాది జూన్ 19న డీజీపీకి ఫిర్యాదు చేశారు. తర్వాత పోలీసులు పట్టించుకోవడం లేదని హైకోర్టును ఆశ్రయించారు. హెూంశాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ, హరీశ్‌రావును ప్రతివాదులుగా చేర్చుతూ జూలై 16న రిట్ పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు విచారణకు స్వీకరించిన తర్వాత నవంబర్ 22న చక్రధర్ తన పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. మళ్లీ ఇదే అంశంపై పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చక్రధర్‌కు హరీశ్‌పై అనుమానం ఉంటే రిట్ పిటిషన్‌ను ఎందుకు ఉపసంహరించుకున్నారని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. హరీశ్‌రావు సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి ద్వంద్వ నీతిని వీడియో ఆధారాలతో సహ బయటపెట్టిన నేపథ్యంలోనే కక్షతో మంగళవారం కొత్తగా కేసు నమోదు చేయించారని ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత హరీశ్‌పై నాలుగు కేసులు నమోదయ్యాయి. రైతులకు ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తానని రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిపై ఒట్టేసి మాట తప్పారని హరీశ్‌రావు ఆగ స్టు 22న యాదగిరిగుట్ట ఆలయంలో శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. దీంతో ఆయనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. రెం డో కేసు ఈ ఏడాది అక్టోబర్ 4న సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లో నమోదైంది. మంత్రి కొండా సురేఖకు బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు నూ లుపోగు దండ వేయడంపై ఓ వ్యక్తి సోషల్ మీ డియాలో పోస్ట్ పెట్టాడు. నిందితుడి సోషల్ మీ డియాలో హరీశ్ ఫొటో కనిపించిందనే సాకుతో కేసు నమోదు చేశారని బీఆర్ఎస్ నేతలు చెప్తున్నారు. మూడో కేసు ఈ ఏడాది అక్టోబర్ 25న బేగంబజార్‌లో నమోదైంది. హామీలను ఎగవేస్తున్నందుకు సీఎం రేవంత్‌రెడ్డిని 'ఎగవేతల రేవంత్‌రెడ్డి' అని సంభోదించినందుకు హరీశ్‌పై కేసు నమోదు చేశారు. నాలుగో కేసు కరీంనగర్‌లో నవంబర్ 25న నమోదైంది.

# నిర్లక్ష్యం వల్లే రోడ్డు ప్రమాదాలు


- ప్రజలకు చట్టాలంటే భయం లేదు..
- ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమాదాలు తగ్గించలేం
- ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి
- ప్రజల నిర్లక్ష్యం వల్ల బాధితుల సంఖ్య ఏటికేడు పెరుగుతోంది
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన



న్యూఢిల్లీ, డిసెంబర్ 5: రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ ప్రజల నిర్లక్ష్యం వల్ల బాధితుల సంఖ్య ఏటికేడు పెరుగుతోందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలంటే ప్రజలకు భయం లేకుండా పోయిందన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల నిత్యం ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. తానూ రోడ్డు ప్రమాద బాధితుడినే అని తెలిపారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్రమంత్రి లోక్ సభలో సమాధానం ఇచ్చారు. దేశంలో ఏడాది కాలంలో 1.68 లక్షల మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని... ఇందులో 60 శాతం మంది యువకులే ఉన్నట్లు తెలిపారు. మహారాష్ట్రలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో రోడ్డు ప్రమాదంలో తన కాలు విరిగినట్లు చెప్పారు. అందుకే ఈ అంశం తనకు చాలా ప్రత్యేకమైనదని అన్నారు. ప్రజాప్రతినిధులు, మీడియా, ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమా దాలు తగ్గించడం సాధ్యం కాదన్నారు. జరిమానాలు ఎంత పెంచినా ప్రజలు నిబంధనలు పాటించడం లేదని వాపోయారు. రోడ్ ఇంజినీరింగ్, ఆటోమొబైల్ ఇంజినీరింగ్, సమర్థవంతంగా చట్టాల అమలు, ప్రజలకు అవగాహన... ఈ నాలుగు ముఖ్యమైన అంశాలన్నారు.

# పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలి

- పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై పిటిషన్..
- తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు



హైదరాబాద్, డిసెంబర్ 5: తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అంశంపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. పాఠశాల్లలో తప్పనిసరిగా విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని ఆదేశించింది. భోజనం వికటించిన విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలకు సంబంధించిన నివేదిక సమర్పిం చాలంటూ విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. కేసు విచారణ సందర్భంగా భోజనం వికటించిన ఘటనల్లో ప్రభుత్వం రెండు కమిటీలు ఏర్పాటు చేసిందని ధర్మాసనానికి ఏఏజీ వివరణ ఇచ్చారు. ఈ ఘటనల్లో బాధ్యులైన వారిని ఇప్పటికే సస్పెండ్ చేశామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ఏజెన్సీలకు చెల్లించే డబ్బులను 40శాతం పెంచినట్లు తెలిపారు. పిటిషర్ తరపున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ప్రధానమంతి పోషణ్ పథకం కింద గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలు ఉండాల్సి ఉందని.. కమిటీల పర్యవేక్షణ సరిగా లేపకపోవడం వల్లే భోజనం వికటించే ఘటనలు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.

## కీశే శ్రీమాన్ శీ హైగ్రీవాచారి మాజీ మంత్రి కాంగ్రెస్ దిగ్గజం 28 వ వర్ధింతి






**హనుమకొండ :** కీశే శ్రీమాన్ శీ హైగ్రీవాచారి మాజీ మంత్రి కాంగ్రెస్ దిగ్గజం 28 వ వర్ధింతి సందర్భముగ ఘనంగా నివాలర్పించారు, వారి సేవలను కొనియాడుతూ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి,యంయల్‌సి బస్వరాజ్ సారయ్య, ఏఐసిసి సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,మాజీ శాసన సభ్యులు ఆరెల్లి మోహన్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, సీనియర్ నాయకులు మాట్లాడుతూ వారి వల్ల వరంగల్ లో కాంగ్రేసు పార్టీ అభివృద్ధికి ఎనలేని క్రుషి చేసారని వారు స్వాతంత్ర్య నిజమైన సమరయోధులు అని వారు దేశంకోసం, తెలంగాణ కోసం నైజాం లకు వ్యతిరేక పోరాటంలో ఉమ్మడి రాష్ట్రంలో అండర్‌గ్రౌండ్ లో ఉండి ప్రాణాలకు తెగించి పనిచేశారని వారి వల్ల అనేక మందిని రాజకీయ నాయకులుగా తయారు చేశారని వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రేపల్లె శ్రీనాథ్,సునిల్,,, యాదగిరి, తదితరులు పాల్గొన్నారుఏ బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.

## దివ్యాంగుల సేవ విశ్వమానవసేవ - వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ





అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఛైర్మన్ మరియు కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో ఈ రోజు అంతర్జాతీయ దివ్యాంగుల వారోత్సవ వేడుకల్లో భాగంగా వరంగల్ ఆటోనగర్ లోని లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల లో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ మరియు విశిష్ట అతిధులుగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సాయి కుమార్ మరియు కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు మిగతా అతిధులు మాట్లాడుతూ అంధుల సేవ విశ్వమానవ సేవ అని, వారు మనో నేత్రములతో చూడగలరని అన్నారు, వీరికి చట్ట పరిధిలో ఏ సహాయ సహకారాలు కావాలన్న న్యాయ సేవాధికార సంస్థలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అందివచ్చిన అవకాశాలు వినియోగించుకొని, గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు.పిల్లలు చూపెట్టిన బ్రెయిలి లిపి లో వ్రాయడం, పాటలు పాడటం, మొబైల్ ఫోన్ అంధులు ఎలా వాడుతున్నారో స్వయంగా చూసి, తన మాటల్లో పిల్లలు సాధారణ పిల్లల కంటే ఎక్కువ నైపుణ్యం కలిగి వున్నారని అభినందించి, పాఠశాల యాజమాన్యాన్ని మరియు సిబ్బందిని కూడా అభినందించారు. ఈ సందర్భంగా అంధులకు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా బ్రెయిలీ పేపర్లు, స్నాక్స్ అందించారు. న్యాయమూర్తి తనవంతుగా 9,000 వేల రూపాయిలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి, సంస్థ నిర్వహకులు కల్యాణి, మణి శంకర్, సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

## కె.ఆర్ దిలీప్ రాజు నూతనంగా వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య




**వర్ధన్నపేట, డిసెంబర్ 5 (న్యూస్ 9):-**
కే ఆర్ దిలీప్ రాజు నూతనంగా వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపినఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమములోకాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాంపెల్లి రవీందర్,మహిళా కాంగ్రెస్ మండల నాయకురాలు తీగల సునీత గౌడ్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల నాయకులు రషీద్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బిజెపి పార్టీ నిర్వహించిన సభలో పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్



**వర్ధన్నపేట, డిసెంబర్ 5 (న్యూస్ 9):-** వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ మడికొండ చౌరస్తా వద్ద తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బిజెపి పార్టీ నిర్వహించిన సభలో పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ అసెంబ్లీ యాత్ర ప్రముఖ్ బన్న ప్రభాకర్ , మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ , వరంగల్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు గంట రవికుమార్ , 46 వ డివిజన్ కార్పొరేటర్ మునిగల సరోజన , జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ , జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్ , బిజెపి సీనియర్ నాయకులు నాంపెల్లి శ్రీనివాస్ , వెంకట్ , మహేందర్ , బొల్లికొండ వినోద్ , తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషి చేస్తా

**యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్**



**వర్ధన్నపేట, డిసెంబర్ 5 (న్యూస్ 9):-** కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ అన్నారు ఇటీవల ఆలిండియా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్లైన్ ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ మరియు యువజన కాంగ్రెస్ ఎదుగుదలకు కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు పరోక్షకంగా ప్రత్యేకంగా సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## తిరువూరు శాసన సభ్యులు కొలికిపూడిశ్రీనివాసరావుకి పెరుగుతున్న ప్రజాదరణ



**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతి నిధి కమలాకర్)** ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం శాసనసభ్యులైన కొలికిపూడి శ్రీనివాసరావు కి ప్రజలలో ఆదరణ ఎన్నికల తరువాతే పెరిగిందని వారు చేసే కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ ఆస్వాదిస్తున్నారని ప్రత్యేకంగా చూసే వారికి అర్థం అవుతుంది,తిరువూరు పట్టణం రాజుపేట ఒకటవ వార్డ్ లో 4 రోజుల పర్యటనలో మన ఊరు-తిరువూరు అనే నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమము చేపట్టి ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందనలు చాలా సంతోషకరంగా ఉన్నాయనిగతంలో ఏ శాసన సభ్యులు ఎన్నడూ చేయలేని విధంగా ఒక ఎంఎల్ఏ స్థాయి వ్యక్తి ప్రతి గడపలోకి వచ్చి ఇంటిలో వున్న ప్రతి ఒక్కరి సమస్యలు అడిగి తెలుసు కోవడం,అలాగే కుటుంబ సభ్యుల వివరాలు వారి స్థితి గతులను తెలుసుకుంటూ ఎంత మంది నిరుద్యోగులు వున్నారు,ఎంత మంది చదువుకుంటున్నారు,పెన్షన్ వస్తుందా రావడం లేదా ఇంకా ఏమన్నా సమస్యలు వున్నాయా అని ప్రతి ఒక్క అంశం కృప్తంగా అడిగి తెలుసుకొని తన చేతి పుస్తకంలో నమోదు చేసుకోవడం చాల సంతోషంగా ఉందని ప్రజల నుంచి వస్తున్న స్పందనలు,ఇలాంటి నాయకులు తిరువూరు నియోజకవర్గంలో ఉండటం అదృష్టంగా భావిస్తున్న ప్రజలు మరీ ముఖ్యముగా తమ వార్డులలో ఏమన్న డ్రైనేజీ సమస్యలు,వాటర్ సమస్యలు,ఎలక్ట్రిక్ సమస్యలు వుంటే వెంటనే సంభందిత అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడి పరిష్కరించడం చాలా సంతోషముగా వుంది అని ప్రజల తన సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు,ఎలాంటి సమస్య వున్న ప్రజల కోసం తమ కార్యాలయపు తలుపులు ఎల్లవేళలా తెరిచి వుంటాయని,అవసరమైతే తన వ్యక్తి గత ఫోన్ కి ఏ సమయంలో అయినా సరే ఫోన్ చేసి సమస్యలు చెప్పవచ్చు నని భరోసా ఇవ్వడం నియోజక వర్గ ప్రజలలో నమ్మకం కలిగిస్తుందనీ మొత్తం నియోజక వర్గంలో స్వయంగా ద్విచక్ర వాహనంపై కలియ తిరుగుతూ అలాగే వందల కిలో మీటర్లు కాలినడకన వెళుతూ ప్రతి సమస్యను దగ్గరగా చూసి నివారణ చర్యలు చేపట్టడంతో ప్రజలంతా తమ సంతోషాలను వెల్లి బుచ్చుతున్నారు.

## విస్సన్నపేట మండలం కొండపర్వ గ్రామంలో రెవెన్యూ సదస్సులు ప్రారంభం



**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** విస్సన్నపేట మండల పరిధిలోని కొండపర్వ గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో అన్నదాతల భూ సమస్యలను పరిష్కరించు కొనుటకు ఈనెల ఆరవ తేదీ నుండి 31వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు విస్సన్నపేట తాసిల్దార్ కె లక్ష్మీ కళ్యాణి తెలిపారు.జిల్లా మత్స్య శాఖ అధికారి చక్రాన్ని ఆధ్వర్యంలో ఈ రైతు సదస్సులు నిర్వహిస్తారనీ. 45 రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని తాసిల్దార్ పేర్కొన్నారు.ఆరవ తేదీ కొండ పర్వ,ఏడవ తేది తెల్లదేవరపల్లి, 10వ తేదీ పుట్రెలా,12వ తేదీ వేమిరెడ్డిపల్లి,17వ తేదీ కలగార,19,21 తేదీల్లో మండల కేంద్రమైన విస్సన్నపేట నందు, 24న నర్సాపురం,26న తాతకుంట్ల,28న కొర్లమండ,31న చంద్రుపట్ల మొదలగు గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించటం జరుగునని . అన్నదాతలు తమ భూ సమస్యలు పరిష్కరించుకొనుటకు ఆధారాలతో దరఖాస్తులు అందజేసి,సమస్యలను పరిష్కరించడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ కోరారు.

## ఎంఎల్ఏ కొలికపూడి శ్రీనివాసరావును కలిసిన ముత్తంశెట్టి వెంకటేశ్వరరావు



**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** తిరువూరు నియోజక వర్గ శాసన సభ్యులు కొలికపూడి.శ్రీనివాసరావును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన విస్సన్నపేట మండల తెలుగుదేశం పార్టీ నాయకులైన అయ్యప్ప మాల దీక్ష పూర్తిచేసి మొక్కులు చెల్లించి వచ్చిన ముత్తంశెట్టి వంశీ,మాజీ ఎంపీపీ ముత్తంశెట్టి వెంకటేశ్వరరావు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాయల.సుబ్బారావు ఈ సందర్భంగా సేకు.రామకృష్ణ ప్రజాహితం కలిగే ఒక విషయం గురించి మాట్లాడటం జరిగింది,అందుకు శాసన సభ్యులు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుపుతూ పార్టీ తరపున భరోసా కల్పించటం జరిగిందని తెలిపారు,ఈ కార్యక్రమంలో పార్టీ అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కార్యక్రమం రైతుల సంక్షేమం కోసం



**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)**విస్సన్నపేట మండల కేంద్రంలో ఈ రోజు ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు పి. మోనీషా రైతు సేవ కేంద్రం సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భూసార ప్రతిజ్ఞ చదివించి,మంచి నేల మంచి మానవ ఆరోగ్యానికి దారి తీస్తుందని తెలియజేసారు.రైతులకు భూసార పరీక్ష పత్రాలు అందజేసి, రసాయన ఎరువులను సిఫారసు చేసిన విధంగా ఉపయోగించేలా రైతుల అవగాహన కల్పించాలని తెలియజేసారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా రబీలో సాగు చేసే రైతులందరూ తప్పనిసరిగా పంటల భీమా తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని జిల్లా వనరుల కేంద్ర సహాయ వ్యవసాయ సంచాలకులు పి. మోనీషా అన్నారు,ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం గురించి ఆర్.యస్.కె.సిబ్బందికి స్థానిక రైతు సేవ కేంద్రం కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.రైతు సోదరులు తమ పంటపొలాలకు భీమా కట్టుకోవటానికి కామన్ సర్వీస్ సెంటర్(సిఎస్.సి)లో రబీ పంటకు ఇన్సూరెన్స్ పోర్టల్ లాగిన్ ఓపెన్ అయిందని,కావున రైతు సోదరులు అందరూ కూడా తమ పంట పొలాలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాల్సింది గా తెలియచేసారు.పంటల భీమా కొరకు కావలసిన పత్రాలుఆధార్ కార్డ్,పొలం పాస్ జిరాక్స్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ రైతు సేవ కేంద్రంలో ఇచ్చే పంట బీమా పత్రంరైతు ఫోన్ నెంబర్ మొదలగు పత్రాలనుదగ్గరలోని మీ సేవా కేంద్రాల్లో కాని సి.యస్.సి కార్యాలయంలో గాని రైతు సోదరులు వెళ్లి పంటలకు భీమా చేయించుకోవాల్సిందిగా తెలియజేసారు.వరి,మొక్కజొన్న, శనగజొన్న,పెసర,మినుము,వేరుశనగ మొదలైన పంటలకు ప్రీమియం చేయడం జరుగుతుందనీ. రైతు కట్టవలసిన ప్రీమియంవరికి(గ్రామము యూనిట్ గా చేసి ఎకరానికి 126 రూపాయలు,మొక్కజొన్న(మండలము యూనిట్ గా ఎకరానికి 126రూపకాలు,శనగ జిల్లా యూనిట్ గా ఎకరానికి 56 రూపాయలు ఇస్తుందనీ పంటలకు భీమా చేయుటకు చివరి తేదీ 15-12-2024 లోపు చెయ్యాలని,వరి పంటకు మాత్రం 31-12-2024 చివరి తేదీ వరకు ఉంటుందనికావున రైతు సోదరులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు జి.రాజ్యలక్ష్మీ, ఆర్.సురేష్,జి.డెబోరా మరియు విస్సన్నపేట మరియు రెడ్డిగూడెం మండలాల రైతు సేవ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించండి-సిపిఎం



**తిరుపతి,డిసెంబర్ 5 (న్యూస్ 9 ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తిరుపతి జిల్లా కమిటీ స్వాగతిస్తున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి జిల్లా కలెక్టర్ ఏర్పాటుచేసిన సమావేశంలో తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులు నామమాత్రంగా కాకుండా భూ సమస్యలు పరిష్కరించే విధంగా ఆకడ్బందీగా నిర్వహి ంచాలని సిపిఎం భావిస్తున్నదన్నారు. అందుకు మా పార్టీ పూర్తి సహకారాన్ని ఇస్తుందన్నారు.నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లా కలెక్టర్ గారికి తమ సమస్యలు పరిష్కరించమని పలు గ్రామాల్లోని ప్రజలు విజ్ఞప్తి చేసి ఉన్నారు.ఆ సమస్యలన్నీ ఈ సందర్భంగా గ్రామాలు వారిగా విభజించి పరిష్కారానికి కృషి చేయడం వల్ల ప్రజలలో సమస్య పరిష్కారం అయ్యిందని ప్రజలలో సంతృప్తి నెలకొంటుందన్నారు. కొందరు తమ సమస్య పరిష్కారం కావడం లేదని పదేపదే రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా ఆయనా కొంతమేరకు పరిష్కారానికి పూను కోవడం ద్వారా ప్రజలకి కొంత ఊరట కలుగుతుంది.సదస్సుల నిర్వహణలో అన్ని రాజకీయ పార్టీలను రైతు వ్యవసాయ కార్మిక సంఘాలను భాగస్వామ్యం చేయాలని వ్యవసాయ రంగంలో కృషి చేస్తున్న సంస్థలను కూడా గుర్తించి భాగస్వామ్యం చేయాలని కోరుతున్నామన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి అర్జీకి రసీదు ఇవ్వాలని ఉన్నప్పటికీ అందుకు తగిన ఏర్పాటు చేయకుండా ఈ కార్యక్రమం సజావుగా జరగదు.గ్రామాలలో అర్జీలు రాయడానికి యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వమే నమూనా అర్జీలు ముద్రించి పంచితే మరింత ఉపయోగకరంగా ఉంటుంది.పర్యవేక్షణ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ కార్యక్రమాన్ని జిల్లాలో జయప్రదంగా నిర్వహించడానికి కృషి చేయవలసిందిగా కోరుతున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.హేమలత పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఐటి మంత్రి సోదరుడు దుద్దిళ్ల శ్రీను బాబు



**మంథని / పెద్దపల్లి, చేరాల రవీందర్ డిసెంబర్ -05 ( న్యూస్ 9):**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని %==% గార్డెన్స్ లో గోటికార్ ప్రసన్న - స్వరాజ్ కుమార్, మేధరి బస్తీ లో చిప్ప మౌనిక-కేశవ వివాహ వేడుకల్లో పాల్గొని రెండు కుటుంబాల నూతన వదువరులను ఆశీరధించి శుభాకాంక్షలు తెలిపారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అన్ని శాఖలతోపాటు.. నా శాఖను కూడా దోచేశారు

## –"శాప్" చైర్మన్ రవి నాయుడు మండి పాటు



**తిరుపతి,డిసెంబర్ 5 (న్యూస్9 ప్రతినిధి)**
మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో..ఆ శాఖ,ఈ శాఖ అని లేకుండా..నా శాఖ "శాప్" ను కూడా "ఆడుదాం ఆంధ్ర" లాంటి క్రీడా కార్యక్రమాల ముసుగులో ఏపీలో అన్ని శాఖలను దోచేసి,నేడు ప్రతిపక్షంలో ఉన్న జగన్..ఫీజు రియంబర్స్మెంట్, విద్యుత్తు చార్జీల పెంపు పై...కూటమి ప్రభుత్వంపై పోరుబాట పడతానని..నిన్న బుధవారం జగన్ మీడియా ముందు మాట్లాడిన అసత్యపు మాటలను ప్రశ్నిస్తూ.. తెలుగు యువత నేత, శాప్ చైర్మన్ రవి నాయుడు విద్యార్థి నాయకులతో కలిసి ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియా ముందు రవి మాట్లాడుతూ..ఐదేళ్లు వైసీపీ పాలనలో ఏ సీఎం దోచుకోనంతగా రాష్ట్రాన్ని జగన్ దోచేశారని ఆరోపణలు చేశారు. వైకాపా పాలనలో కరోనా సమయంలో ఆన్లైన్ పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులకు జీతాలు ఇచ్చిన విద్యాసంస్థలకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడం జగమెరిగిన సత్యమని జగన్ పై నిప్పులు చెరిగారు.ఫ్యాన్ పార్టీ పాలనలో విద్యా దీవెన, వసతి దీవెన,స్కాలర్షిప్లు లాంటి వాటిని జగన్ నీరుగార్చారని..దీనిపై రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పి జగన్ పోరుబాట పట్టాలని శాప్ చైర్మన్ రవినాయుడు సవాల్ విసిరారు.

# 18 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

## –ఇద్దరు అరెస్టు




**తిరుపతి,డిసెంబర్ 5 (న్యూస్ 9 ప్రతినిధి)**
ప్రకాశం జిల్లా గిద్దలూరు అటవీ ప్రాంతంలో 18 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని,ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు గురువారం అరెస్టు చేశారు.టాస్క్ ఫోర్సు ఇన్చార్జి,తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు గారి కార్యాచరణతో టాస్క్ ఫోర్సు ఎస్పీ,పీ. శ్రీనివాస్ పర్యవేక్షణలో డీఎస్పీ జీ. బాలిరెడ్డి మార్గనిర్దేశంలో కడప సబ్ కంట్రోల్ ఆర్ఐ చిరంజీవులుకు చెందిన ఆర్ఎస్ఐ పీ.నరేష్ టీమ్ కూంబింగ్ నిమిత్తం కొమరోలు చేరుకున్నారు. అక్కడ నుంచి అటవీ అధికారులు లక్ష్మీ నాయక్,జమాల్ వల్లిలతో కలసి గిద్దలూరు డివిజన్ చింతలపల్లి వైపుగా కూంబింగ్ చేపట్టారు.అక్కడ కనుమబావి రస్తా వద్ద కొంతమంది వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు.వారిని సమీపించే సరికి కొందరు పారిపోగా,ఇద్దరు పట్టుబడ్డారు.పట్టుబడ్డ వారిని ప్రకాశం జిల్లా వాసుగా గుర్తించారు.ఆ సమీపంలో వెతుకగా 18ఎర్రచందనం దుంగలు లభించాయి.దుంగలతో పాటు, ఇద్దరు వ్యక్తులను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు.సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ



**తిరుపతి,డిసెంబర్ 5 (న్యూస్ 9 ప్రతినిధి)** నగరంలోని 35వ డివిజన్ పరిధిలోని భవానినగర్ లో వివిధ పనులకు గురువారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భూమి పూజ నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో 35వ డివిజన్ లో పలు చోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులు పగిలి పోవడంతో వాటిని మార్చడం,రోడ్ ప్యాచ్ వర్క్స్ కోసం 33లక్షలు మంజూరు చేసింది. ఈ పనులకు గురువారం ఉదయం టిడిపి కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణా నేతృత్వంలో భూమి పూజ కార్యక్రమం జరిగింది.నగరంలోని యాభై డివిజన్ లను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ శిరీష,టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్,శ్యాప్ చైర్మన్ రవి నాయుడు,ఏపి అర్బన్ డెవలప్మెంట్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయ్ కుమార్,మబ్బు దేవనారాయణ రెడ్డి, పొలకల మల్లిఖార్జున్, శ్రీధర్ వర్మ, మహేష్ యాదవ్,రాజా రెడ్డి, మాజీ కౌన్సిలర్ నాగభూషణం,ఆర్సీ శ్రీనివాస్,ఎస్వీఎం.శ్రీధర్, సుబ్బు యాదవ్,లక్ష్మి పాల్గొన్నారు.

# ప్రజా పాలన కాదు ... రాక్షసా పాలన...

## – ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడతారా
## –మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు



**మంథని /పెద్దపల్లి, చేరాలరవీందర్, డిసెంబర్–05, ( న్యూస్ 9 ):** కాంగ్రెస్ ప్రభుత్వం పాలన ప్రజా పాలనలా లేదని, రాక్షసా పాలనలా ఉందని, వీరి పాలనలో అన్ని రంగాలు వెనుకబడ్డాయని పెద్దపల్లి జిల్లా లోని ముత్తారం మండల మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు విమర్శించారు. గురువారం మండలం కేంద్రంలోని వారి స్వగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... మాజీ మంత్రి హరీష్ రావుపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో ఆరు గ్యారెంటీలు అమలుకు నోచుకోలేదన్నారు. రైతులకు 2 లక్షలు రుణమాఫీ చేస్తామని విస్మరించిందన్నారు,రైతుబంధు ఇవ్వకుండా మాయ మాటలు చేపుతు సంబరాలు నిర్వహించడం సిగ్గు చేటన్నారు,ఎలాంటి ఆధారాలు లేకుండా మాజీ మంత్రి హరీష్ రావు పై కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రశ్నిస్తే తప్పులు కేసులు పెట్టడం హాస్యాస్పదమని ప్రభుత్వ వైఖరి పై మండిపడ్డారు.

# మండల వ్యాప్తంగా ప్రపంచ మృత్తిక దినోత్సవ కార్యక్రమాలు

## – మండల వ్యవసాయ అధికారిని అనూష





**మంథని/పెద్దపల్లి, చేరాల రవీందర్, డిసెంబర్-05, న్యూస్ 9 :**
ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లోని ముత్తారం, మైదంబండ, ఖమ్మంపెల్లి రైతువేదికల్లో మండల వ్యవసాయ అధికారి అనూష ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ మండల రైతులు ఎలాంటి భూసార పరీక్షలు చేయించకుండా ఇష్టానుసారంగా రసాయన ఎరువులు వాడుతున్నారని దీనివల్ల భూమిలోని లవనాలు, ఖనిజాలు తగ్గిపోయి పంటలకు ఇబ్బందికరంగా మారుతుందని అన్నారు. రైతులకు నేల ఆరోగ్యం, మట్టి నమూనా సేకరణ పరీక్ష విధానం, భూసార ఆరోగ్య పరీక్షల కార్డు యొక్క లాభాలు దానిని అనుసరించి ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు.అదే విధంగా పంట అవశేషాలను కాల్చడం వల్ల కలిగే నష్టాలను రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనుష వ్యవసాయ విస్తరణ అధికారులు మనీషా, హారిక, శ్రీలేఖ, రైతులు పాల్గొన్నారు

# యువ వికాస సభ విజయవంతం పట్ల హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

## - మండల పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్ - మున్సిపల్ చెర్మన్ పెంద్రు రమాదేవి

**మంథని, చేరాల రవీందర్, డిసెంబర్–05 (న్యూస్ 9):**మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్ నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి నాయకులు ఆయిలి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ, ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ..... పెద్దపల్లిలో నిర్వహించినటువంటి యువ వికాస సభని విజయవంతం చేయడానికి కృషిచేసిన మండల,మున్సిపల్, అన్ని గ్రామాల ముఖ్య నాయకులకు, రైతులకు,ఆడపడుచులకు అనుబంధ సంఘాల నాయకులకు,యూత్ కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా లియువ నాయకులు దుద్దిల్ల శ్రీను బాబు లి దాదాపు మూడు రోజులు శ్రమించి అందరిని కోఆర్డినేషన్ చేసుకుంటూ సలహాలు సూచనలు ఇస్తూ ముందుకు నడిపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.లిరాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహార మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు లి సభా ప్రాంగణంలో మంథని నుండి శివ్వారం మధ్య గోదావరి నదిపై హై లెవెల్ వంతెన నిర్మాణం శంకుస్థాపన 125 కోట్లు,మంథని – శ్రీపాద మార్గ్ బైపాస్ శివ కిరణ్ గార్డెన్ మీదుగా గంగాపురి వరకు శ్రీపాద మార్గ్ బైపాస్ రోడ్డు 162 కోట్లు తో శంకుస్థాపన, ఎగ్లాస్ పూర్ నుండి ఖమ్మం పల్లి వరకు 11కోట్ల 90లక్షలతో రోడ్డు వెడల్పు కు శంకుస్థాపన, మంథని ప్రభుత్వ వైద్యశాల 30 పడకల నుండి రూ.22 కోట్ల తో 50 పడకలగా నూతన నూతన ఆస్పత్రి మంజూరు చేసిన ప్రభుత్వం,నాలుగున్నర కోట్లతో మంథని ఆర్ అండ్ బి అతిథి గృహం మంజూరు, పెద్దపల్లి జిల్లా గుంజపడుగు లో రూ 24.5 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు, ఐదు కోట్లతో దాదాపు మంథని మున్సిపాలిటీ గంగపురి వద్ద నూతన సబ్ స్టేషన్ మరియు ముత్తారం మండలం పోతారం కొత్త సబ్ స్టేషన్ శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. రానున్న రోజులలో గజ్వేల్ సిరిసిల్ల సిద్దిపేట అంతకన్నా ఎక్కువ అభివృద్ధి చూపిస్తారని అన్నారు. గడిచిన సంవత్సర కాలంలోనే అనేక అభివృద్ధి పనులతో ముందుకు వెళ్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాధుల శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూకల బానయ్య,ఎరుకల ప్రవీణ్,జనగామ నర్సింగరావు,కుడుదుల వెంకన్న,ఉదరి శంకర్,మంథని సత్యం,ఐలి శ్రీనివాస్,పర్శవెన మోహన్, మంథని రాకేష్, గొల్లపల్లి శ్రీనివాస్,ఆర్ల నారాయణ,కాసిపేట బాబు, ఎరుకల సురేష్,క్రాంతి,చెంద్రు విజయ్ తదితరులు పాల్గొన్నారు.




# ఉత్తమ ఫలితాల సాధనకు తల్లిదండ్రులు తోడ్పడాలి

## - విద్యార్థుల పేరెంట్స్ తో సమావేశం
## - బాలికల జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం






**మంథని, చేరాలరవీందర్, డిసెంబర్ –05(న్యూస్ 9):**
ఉత్తమ ఫలితాలు సాధించే క్రమంలో తల్లిదండ్రులు తోడ్పడాలని ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం అన్నారు. గురువారం మంథని బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లి తండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో తాము ఎంత చదువు చెప్పినా ఇంటివద్ద ఎలా చదువుతున్నారో అనే విషయమై పేరెంట్స్ తెలుసుకొనే ప్రయత్నం చేయాలన్నారు. ఇంటి వద్ద పిల్లలు సెల్ ఫోన్లు, టీవీలకు అతుక్కోకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. కళాశాల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తల్లిదండ్రులు సలహాలు, సూచనలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో అధ్యాపకులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీ వినతిపత్రం...

## ఆర్టీసీ విలీన యుద్ధానౌక హనుమంతు ముదిరాజ్...



**హైదరాబాద్, న్యూస్ 9 ప్రతినిధి :** ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆర్టీసీ ప్రభుత్వ విలీన యుద్ధనౌక కె. హనుమంతు ముదిరాజ్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరారు. గురువారం రాష్ట్ర అధ్యక్షులు డీవీకే. రావుతో కలిసి హనుమంతు ముదిరాజ్ రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అపాయింట్మెంట్ డేట్ ను ప్రకటించాలని ఆయనను కోరారు. అనంతరం వారు వేరు వేరుగా ఆర్టీసీ విలీనంతో పాటు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన సీఎం రేవంత్ రెడ్డికి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా హనుమంతు మాట్లాడుతూ.... తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ( టీజేఎంయూ) 2017లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఏకైక ఎజెండాతో ఆవిర్భవించి 2017లో మొట్టమొదటి సారిగా ఆర్టీసీ చరిత్రలో ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేసిన ఏకైక యూనియన్ టీజేఎంయూ యూనియన్ అని అన్నారు. రాష్ట్రంలోని 97 డిపోలలో కార్మిక చైతన్య యాత్ర కొనసాగించి కేసీఆర్ నియంత పాలనలో మూడుసార్లు చలో భస్ భవన్ కార్యక్రమం నిర్వహించిన ఘనత కూడా కేవలం టీజేఎంయూ యూనియన్ దే అని ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. కేసీఆర్ యూనియన్లను రద్దు చేసిన తర్వాత ఏ యొక్క యూనియన్ కూడా స్పందించలేదని కేవలం టీజేఎంయూ యూనియన్ మాత్రమే విలీనం గూర్చి ప్రతి సారీ ప్రశ్నించిందని, ఇది రాష్ట్ర యావత్ ఆర్టీసీ కార్మికులు ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. 2018 ఎన్నికల సమయంలో టీజేఎంయూ ప్రభుత్వంలో విలీనం చేయాలని మేనిఫెస్టోలో పెట్టించిన ఘనత కూడా టీజేఎంయూ దేనని అది కూడా గుర్తించాలన్నారు. టీజే ఎంయూ కృషి మేరకే 95% విలీనం పూర్తి అయిందని, మిగిలిపోయిన ఒకే ఒక్క డేట్ ఆఫ్ అపాయింట్మెంట్ మాత్రమే ప్రకటించాల్సి ఉందని అన్నారు. 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఏ ఒక్క సమస్య పరిష్కరించకపోగా ఆర్టీసీ సర్వనాశనం చేశారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మహాలక్ష్మి స్కీంతో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ ఆర్టీసీని బ్రతికించి సుమారు నెలకు 312 కోట్లు ఇస్తూ లాభాల బాటలోకి తీసుకొచ్చారని అన్నారు. ప్రభుత్వం 2013 వేతన సవరణకు సంబంధించిన ఏరియర్స్ బాండ్ డబ్బులు 50% శాతం పూర్తిగా ఇవ్వడం జరిగిందన్నారు. 2017 వేతన సవరణ కొంత మేరకు చేసి కొత్త బస్సులను కొనుగోలు చేస్తూ నూతనంగా రెండు డిపోలు పెద్దపల్లి, ఏటూరునాగారం డిపోలు ఇటీవల ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిందని హనుమంతు అన్నారు. ప్రస్తుతం ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రభుత్వములో ఆర్టీసీ ఉద్యోగులను విలీనం పూర్తి చేయాలి, యూనియన్లను అనుమతించాలని వీటిని తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదిన%శీ% డిసెంబర్ 9న తేదీన విలీనం అపాయింటెడ్ తేదీని ప్రకటించాలని టీజేఎంయూ తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరడం జరిగిందని అన్నారు. టి జీ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం ఏమిటి అన్న నాయకులు ఇప్పుడు పోటీ పడుతూ ఎవరి యూనియన్ ఎదుగుదలకు వారు ప్రయత్నం చేస్తున్నారు తప్పా అందరం కలిసి సమస్యలను పరిష్కరిద్దాం అనే ఆలోచన ఏమాత్రం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన సంవత్సరం పూర్తి అవుతున్న సందర్భంగా సంవత్సర వేడుకలలో భాగంగా ఆర్టీసీ వేడుకలు సెక్రటేరియట్ దగ్గర డా. బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరామని ఆయన అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని హనుమంతు ముదిరాజ్, డీవీకే. రావు కలవడం పట్ల టీజేఎంయూ నర్సంపేట డిపో నాయకులు గొలనకొండ వేణు హర్షం వ్యక్తం చేశారు.

# డిసెంబర్ 7న స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ దామాషా బహిరంగ విచారణ......

## జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి

**పెద్దపల్లి,చేరాలరవింద్, డిసెంబర్ –05 (న్యూస్ 9):**
డిసెంబర్ 7న స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ దామాషా పై బహిరంగ విచారణ చేస్తున్నామని, దీనిలో ఆసక్తి కలిగిన బీసీ కుల సంఘాలు, ప్రజాప్రతినిధులు, ఇతర కుల సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజలు హాజరై వారి అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.
రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ దామాషా ఖరారు చేసేందుకు డెడికేటడ్ బీసీ కమిషన్ భూసాని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, డిసెంబర్ 7 న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం హాల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కులాల స్థితిగతుల పై డెడికేటెడ్ కమిషన్ కు వ్యక్తులు, నమోదిత నమోదు కాని అసోసియేషన్లు వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం మెటీరియల్ సాక్షులను సంబంధిత విషయాలను కోరుకుంటూ స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొన్న విషయంలో సమర్పణలు, అభ్యర్థనలు సలహాలు, కమిషన్ ముందు హాజరై తెలియజేయాలని బీసీ అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# రాజ్యాంగం పై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరం

### పర్వతగిరి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జిల్ల శ్రీనివాస్



**వర్ధన్నపేట, డిసెంబర్ 5 (న్యూస్ 9):-** పర్వతగిరి భారత రాజ్యాంగంపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని పర్వతగిరి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జిల్ల శ్రీనివాస్ అన్నారు. పర్వతగిరి అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పర్వతగిరి మండలంలోని ఎనిమిది, తొమ్మిది, పది తరగతుల విద్యార్థులకు మండల స్థాయిలో భారత రాజ్యాంగం దాని విశిష్టత దేశ పరిరక్షణలో రాజ్యాంగం యొక్క పాత్ర అనే అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. వివిధ పాఠశాలల నుండి సుమారు 100కు పైగా విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు రేపు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నిర్వహించబోవు మీటింగ్ లో నగదు బహుమతి తో పాటు మెమంటోలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పర్వతగిరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని చదవాలని, రాజ్యాంగం పట్ల అవగాహన కల్గి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంకపాక కాంప్లెక్స్ హెడ్మాస్టర్ భిక్షపతి, పర్వతగిరి పాఠశాల ఉపాధ్యాయులు మడత భాస్కర్, అంబేద్కర్ సంఘం నాయకులు జిల్ల ధర్మయ్య, బొట్ల భాస్కర్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొన్నా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**మంథని /పెద్దపల్లి, డిసెంబర్ -05 ( న్యూస్ 9):** పెద్దపల్లి జిల్లా, మంథని నియోజకవర్గం, రామగిరి మండలం సెంటనరీ కాలనీలో పన్నూర్ మాజీ సర్పంచ్ అల్లం పద్మ - తిరుపతి దంపతుల పుత్రిక వివాహా నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొన్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్





**మంథని, చేరాల రవీందర్, డిసెంబర్ -05 (న్యూస్ 9)** మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మీభారతి గార్డెన్లో నీలిమ- విజేందర్, మహాలక్ష్మి గార్డెన్లో ప్రవళిక - మధుకర్ వివాహ వేడుకల్లో పాల్గొని రెండు కుటుంబాల నూతన వదువరులను ఆశీర్వదించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్.అయన వెంట బీ ఆర్ ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్.శ్రీధర్..

**హైదరాబాద్:** విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ ఎన్.శ్రీధర్‌ను ప్రభుత్వం నియమించింది. ఆయనకు పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆయన కొనసాగుతారని పేర్కొన్నారు. విద్యా శాఖ ముఖ్యకార్యదర్శిగా ఉన్న బుర్రా వెంకటేశంను ప్రభుత్వం టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమించిన విషయం తెలిసిందే. దీంతో ఆయన వాలంటరీ రిటైర్‌మెంట్‌కు ప్రభుత్వం అనుమతించింది. ఈ నేపథ్యంలో వెంకటేశం స్థానంలో ఎన్.శ్రీధర్‌కు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది.శ్రీధర్ 1997 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ఆయన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలు క్యాడర్లలో సేవలందించారు. మొదట రాజమండ్రి సబ్ కలెక్టర్‌గా, ఊట్నూరు ఐటీడీఏ పీఓగా, పోర్ట్స్ డైరెక్టర్‌గా కాకినాడలో పని చేశారు. అనంతరం అనంతపురం, కృష్ణ, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో కలెక్టర్‌గా పని చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయంలో స్పెషల్ సెక్రెటరీగా మూడేళ్ల మూడు నెలల పాటు పని చేశారు. తెలంగాణ ఏర్పాట తర్వాత నుంచి 2015 జనవరి ఒకటి నుంచి ఇప్పటి వరకు తెలంగాణలోని సింగరేణి కంపెనీ కాలరీస్ లిమిటెడ్ సీఎండీగా బాధ్యతలు నిర్వర్తించారు. గతేడాది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రీధర్ స్థానంలో బలరామ్‌ను సీఎండీగా నియమించిన విషయం తెలిసిందే.

# బెడ బుడగజంగం కులాన్ని షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చాలి

**- ఏపీ ప్రభుత్వ ప్రతిపాధనను ఆమోదించాలి.**
**- కేంద్ర మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ కు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి**



బెడ బుడగ జంగం కులాన్ని షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చాలని ఢిల్లీ లో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి పత్రం అందించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని బేడ బుడగ జంగం కులం చారిత్రాత్మకంగా అట్టడుగున ఉన్న సమూహం అని, కేంద్ర స్థాయిలో షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చాల్సిన అవసరం ఉన్నందన్నారు.బేడ బుడగ జంగం కులం ఒక సంచార సమాజం, మానవ శాస్త్ర, సాంస్కృతిక లక్షణాలలో విభిన్నమైనదని. వీరి పూర్వీకులు జీవనోపాధి కోసం వివిధ సరిహద్దు ప్రాంతాలకు వలస వచ్చారని. శతాబ్దాలుగా, వారు జానపద కళలను ప్రదర్శిస్తున్నారని , కానీ వారి సంచార జీవనశైలి కారణంగా, వారు ఏ నిర్దిష్ట గ్రామ సమాజంలో కలిసిపోలేదన్నారు. ఇది సామాజిక హోదా, ఆర్థిక శక్తి లేదా రాజకీయ ప్రాతినిధ్యం లేని తీవ్ర దుర్బలమైన స్థితిలో సమాజాన్ని వదిలివేసిందని. సమాజం విద్యలో వెనుకబడి అత్యంత పేదరికంలో ఉందని. వారి కష్టాలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బెడ బుడగ జంగం కులస్థులకు న్యాయం చేసేందుకు నిబద్ధతతో కృషి చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 2019, 2023లో ఆ వర్గాన్ని ఎస్సీ జాబితాలో చేర్చేందుకు ఆమోదం తెలుపుతూ, వారి రిజర్వేషన్ హక్కులను పరిష్కరిస్తూ తీర్మానం చేసిందని కేంద్రమంత్రి కి వివరించారు . సంఘం యొక్క ఎథ్నోగ్రాఫిక్ అధ్యయనాలు దీనికి మద్దతు ఇచ్చాయని, ప్రత్యేకించి, 06-10-2023 నాటి ఉత్తరం నం. 7297/%ాఔ-జ౦%/2008 ద్వారా ఇటీవలి ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వానికి పంపబడింది, దీని కింద 61లోని ప్రాంతీయ భేదాల చట్టం 2002 సవరణ కోసం ఒక నివేదిక సమర్పించబడింది. బెడ బుడగ జంగం కులానికి షెడ్యూల్డ్ రిజర్వేషన్ హక్కులు కల్పించండని . అయినప్పటికీ, రాష్ట్ర స్థాయిలో ఈ ప్రయత్నాలు ఆమోదాలు ఉన్నప్పటికీ, సంఘం ఇప్పటికీ భారత ప్రభుత్వం నుండి తుది ఆమోదం కోసం వేచి ఉందన్నారు. దీర్ఘకాలంగా ఉన్న సమస్యను పరిష్కరించి, బెడ బుడగ జంగం కులాన్ని షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చే హక్కును కల్పిస్తూ నిర్ణయం తీకుకుంటారని,
ఈ చేరిక ఈ సమాజం ఎదుర్కొంటున్న చారిత్రక అన్యాయాలను సరిదిద్దడమే కాకుండా, తరతరాలుగా కష్టాలు అనుభవిస్తున్న ఈ సంచార దళితుల జీవితాల్లో వెలుగులు నింపడంతోపాటు వారికి అవసరమైన సామాజిక మరియు ఆర్థిక అభ్యున్నతిని కూడా అందిస్తుందని . బెడ బుడగ జంగం కులస్థులకు న్యాయం జరగాలని, వారి రాజ్యాంగ హక్కులు ఎట్టకేలకు పునరుద్ధరింపబడాలని నా ప్రగాఢ ఆశ అని,
ఈ విషయంలో అవసరమైన చర్యను వేగవంతం చేయాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనను ఆమోదించవలసిందిగా నేను మిమ్మల్ని మనస్ఫూర్తిగా అభ్యర్థిస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# పెద్దపల్లి సభ మంథని ఎమ్మెల్యే బలనిరూపనకేనా...?

**- సీఎం సభకు రూ.100కోట్లు పెట్టిన ఎమ్మెల్యే**
**- పైసలిచ్చి సీఎం సభకు తరలించడం చరిత్రలో మొదటిసారే**
**- యువ వికాస్ సభతో యువకులకు ఏం వరాలిచ్చిండ్లు**
**- పెద్దపల్లి సభపై సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచన చేయాలన్నారు**
**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని /పెద్దపల్లి, చేరాల రవీందర్, డిసెంబర్-05 (న్యూస్ 9):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యువ వికాస్ పేరుతో నిర్వహించిన సభ మంథని ఎమ్మెల్యే బలనిరూపనకా లేక రేవంత్ రెడ్డి కుర్చీకి ఎసరు పెట్టేందుకో అర్థం కావడం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మంథని పట్టణంలోని రాజగృహాలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...... పెద్దపల్లిలో నిర్వహించిన సీఎం సభకు మంథని ఎమ్మెల్యే వంద కోట్లు వెచ్చించారని ఆయన ఆరోపించారు. కేవలం చిన్న చిన్న అభివృద్ధి పనుల పేరుతో వంద కోట్లతో సభ నిర్వహించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. మంథని ఎమ్మెల్యే రాబోయే రోజుల్లో వేల కోట్లు సంపాదించుకోవాలనే ఆలోచనతో ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు వెచ్చించాడా అని ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. ఏడాది కాలంలో యువకులకు ఏమీ చేయకుండా యువ వికాస్ పేరుతో సభ నిర్వహించి కనీసం యువకుల కోసం ఏం చేస్తారనే విషయం కూడా చెప్పక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. అంతేకాకుండా చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ముఖ్యమంత్రి సభకు పైసలు ఇచ్చి జనాలను తరలించారని, తన 30ఏండ్ల రాజకీయ జీవితంలో ముఖ్యమంత్రి సభకు ఇలా తరలించడం ఏనాడు చూడలేదని విమర్శించారు. యువ వికాస్ సభ నిర్వహించిన రోజు పెద్దపల్లి జిల్లాకే చీకటి దినమని ఆయన అన్నారు. ఇప్పటకే మార్పు, ఇందిరమ్మ రాజ్యం, ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ పార్టీ అనాధిగా చీకట్లోనే ఉంచిందనడానికి నిలువెత్తు సాక్ష్యమైందన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న ప్రైవేటు పాఠశాలను బంద్ చేసి బస్సులను వాడుకుని ఒక్కరోజు పిల్లలకు చదువు లేకుండా చేశారని ఆయన అన్నారు. అంతేకాకుండా సీఎం వస్తున్నాడని దారి మళ్లింపు చేశారని, కరీంనగర్ నుంచి మంథనికి రావాలంటే మంచిర్యాలకు వెళ్లేలా రూట్ మ్యాప్ చేశారని, ప్రధాన మంత్రి స్థాయి నాయకులు వచ్చినా ఇంత పెద్దగా దారి మళ్లింపు ఉండదనే అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం ప్రజల నుంచి ప్రమాదం పొంచి ఉందని భయపడి ప్రజల దాడి నుంచి బయట పడటానికే వంద కోట్లు ఖర్చు చేసిండ్లని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సైతం పెద్దపల్లి సభపై ఆలోచన చేయాలని, మంథని ఎమ్మెల్యే వంద కోట్లు వెచ్చించి ఇంత పెద్ద ఎత్తున ఎందుకు చేశాడని, ఇంత మందిని ఎందుకు తరలించాడని ఆలోచన చేయాలన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచన చేయాలని సభలతో ప్రజలకు ఒరిగిందేమీ ఉండదని, ప్రజాపాలనపై దృష్టిసారించి ప్రజలకు అవసరమయ్యే అభివృద్ధి పనులు చేయాలని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో తగరం శంకర్ లాల్, శంకర్ గౌడ్, మంతిని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కుమార్, గట్టయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలి

**- 7న జరిగే రాష్ట్రవ్యాప్త బందును జయప్రదం చేయండి.**
**సీ ఐ టీ యూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్**



**మంథని, చేరాల రవీందర్, డిసెంబర్ -05 ( న్యూస్9 ):** మంథని పట్టణంలోని ఆటో స్టాండ్, మలహారు మండలం తాడిచర్ల, మంథని మండలం గుంజపడుగు, గాజులపల్లి ఆటో స్టాండ్ ల వద్ద ఈరోజు ఆటో డ్రైవర్స్ తో కలసి పోస్టర్స్ విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా సీ.ఐ.టీ.యూ.జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ.... గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించేందుకు ఏ మాత్రం ప్రయత్నం చేయలేదని అన్నారు. కేంద్రం లో ఉన్న ప్రభుత్వం మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేసారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు , మ్యానిఫెస్ట్ లో క్యాబ్ డ్రైవర్ల కు,రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డ్ ను ఏర్పాటు చేస్తామని,ఆటో,క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని, తదితర సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారనీ అన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఆ హామీలు నెరవేర్చలేదని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ఆటో,క్యాబ్ డ్రైవర్లు ఉపాధి కోల్పోయారని అన్నారు. వారిని ఆదుకోవడానికి సంవత్సరానికి 15 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.దీంతో పాటు రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.
ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని అన్నారు. యాక్సిడెంట్స్ భీమాను 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 2019 నూతన మోటార్ వెహికల్ చట్టాన్ని రద్దు చేయాలని, దీంతో పాటు అన్ని రకాల డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈ నెల 7 న జరిగే బందు పిలుపులో రవాణా రంగ కార్మికులు, డ్రైవర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, ఆటో, టాటా ఏసి, టాటా మ్యాజిక్ డ్రైవర్లు అశోక్,గుడిపెల్లి శ్రీనివాస్,జంజర్ల రమేష్,తుంగల రాజు, పొరండ్ల వెంకటేష్, ఈశ్వర్, బండారి సమ్మయ్య, టి.నరేష్, ఎన్.స్వామి, అక్కపాక శ్రీను,మహేష్,మల్లేష్ పాల్గొన్నారు.

# కూనో నేషనల్ పార్కులోకి మరో రెండు మగ చీతాలు..



**భోపాల్:** మధ్యప్రదేశ్‌లోని కూనో నేషనల్ పార్క్‌లోకి మరో రెండు చీతాలు అడుగుపెట్టాయి. అంతర్జాతీయ చీతా దినోత్సవం సందర్భంగా అగ్ని, వాయు అనే రెండు మగ చీతాలను నేషనల్ పార్కులోకి బుధవారం విడుదల చేశారు. ఇన్నాళ్లు ఎన్‌క్లోజర్‌లో ఉన్న వాటిని.. భద్రతకు సంబంధించిన అన్నింకాల చర్యలు తీసుకున్న తర్వత అడవిలో స్వేచ్ఛగా విహరించేందుకు విడిచిపెట్టామని చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, లయన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉత్తమ్ కుమార్ శర్మ వెల్లడించారు. దీంతో తమ సఫారీ యాత్ర సందర్భంగా ఈ రెండు అద్భుతమైన జంతువులను టూరిజం జోన్‌లో చూసేందుకు సందర్శకులు అవకాశం కలుగుతుందన్నారు. అంతర్జాతీయ చీతా దినోత్సవాన్ని పురస్కరించుకుని అగ్ని, వాయు అనే రెండు మగ చీతాలను విజయవంతంగా కూనో నేషనల్ పార్క్ పారాంద్ ఫారెస్ట్ ఏరియాలో విడిచిపెట్టామన్నారు. రెండు చీతాలు పూర్తి ఆరోగ్యవంతంగా ఉన్నాయని తెలిపారు.పారాంద్ ప్రాంతం అహేరా టూరిజం జోన్‌లోకి వస్తుందని, సందర్శకులు తమ సఫారీ యాత్ర సందర్భంగా వాటిని చూడొచ్చన్నారు. నేషనల్ పార్క్‌లోకి విడిచిపెట్టడానికి ముందు ఈ రెండు చీతాలను బోనుల్లో ఉంచి సంరక్షించారు. ప్రస్తుతం కునో నేషనల్ పార్క్ లో 12 కూనలు సహా 24 చీతాలు ఉన్నాయి. దేశంలో తగిన ఆవాస ప్రాంతాలు లేకపోవడం, వేట తదితర కారణాలతో 70 ఏళ్ల క్రితం అంతరించిపోయాయి. చివరి చీత 1947లో ఛత్తీగఢ్‌లో కనిపించింది. దేశంలో చీతాలు అంతరించి పోయాయి అని ప్రభుత్వం 1952లో ప్రకటించింది.మళ్లీ వాటి ఉనికిని చాటాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం చీతా ప్రాజెక్టును చేపట్టింది ఈ క్రమంలో 2022 సెప్టెంబర్ 17న నమీబియా నుంచి తెప్పించిన 8 చీతాలను ప్రధాని మోదీ కునో నేషనల్ పార్క్ ఎన్‌క్లోజర్‌లలోకి విడుదల చేశారు. వాటిలో ఐదు ఆడ, మూడు మగ చీతాలు ఉన్నాయి. అనంతరం 2023 ఫిబ్రవరిలో మరో 12 చీతాలను దక్షిణాఫ్రికా నుంచి తెప్పించి పార్క్‌లో వదిలారు. ప్రస్తుతం కునో పార్క్‌లో 24 చీతాలు ఉండగా వాటిలో 12 పెద్దవి, అనేక కూన చీతలు ఉన్నాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఈ ఆహారాలను రోజూ తింటే చాలు.. మీ ఎముకలు ఉక్కులా మారుతాయి..!

హైదరాబాద్:పూర్వం మన పెద్దలు క్యాల్షియం సమృద్ధిగా ఉండే ఆహారాలను తినేవారు. అందుకనే వారు వయస్సు మీద పడినప్పటికీ దృఢంగా ఉండేవారు. ఎంతో కష్టమైన పనులను సైతం వృద్ధాప్యంలో అవలీలగా చేసేవారు. అయితే శారీరకంగా దృఢంగా ఉండేందుకు కావల్సిన మినరల్స్‌లో క్యాల్షియం కూడా ఒకటి. ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచడంలో క్యాల్షియం ఎంతో ముఖ్య పాత్రను పోషిస్తుంది. కనుక క్యాల్షియం ఉండే ఆహారాలను మనం రోజూ తీసుకోవాలి. ఈ ఆహారాల వల్ల మనకు ఇతర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. క్యాల్షియం ఉండే ఆహారాలను రోజూ తీసుకోవడంతోపాటు విటమిన్ డి కూడా అందేలా చూసుకోవాలి. దీంతో మన శరీరం క్యాల్షియంను సులభంగా శోషించుకుంటుంది. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి.అంజీర్ పండ్లు..క్యాల్షియం సమృద్ధిగా ఉండే ఆహారాల్లో అంజీర్ పండ్లు కూడా ఒకటి. ఇవి మనకు మార్కెట్‌లో డ్రై ఫ్రూట్స్ రూపంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయి. అంజీర్ పండ్లను రోజూ రాత్రి పూట నానబెట్టి మరుసటి రోజు ఉదయం తినాలి. రోజుకు ఒక కప్పు అంజీర్ పండ్లను తింటే సుమారుగా 121 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం పొందవచ్చు. అలాగే ఈ



పండ్లలో ఉండే పొటాషియం హైబీపీని నియంత్రిస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంజీర్ పండ్లలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది అధిక బరువును తగ్గించడంతోపాటు జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అంజీర్ పండ్లలో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత నుంచ బయట పడవచ్చు.నారింజ పండ్లు..ఒక పెద్ద నారింజ పండును తినడం వల్ల మనకు సుమారుగా 74 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంద. నారింజ పండ్లలో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ పండ్లను తినడం వల్ల విటమిన్ డి ని కూడా పొందవచ్చు. దీంతో శరీరం క్యాల్షియంను సులభంగా శోషించుకుంటుంది. అలాగే సార్‌డైన్ అనే చేపలను 120 గ్రాముల మేర తింటే దాదాపుగా 351 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంది. వీటి ద్వారా విటమిన్ బి12 ను కూడా పొందవచ్చు. ఇది మెదడు, నాడీ వ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది.బెండకాయలు, బాదంపప్పు.. బెండకాయ ల్లోనూ క్యాల్షియం సమృద్ధిగానే ఉంటుంది. ఒక కప్పు బెండకాయలను తింటే సుమారుగా 82 మిల్లీగ్రాముల మేర క్యాల్షియంను పొందవచ్చు. అలాగే బెండకాయల ద్వారా మనకు విటమిన్ బి6, ఫోలేట్ లభిస్తాయి. ఆరోగ్యానికి బాదంపప్పు కూడా ఎంతగానో మేలు చేస్తుంది. రోజూ 30 గ్రాముల మేర బాదంపప్పును తింటే సుమారుగా 75 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంది. బాదంపప్పును రాత్రిపూట నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం పొట్టు తీసి బ్రేక్‌ఫాస్ట్‌లో తినాలి. దీంతో క్యాల్షియంను సమృద్ధిగా పొందవచ్చు. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. దీంతో ఎముకలు ఆరోగ్యంగా, దృఢంగా మారుతాయి.

# ప్రయాణికులకు గుడ్ న్యూస్... సికింద్రాబాద్ విశాఖ మధ్య ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్:క్రిస్మస్ పండగ వచ్చేస్తోంది.. అంతేకాకుండా వచ్చే నెలలో సంక్రాంతి పండగ రాబోతుంది. ఇంకేముంది చాలా మంది సొంత ఊర్లలోకి వెళ్లేందుకు సిద్ధమవుతుంటారు. అయితే ఇప్పుడిప్పుడే ప్రయాణికుల రద్దీ క్రమంగా పెరుగుతుండటంతో దక్షిణ మధ్య రైల్వే చర్యలు చేపట్టింది. రద్దీని తగ్గించటంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేలా ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తోంది .ఇందులో భాగంగా సికింద్రాబాద్ నుంచి దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. విశాఖపట్నం, బ్రహ్మపురకు ఈ సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. డిసెంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 30వ తేదీ వరకు ఈ ట్రైన్స్ రాకపోకలు సాగించనున్నాయి.సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం( ట్రైన్ 07097) డిసెంబర్ 8, 15, 22, 29 తేదీల్లో ట్రైన్ బయల్దేరుతుంది. సాయంత్రం 4.35 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6.30 గంటలకు విశాఖపట్నంకు చేరుకుంటుంది. అంతేకాకుండా విశాఖ నుంచి సికింద్రాబాద్(ట్రైన్ నెం. 07098) కు డిసెంబర్ 9, 16, 23, 30



తేదీలలో రాత్రి 7.50 గంటలకు మరో ట్రైన్ బయల్దేరుతుంది. ఇది మరుసటి రోజు ఉదయం 11.15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.సికింద్రాబాద్ - విశాఖపట్నం మధ్య నడిచే ఈ స్పెషల్ ట్రైన్స్ నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, ఎలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ స్టేషన్లలో ఆగుతాయి.వీటిల్లో 2 ఏసీ, 3 ఏసీ, స్లీపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది.మరోవైపు సికింద్రాబాద్ నుంచి ఒడిశాలోని బ్రహ్మపురకు ప్రత్యేక రైలు నడపనున్నారు. డిసెంబర్ 6, 13, 20, 27 తేదీల్లో శుక్రవారం రాత్రి 8.15 గంటలకు బయలుదేరుతుంది. మరునాడు మధ్యాహ్నం 2.45 గంటలకు బ్రహ్మపురకు రైలు చేరుకుంటుంది. ఇక బ్రహ్మపుర నుంచి సికింద్రాబాద్ కు మరో ట్రైన్ ఉంటుంది. ఇది డిసెంబర్ 7, 14, 21, 28 తేదీలలో శనివారం సాయంత్రం 4.45 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11.35 గంటలకు సికింద్రాబాద్ చేరుతుంది.
ఈ ప్రత్యేక రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం,
ఎలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం రోడ్, నౌపడ, పలాస, సొంపేట, ఇచ్ఛాపురంలో స్టేషన్లలో ఆగుతాయి. వీటిల్లో 2 ఏసీ, 3 ఏసీ, స్లీపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది.

# అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు.. రామప్ప అభివృద్ధికి భారీగా నిధులు!

హైదరాబాద్:తెలంగాణలోని ప్రముఖ పర్యాటక కేంద్రం రామప్ప ఖ్యాతి.. ఖండాంతరాలు దాటింది. దీంతో పర్యాటకుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో.. రామప్ప అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. ఇటీవల రామప్పను ప్రసాద్ పథకంలో చేర్చారు. దీంతో రామప్ప అభివృద్ధికి నిధులు వస్తున్నాయి.తాజాగా.. సాస్కీ స్కీం ద్వారా రామప్ప, స్థిరమైన పర్యాటక వలయం అభివృద్ధికి ఇంచెర్లలో ట్రైబల్ విలేజ్, రామప్ప ఐలాండ్, గణపురం కోటగుళ్లు, చెరువు కట్ట సుందరీకరణ కోసం రూ.73.74 కోట్లు మంజూరు అయ్యాయి. దీనికి సంబంధించిన జీవో జారీ అయ్యింది. రామప్ప ప్రాంతంలో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వాలు సంకల్పించింది. దీంతో రామప్ప మరింత అభివృద్ధి చెందనుంది.మొత్తం మూడు ప్రాంతాల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ నిధులతో ఇంచర్లలో ట్రైబల్ విలేజ్ ఏర్పాటు చేయనున్నారు. ఎంట్రన్స్, ఎగ్జిట్ గేమ్ కాంప్లెక్స్, ఇన్ఫర్మేషన్ కౌంటర్, టికెట్ సెక్యూరిటీ బ్లాక్, టూరిస్టు ప్లాజా, ఎగ్జిబిషన్ హాల్, ఫెస్టివల్ గ్రౌండ్, అంపీ థియేటర్, గ్రీన్ రూమ్స్, ఎథ్నో బొటానికల్ గార్డెన్, నర్సరీ స్టాల్స్ వంటి పనులు చేపట్టనున్నట్టు అధికారులు చెబుతున్నారు.రామప్ప సరస్సు లోపల ద్వీపం కూడా అభివృద్ధి చెందనుంది. అక్కడ ఏకో కేల్, థీమ్ ప్లాజా, థీమ్ స్కల్ప్చర్, బటర్లీ గార్డెన్, సీలింగ్ మండపం, ట్రెక్కింగ్ ట్రైల్, పాత్‌వే, ఫొటోగ్రఫీ పాయింట్, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, మరుగుదొడ్లు, ఫ్లోటింగ్ జెట్టీ సదుపాయాలు కల్పించనున్నారు.ఇక గణపురం కోటగుళ్ల ఆలయానికి మహర్దశ రానుంది. అక్కడ చిల్డ్రన్ ప్లే ఏరియా, స్కల్ప్చర్ గార్డెన్, పార్కింగ్ సుందరీకరణ, సీలింగ్ మండపం సుందరీకరణ, సీటింగ్ బెంచీలు, సూచిక బోర్డుల ఏర్పాటు వంటి సదుపాయాలు కల్పించడానికి ప్లాన్ చేస్తున్నారు.



గణపురం చెరువు వద్ద ఎంట్రన్స్ గేటు, అడ్మిన్ రెస్టారెంట్ లేక్‌వ్యూ వే, పాదాచారుల మార్గం, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, లేక్ వ్యూ కాటేజీలు, కట్టపై సీసీ రోడ్లు, ఫ్లోటింగ్ జెట్టీ, బోటింగ్ పాయింట్ వంటి అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.

# వాజేడు ఎస్సై ఆత్మహత్య.. సోషల్ మీడియా నుంచి సూసైడ్ వరకు.. 11 ముఖ్యమైన అంశాలు

హైదరాబాద్:ములుగు జిల్లా వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్ ఆత్మహత్య ఘటన.. తెలంగాణలో సంచలనంగా మారింది. పోలీస్ శాఖకు చెందిన యువ అధికారి సూసైడ్ చేసుకోవడంతో.. పోలీసులు ఈ కేసును సీరియస్‌గా తీసుకున్నారు. హరీష్ ఆత్మహత్యకు గల కారణాలపై లోతుగా విచారణ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ యువతిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. దీనికి సంబంధించి 11 ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. 1.ఏడు నెలల కిందట ఎస్సై హరీష్‌కు ఒక కాల్ వచ్చింది. ఫలానా వ్యక్తేనా అంటూ ఆ యువతి ఆరా తీయడంతో.. ఇద్దరి మధ్య మాటలు కలిశాయి. 2.ఆ యువతి ఇన్‌స్టాగ్రామ్‌లో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టింది. దాన్ని ఎస్సై హరీష్ కూడా యాక్సెప్ట్ చేశారు. అప్పటి నుంచి ఛాటింగ్ చేసుకునేవారు. 3.ఆ యువతి హైదరాబాద్‌లో ఉండేది. వీకెండ్ సెలవుల్లో వాజేడుకు వచ్చేది. రెండు రోజులు ఉండి వెళ్లేది. దీంతో ఈ ఇద్దరూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. 4.పెళ్లి చేసుకోవాలని



నిర్ణయించుకున్నా.. ఆమె గురించి ఎస్సై హరీష్ ఆరా తీశారు. ఈ క్రమంలో కొన్ని విషయాలు తెలిశాయి. 5.సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలానికి చెందిన ఆ యువతి.. ముగ్గురు యువకులతో స్నేహంగా ఉండేదని.. ఒకరు పెళ్లికి నిరాకరించడంతో చిలుకూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదైందనే విషయం హరీష్‌కు తెలిసింది. 6.ఈ విషయాలు తెలియడంతో.. ఎస్సై హరీష్ ఆ యువతి పెళ్లి ప్రతిపాదనను నిరాకరించారు. తన ఇంట్లో వాళ్లు చూసిన సంబంధం చేసుకునేందుకు రెడీ అయ్యాడు. త్వరలోనే నిశ్చితార్థం జరగాల్సి ఉంది. 7.పెళ్లిక నిరాకరించిన విషయం ఆమెకు చెప్పడంతో.. దీనిపై మాట్లాడేందుకు ఆదివారం సాయంత్రం వాజేడు ముళ్లకట్ట సమీపంలోని రిసార్టుకు వచ్చినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. 8.పెళ్లి గురించి మాట్లాడుకునే క్రమంలో.. ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. 9.ఆ యువతితో సెటిల్‌మెంట్ చేసుకోవడానికి ఎస్సై హరీష్ ప్రయత్నించారని.. ఇందుకు యువతి ఒప్పుకోలేదు. 10.ఈ విషయాన్ని పోలీస్ శాఖలోని ఉన్నతాధికారులకు చెబుతానని యువతి బెదిరించడంతో.. ఎస్సై హరీష్ మనస్తానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. 11.తమ కుమారుడు హరీష్ మృతికి ఆ యువతే కారణమని ఎస్సై తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. దీంతో ప్రస్తుతం ఆమెను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం.

# బిట్‌కాయిన్ రికార్డు.. లక్ష డాలర్లకు చేరిన క్రిప్టో విలువ



న్యూయార్క్: బిట్‌కాయిన్ కొత్త రికార్డు సృష్టించింది. ఆ క్రిప్టోకరెన్సీ మార్కెట్ విలువ లక్ష డాలర్లకు చేరుకున్నది. అమెరికా కాబోయే అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత బెట్‌కాయిన్ మార్కెట్ జోరందుకున్నది. ఈ ఏడాది దాని విలువ రెండింతలు అయ్యింది. గడిచిన నాలుగు వారాల్లో ఆ కరెన్సీ విలువ 45 శాతం పెరిగింది. అమెరికా ఎన్నికల్లో విజయం సాధించిన పార్టీ నేతల్లో క్రిప్టో కరెన్సీ అనుకూల వ్యక్తులు కూడా ఉండడం గమనార్హం.ట్రంప్ సర్కారు క్రిప్టోకరెన్సీలకు స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టిస్తుందని ఆశిస్తున్నారు. ప్రధాన ఆర్థిక వనరుగా బిట్‌కాయిన్ మారబోతున్నట్లు అమెరికాకు చెందిన గెలాక్సీ డిజిటల్ సంస్థ సీఈవో మైక్ నోవోగ్రాజ్ తెలిపారు. టొకెన్లు ఇవ్వడం, పేమెంట్స్ కోసం బిట్‌కాయిన్‌ను వాడే పరిస్థితులు పెరగను న్నాయి.బిట్‌కాయిన్‌ను సృష్టించిన 16 ఏళ్ల తర్వాత.. ప్రధాన కరెన్సీగా చెలామణిలోకి రాబోతున్నట్లు అంచనా వేస్తున్నారు. బిట్‌కాయిన్ విలువ లక్ష డాటర్లు దాటడం మైలురాయి అని, ఫైనాన్స్.. టెక్నాలజీ రంగంలో పెను మార్పు రానున్నట్లు హాంగ్‌కాంగ్ క్రిప్టో విశ్లేషకుడు జస్టిస్ డీఆంథెనా తెలిపారు.రాబోయే పదేళ్లలో బిట్‌కాయిన్ విలువ పది కోట్ల వరకు చేరే అవకాశాలు ఉన్నట్లు కూడా క్రిప్టో నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ఈ శీతాకాలంలో చలి లేనట్టే..! సాధారణం కంటే ఎక్కువగానే గరిష్ఠ ఉష్ణోగ్రతలు..

హైదరాబాద్:ఈ శీతాకాలంలో తీవ్రమైన చలి ఉండే అవకాశం లేదని భారత వాతావరణశాఖ అంచనా వేసింది. డిసెంబర్-ఫిబ్రవరి మధ్య దేశంలోని ఉత్తర-పశ్చిమ, తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లోని చాలా ప్రాంతాల్లో కోల్డ్ వేవ్స్ వీచే రోజుల సంఖ్య తక్కువగా ఉంటాయని అంచనా. వాతావరణశాఖ అంచనా మేరకు.. చాలా ప్రాంతాల్లో శీతాకాలంలో కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నది. లా నినా పరిస్థితులు ఏర్పడకపోవడంతో ఈ ఏడాది శీతాకాలం సాధారణం కంటే వేడిగా ఉంటుందని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. ఫసిఫిక్ మహాసముద్రం, ఎగువ వాతావరణం మధ్య పరస్పర చర్యల వల్ల లా నినా పరిస్థితి ఏర్పడుతుంది.
లా నినా సాధారణంగా చల్లి శీతాకాలంతో సంబంధం ఉంటుంది. కానీ, ఈ ఏడాది ఈ దృగ్విషయం జరుగలేదు. లా నినా సమయంలో ట్రేడ్ విండ్స్ బలంగా మారుతాయి. దాంతో పెద్ద మొత్తంలో నీరు పశ్చిమ ఫసిఫిక్ ప్రాంతం వైపు కదులుతుంది. తూర్పు పసిఫిక్ ప్రాంతంలో ఉష్ణోగ్రతలను చల్లబరుస్తుంది.అయితే, లా



నినా పరిస్థితులు జనవరి, ఫిబ్రవరి 2025 నాటికి అభివృద్ధి చెందే అవకాశం ఉంది. కొత్త సంవత్సరం ప్రారంభం నాటికి లా నినా పరిస్థితులు పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా.. డిసెంబర్ మాసంలో దేశం మొత్తం సాధారణం కంటే ఎక్కువగా వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉన్నది. ఇది లాంగ్ పీరియడ్ యావరేజ్ (%ఖ్రూూ%) కంటే 121శాతం ఎక్కువ. ద్వీపకల్పంలోని చాలా ప్రాంతాలు, పశ్చిమ-మధ్య భారతదేశం, తూర్పు-మధ్య భారతం, ఈశాన్య భారతంలోని కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. భారతదేశంలోని దక్షిణ ద్వీపకల్పంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉంది. అంటే దీర్ఘకాల ఎల్‌పీఏలో 131శాతం కంటే ఎక్కువ. దక్షిణ ద్వీపకల్పంలో తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, కోస్తాంధ్ర, యానాం, రాయలసీమ, కేరళ, సౌత్ ఇంటీరియర్ కర్ణాటక ఉన్నాయి.


# బంగ్లాదేశ్‌లో నరమేధం సృష్టిస్తున్నారు: షేక్ హసీనా



న్యూయార్క్: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తాత్కాలిక నేత మహమ్మద్ యూనుస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. మైనార్టీలను తీవ్ర ఊచకోస్తున్నట్లు ఆమె ఆరోపించారు. న్యూయార్క్‌లో ఆమె వర్చువల్ సందేశం ఇచ్చారు. యూనుస్ సర్కారు నరమేధానికి పాల్పడుతున్నట్లు ఆమె తెలిపారు. మైనార్టీలతో పాటు హిందువులపై దాడులను అరికట్టడంలో విఫలమైనట్లు పేర్కొన్నారు. తనను, తన సోదరి షేక్ రెహానాను కూడా యూనుస్ ప్రభుత్వం హత్య చేసేందుకు ప్లాన్ వేసిందన్నారు. తన తండ్రి షేక్ ముజ్బీర్ రెహ్మాన్‌ను చంపిన మాదిరిగానే హత్యకు కుట్ర జరిగిందన్నారు. ముజ్బిర్ రెహ్మాన్‌ను 1975లో హత్య చేశారు.ఆగస్టులో ప్రధాని పదవికి రాజీనామా చేసిన ఆమె.. తొలుత ఇండియాలో తలదాచుకున్న విషయం తెలిసిందే. భారీ స్థాయిలో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు వెల్లువెత్తడంతో ఆమె దేశం విడిచి పారిపోయారు. అయితే ఆ ఘటన తర్వాత తొలిసారి హసీనా బహిరంగంగా మాట్లాడారు. ఊచకోతకు పాల్పడినట్లు తనపై ఆరోపణలు చేస్తున్నారని, కానీ నిజానికి యునుస్ నరమేధం సృష్టిస్తున్నారని, చాలా సూక్ష్మ పద్ధతిలో ఆ ప్రక్రియ జరుగుతోందని హసీనా ఆరోపించారు. విద్యార్థి సంఘాల కోఆర్డినేటర్లు, యునుస్ కలిసి ఈ ఘాతుకానికి పాల్పడుతున్నట్లు ఆమె తెలిపారు.

# నల్సార్ డిస్టెన్స్ కోర్సుల్లో యూజీసీ నిషేధం, విద్యార్థులు డిస్టెన్స్ కోర్సుల్లో చేరొద్దని సూచన

హైదరాబాద్:హైదరాబాద్‌లోని నల్సార్ దూర విద్యా విధానంలో అందించే కోర్సులకు యూజీసీ గుర్తింపు లేదని వాటిలో విద్యార్థులు చేరొద్దని యూజీసీ ప్రకటించింది. నల్సార్ దూరవిద్యలో అందించే కోర్సులపై యూజీసీ నిషేధం విధించింది. 2024-25 విద్యా సంవత్సరంలో ఈ కోర్సుల్లో విద్యార్థులు ఎవరూ ప్రవేశాలు పొందవద్దని యూజీసీ ప్రకటించింది.నల్సార్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఆన్లైన్ లైన్, దూరవిద్యా విధానంలో అందిస్తున్న కోర్సులపై యూజీసీ నిషేధం విధిం చింది. ప్రస్తుత విద్యా సంవత్సరం 2024-25లో నల్సార్ వర్సిటీ ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ కోర్సుల్లో ఎవరూ చేరొద్దని యూజీసీ హెచ్చరించింది.నల్సార్ వర్సిటీ కొన్నేళ్లుగా ఆన్లైన్, దూరవిద్యలో పలు రకాల లీగల్ కోర్సు లను అందిస్తోంది. ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థ కావడంతో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులతో పాటు ఇతరులూ కూడా ఈ కోర్సుల్లో చేరి విద్యాభ్యాసం చేస్తున్నారు. దూర విద్యలో కోర్సుల్ని అందించాలంటే యూజీసీ మార్గదర్శకాలు పాటించడంతో పాటు డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బోర్డు




అనుమతులు కూడా తీసుకోవాల్సి ఉంటుంది. నల్సార్ వర్సిటీ అందించే కోర్సులు యూజీసీ నిబంధనలు పాటిం చకపోవడం, దూర విద్యలో ఆ సంస్థ అందిస్తున్న కోర్సులపై లేవనెత్తిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పకపోవడంతో ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఆ కోర్సులపై ఏడాది పాటు నిషేధం విధించారు.నిషేధం ముగిసిన తర్వాత కోర్సులకు అనుమతి కోసం మళ్లీ దరఖాస్తు చేసు కోవచ్చని యూజీసీ పేర్కొంది. దేశంలోనే న్యాయవిద్యను అందించే కోర్సుల్లో నల్సార్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. 1998లో న్యాయవిద్యలో సంస్కరణల కోసం యూనివర్శిటీని ఏర్పాటు చేశారు. దేశంలో సైబర్ లాలతో పాటు రక్షణ సంబంధిత అంశాలపై కూడా నల్సార్ కోర్సుల్ని అందిస్తోంది. యూజీసీ అనుమతుల రద్దు చేయడంపై నల్సార్ స్పందించాల్సి ఉంది.

## డిసెంబర్ 9 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు.. కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తి

**హైదరాబాద్:**తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు డిసెంబర్ 9వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు గవర్నర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది గడుస్తున్న నేపథ్యంలో ఈ సమావేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహిస్తారనేది ఈనెల 9న జరిగే బీఏసీ సమావేశంలో నిర్ణయిం చనున్నారు. తెలం గాణలో సంక్రాంతి తరువాత రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రైతు బంధు విధివిధానాల రూపకల్పనపై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం ఇప్పటికే పలు అంశాలతో కూడిన నివేదికను సిద్ధం చేసింది. ఈ అంశాలను అసెంబ్లీలో చర్చించి రైతు భరోసా అర్హులైన రైతులకే అందించాలనే నిర్ణయానికి వచ్చింది.తెలంగాణలో కొత్తగా తీసుకురానున్న ఆర్వోఆర్ చట్టంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న కులగణన సర్వే ద్వారా వచ్చే గణాంకాలను అసెంబ్లీలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది.



అసెంబ్లీ సమాఎ ేశాలకు ప్రతిపక్ష నేత కేసీఆర్ రావాలని సీఎం రేవంత్ రెడ్డి పెద్దపల్లిలో విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ వస్తారా? లేదా? అనేది కూడా ఉత్కంఠ రేపుతోంది.డిసెంబర్ 9వ తేదీ సోమవారం ఉదయం 10.30 గంటలకు శాసన సభ, శాసన మండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తైన నేపథ్యంలో.. అసెంబ్లీ సమావేశాలు రసవత్తరంగా మారే అవకాశం కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన, రుణమాఫీ, హైడ్రా, మూసీ ప్రక్షాళణ, రైతు భరోసా వంటి కీలక అంశాలపై సభలో చర్చ జరిగే అవకాశం ఉంది.తెలంగాణలో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్షం.. గురుకుల పాఠశాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు, లగచర్ల ఘటన, రైతు భరోసా, బోనస్ వంటి అంశాలపై చర్చకు పట్టుపట్టే అవకాశం ఉంది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటి జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఒక్కసారి మాత్రమే కేసీఆర్ సభకు హాజరయ్యారు.

బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో అసెంబ్లీకి హాజరైన కేసీఆర్..సమావేశం ముగియక ముందే వెళ్లిపోయారు. ఈ సారైనా అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారా.. లేదా.. అనేది ఆసక్తికరంగా మారింది. ఒక వేళ కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ప్రభుత్వ పెద్దల నుంచి రియాక్షన్ ఎలా ఉంటుందనేది మరింత ఇంట్రస్ట్ క్రియేట్ చేస్తుంది.

## ఈ రోజు ట్రేడింగ్ కోసం నిపుణులు సూచిస్తున్న స్టాక్స్ ఇవే..

**హైదరాబాద్:**బెంచ్ మార్క్ నిఫ్టీ 50 సూచీ వరుసగా నాలుగో సెషన్ లో స్వల్పంగా 0.04 శాతం లాభంతో 24,467.45 వద్ద ముగిసింది . ఎస్ పి అండ్ పి బిఎస్ ఇ సెన్సెక్స్ కూడా 0.14% పెరిగి 80,956.33 వద్ద ముగిసింది. బ్యాంక్ నిఫ్టీ 1.10 శాతం పెరిగి 53,266.90 వద్ద ముగియగా, రియల్టీ, ఫార్మా హెల్త్ కేర్ ప్రధాన గెయినర్స్ గా నిలవగా, ఎఫ్ ఎంసీజీ, మెటల్స్, ఆటో, ఆయిల్ అండ్ గ్యాస్ ఎరుపు రంగులో ముగిశాయి. మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు కూడా దాదాపు ఒక శాతం చొప్పున లాభపడ్డాయి.గురువారం ట్రేడింగ్ సెటప్స్టాక్ మార్కెట్ గురువారం 'మద్దతు, నిరోధ స్థాయిల పరంగా నిఫ్టీకి 24350-24250, సెన్సెక్స్ కు 80500-80100, నిఫ్టీకి 24550-24625, సెన్సెక్స్81100-81500 కీలక నిరోధక ప్రాంతాలుగా పనిచేస్తాయని కోటక్ సెక్యూరిటీస్ హెడ్ శ్రీకాంత్ చౌహాన్ తెలిపారు. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్



52,500 స్థాయిల పైన కొనసాగితే, అది 53500-54,000 స్థాయిలకు చేరుకోవచ్చని అసిత్ సి మెహతా ఇన్వెస్ట్మెంట్ ఇంటర్మీడియేట్స్ లిమిటెడ్ ఎవిపి టెక్నికల్ అండ్ డెరివేటివ్స్ రీసెర్చ్ హృషికేష్ యద్వే అన్నారు. ప్రభుత్వ విధానాల్లో సానుకూల పరిణామాలు, ఆర్బీఐ రాబోయే విధాన నిర్ణయాల ఫలితంగా లిక్విడిటీ పెరిగే అవకాశం ఉన్నందున నిఫ్టీ క్రమంగా పుంజుకుంటుందని భావిస్తున్నట్లు మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ వెల్త్ మేనేజ్మెంట్ రీసెర్చ్ హెడ్ సిద్ధార్థ ఖేమ్కా తెలిపారు.ఈ రోజు కొనుగోలు చేయనున్న స్టాక్స్ఛాయిస్ బ్రోకింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుమీత్ బగాడియా ఈ రోజు రెండు స్టాక్ ఎంపికలను సిఫారసు చేశారు. ఆనంద్ రాఠీ టెక్నికల్ రీసెర్చ్ సీనియర్ మేనేజర్ గణేష్ డోంగ్రే మూడు స్టాక్ ఐడియాలను సూచించారు. వీటిలో కంప్యూటర్ ఏజ్ మేనేజ్మెంట్ సర్వీసెస్ లిమిటెడ్, ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, వేదాంత లిమిటెడ్, గెయిల్ ఇండియా లిమిటెడ్ ఉన్నాయి.కంప్యూటర్ ఏజ్ మేనేజ్మెంట్ సర్వీసెస్ లిమిటెడ్కొనుగోలు ధర రూ. .5181.75బీ టార్గెట్ ధర రూ .5500బీ స్టాప్ లాస్ రూ .4990ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్కొనుగోలు ధర రూ.215.44బీ టార్గెట్ ధర రూ .229బీ స్టాప్ లాస్ రూ .207భారత్ డైనమిక్స్ లిమిటెడ్కొనుగోలు ధర రూ.1220బీ టార్గెట్ ధర రూ .1265బీ స్టాప్ లాస్ రూ .1180వేదాంత లిమిటెడ్కొనుగోలు ధర రూ.468బీ టార్గెట్ ధర రూ .485బీ స్టాప్ లాస్ రూ .460గెయిల్ ఇండియా లిమిటెడ్కొనుగోలు ధర రూ.207బీ టార్గెట్ ధర రూ .218బీ స్టాప్ లాస్ రూ 200వైశాలి పరేఖ్ సూచించిన స్టాక్స్ఐఆర్ఈడీఏకొనుగోలు ధర రూ.215బీ టార్గెట్ ధర రూ .230బీ స్టాప్ లాస్ రూ 208సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్కొనుగోలు ధర రూ.25.4బీ టార్గెట్ ధర రూ .30బీ స్టాప్ లాస్ రూ 23

## చిరుతను పట్టుకుని.. గొంతునొక్కి చంపారు



**లక్నో:** పలువురిపై దాడి చేసి గాయపర్చిన చిరుతను స్థానికులు పట్టుకున్నారు. ఆ తర్వాత దారుణంగా ప్రవర్తించారు. దాని గొంతునొక్కి చంపారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అటవీశాఖ అధికారులు వారిపై చర్యలకు సిద్ధమయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మంగళవారం నౌతన్వా పోలీస్ స్టేషన్ పరిధిలోని చక్దా తోలా లాల్‌పూర్ గ్రామ సమీపంలో చిరుతపులి కనిపించింది. కొంతమంది యువకులు దానిని వెంబడించారు. దీంతో ఆ చిరుత రోహిన్ నదిలోకి దూకింది. కాగా, కొందరు వ్యక్తులు ఆ నదిలోకి దిగారు. వృద్ధాప్యం వల్ల అనారోగ్యంతో కనిపించిన ఆ చిరుతను పట్టుకున్నారు. దానిని బయటకు తీసుకువచ్చారు. ఆ తర్వాత కొందరు యువకులు ఆ చిరుత గొంతు నొక్కి చంపారు. అక్కడున్న కొందరు వ్యక్తులు తమ మొబైల్ ఫోన్లలో దీనిని రికార్డ్ చేశారు.మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. చిరుతను గొంతు నొక్కి చంపడంపై నెటిజన్లు మండిపడ్డారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో అటవీశాఖ అధికారులు స్పందించారు. చిరుత మృతదేహాన్ని గోరఖ్‌పూర్ జూ ఆసుపత్రికి తరలించి పోస్ట్‌మార్టం నిర్వహించారు. అనంతరం అక్కడ ఖననం చేశారు. వృద్ధాప్యం వల్ల బలహీనంగా ఉన్న ఆ చిరుతను గొంతు నొక్కి చంపిన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని అటవీశాఖ అధికారులు వెల్లడించారు.

# సుజుకీ బైక్స్ పై ఆకర్షణీయమైన ఆఫర్స్‌బీ ఈ మోడల్స్ పై మాత్రమే..

**హైదరాబాద్:**సుజుకి మోటార్ సైకిల్ ఇండియా తన మోటార్ సైకిల్ లైనప్ కోసం వరుస ప్రమోషనల్ ఆఫర్లను ప్రకటించింది. కంపెనీ ప్రత్యేకంగా జిక్సర్, జిక్సర్ ఎస్ఎఫ్ మోడళ్లతో పాటు వీ-స్ట్రోమ్ ఎస్ఎక్స్ కోసం క్యాష్ బ్యాక్, ఎక్స్ఛేంజ్ ఇన్సెంటివ్స్, పొడిగించిన వారంటీ ఆఫర్లను అందిస్తోంది. ఈ ప్రమోషన్లకు సంబంధించిన సమగ్ర సమాచారం కోసం, సమీప డీలర్ షిపల్ లను సంప్రదించాలని సూచిస్తోంది.ఏ మోడల్ పై ఏ ఆఫర్ పలు బైక్ మోడల్స్ పై సుజుకీ ప్రకటించిన ఈ ఆఫర్స్ పరిమిత కాలానికి మాత్రమే అందుబాటులో ఉంటాయని గమనించండి. సుజుకి వి-స్ట్రోమ్ ఎస్ఎక్స్ పై ప్రస్తుతం రూ. 15,000 క్యాష్ బ్యాక్ ఆఫర్ తో పాటు రూ .10,000 వరకు ఎక్స్ఛేంజ్ ఇన్సెంటివ్ పొందవచ్చు. జిక్సర్, జిక్సర్ ఎస్ఎఫ్ మోడళ్లపై రూ.10,000 వరకు ఎక్స్ఛేంజ్ ఆఫర్ ఉండగా, క్యాష్ బ్యాక్ ఆఫర్ రూ.12,000 వరకు ఉంది. జిక్సర్ 250, జిక్సర్ ఎస్ఎఫ్ 250 బైక్ లపై రూ.25,000 వరకు క్యాష్ బ్యాక్ లభిస్తుంది. అన్ని మోటార్ సైకిళ్లకు 10 సంవత్సరాల పొడిగించిన వారంటీ



ఉంటుంది. అలాగే, ఎటువంటి హైపోథికేషన్ లేకుండా, ఫైనాన్సింగ్ సదుపాయాలు 100 శాతం వరకు అందుబాటులో ఉన్నాయి.జిక్సర్ వరల్డ్ రికార్డుజిక్సర్ 155, జిక్సర్ 250 సిసి మోటార్ సైకిళ్లను ఉపయోగించి 24 గంటల్లో ఎక్కువ దూరం ప్రయాణించిన సుజుకీ మోటార్ సైకిల్ ఇండియా ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించింది. మధ్యప్రదేశ్ లోని పిఠంపూర్ లో ఉన్న నేషనల్ ఆటోమోటివ్ టెస్ట్ ట్రాక్స్ (నాట్రాక్స్)లో ఈ ఛాలెంజ్ జరిగింది. సుజుకి జిక్సర్ ఎస్ఎఫ్ 150 24 గంటల్లో 2,802.3 కిలోమీటర్ల దూరాన్ని విజయవంతంగా పూర్తి చేయగా, జిక్సర్ ఎస్ఎఫ్ 250 అదే సమయంలో 3,259 కిలోమీటర్లు ప్రయాణించి వరుసగా 150 సిసి, 250 సిసి విభాగాల్లో కొత్త జాతీయ రికార్డులను నెలకొల్పింది.సుజుకి జిక్సర్ శ్రేణి: ధరలుసుజుకీ జిక్సర్ 155 శ్రేణి ధర రూ .1.35 లక్షల నుండి రూ .1.46 లక్షల వరకు ఉంటుంది. మరోవైపు, సుజుకీ జిక్సర్ 250 సిరీస్ ధర రూ .1.81 లక్షల నుండి రూ .2.06 లక్షలకు పెరిగింది. అన్ని ధర లు ఎక్స్-షోరూమ్, ఢిల్లీ.సుజుకి జిక్సర్ ఎస్ఎఫ్ 150సుజుకి జిక్సర్ ఎస్ఎఫ్ 150 స్కూటర్ లో 155 సిసి సింగిల్ సిలిండర్ ఇంజన్ ఉంటుంది. ఇది 13.4 బిహెచ్ పి పవర్, 13.8ఎన్ఎమ్ గరిష్ట టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. సుజుకి జిక్సర్ ఎస్ఎఫ్ 250 బైక్ లో 249 సిసి సింగిల్ సిలిండర్, ఆయిల్ కూల్డ్ మోటార్ ఉ ంటుంది. ఇది 26.1 బిహెచ్పి, 22.2 ఎన్ఎమ్ఉత్పత్తి చేస్తుంది.

# త్వరలో హ్యుందాయ్ కార్ల ధరలు పెరుగుతున్నాయి..

**హైదరాబాద్:** వచ్చే ఏడాది జనవరి నుంచి తమ లైనప్ లోని అన్ని కార్ల ధరలను పెంచుతున్నట్లు హ్యుందాయ్ మోటార్ ప్రకటించింది. ఈ కొరియన్ ఆటో దిగ్గజం క్రెటా, వెన్యూ, ఎక్స్టర్, టక్సన్, అల్కాజర్ వంటి పాపులర్ ఎస్యూవీలతో పాటు వెర్నా ఐ 20, ఐ 10, తమ ఏకైక ఎలక్ట్రిక్ వాహనం అయోనిక్ 5తో సహా భారతదేశంలో అందుబాటులో ఉన్న అన్ని మోడళ్ల ధరలను పెంచనుంది. ఇన్ పుట్ మెటీరియల్ ఖర్చు పెరగడం, లాజిస్టిక్స్ ఖర్చు, ప్రతికూల మారకం రేట్ల కారణంగా వచ్చే నెల నుంచి ధరల పెంపు అనివార్యమైందని హ్యుందాయ్ తెలిపింది.

ఇతర కంపెనీలు కూడా అదే బాటలో..హ్యుందాయ్ మోటార్ తో పాటు పలు ఇతర కార్ తయారీ సంస్థలు భారతదేశంలో కొత్త సంవత్సరం నుండి ధరల పెంపు ప్రకటించాయి. గతంలో లగ్జరీ కార్ల తయారీ సంస్థలైన మెర్సిడెస్ బెంజ్, ఆడి, బీఎండబ్ల్యూ కూడా ఇదే తరహా చర్యలను ప్రకటించాయి.హ్యుందాయ్ కార్ల ధర ఎంత పెరగనుంది?జనవరి 2025 నుంచి తమ లైనప్ లోని అన్ని కార్ల ధరలను పెంచుతున్నట్లు హ్యుందాయ్ ప్రకటించింది. కానీ, ఏ మోడల్ పై, ఏ వేరియంట్ పై ఎంత ధర పెంచబో



తోందో ఇంకా వెల్లడించలేదు. అయితే, ఈ పెంపు రూ. 25 వేల వరకు ఉంటుందని కంపెనీ సీఓఓ తరుణ్ గార్గ్ హింట్ ఇచ్చారు. హ్యుందాయ్ మోటార్ డైరెక్టర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, "ఇన్పుట్ వ్యయం నిరంతరం పెరుగు తుండటంతో, ఈ వ్యయ పెరుగుదలలో కొంత భాగాన్ని చిన్న ధరల సర్దుబాటు ద్వారా బదిలీ చేయడం ఇప్పుడు అనివార్యంగా మారింది. ఈ ధరల పెంపు అన్ని మోడళ్లలో జరుగుతుంది. పెరుగుదల పరిధి రూ .25000 వరకు ఉంటుంది. ధరల పెంపు 2025 జనవరి 1 నుంచి అన్ని మోడళ్లపై అమల్లోకి వస్తుందని చెప్పారు.సెకండ్ లార్జెస్ట్..హ్యుందాయ్ మోటార్ అమ్మకాల పరిమాణంలో భారతదేశపు రెండవ అతిపెద్ద కార్ల తయారీదారు. భారత మార్కెట్లో ఉన్న అతి పురాతన విదేశీ బ్రాండ్లలో ఇది ఒకటి. హ్యుందాయ్ భారత్ లో తన చిన్న కార్లు, హ్యాచ్ బ్యాక్ ల ద్వారా ప్రాచుర్యం పొందింది. ఇప్పుడు ఈ సంస్థ ఎస్ యూవీలపై దృష్టి సారించింది. క్రెటా అత్యంత ప్రజాదరణ పొందిన ఎస్ యూవీ లలో ఒకటి. అంతేకాదు, అది భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న కార్లలో ఒకటి. హ్యుందాయ్ వెన్యూ, ఎక్స్టర్, అల్కాజార్, టక్సన్ వంటి ఇతర ఎస్ యూవీలను కూడా అందిస్తుంది.భారతదేశంలో హ్యుందాయ్ అమ్మకాలునవంబర్ లో హ్యుం దాయ్ మొత్తం 61,252 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసిం ది. ఇందులో దేశీయ అమ్మకాలు 48,246 యూనిట్లు. గత సం వత్సరం నవ ంబర్ లో హ్యుందాయ్ 65,801 యూనిట్లను విక్రయించింది.

# తొలిరోజే, కొన్ని గంటల్లోనే 15 రెట్లు సబ్ స్క్రైబ్ అయిన ఐపీఓబీ జీఎంపీ 79 అప్టై చేశారా?



**హైదరాబాద్:**మహా, మహా ఐపీఓలో పూర్తిగా 100% సబ్ స్క్రైబ్ కావడానికి కొన్ని రోజులు పడుతుంది. కానీ, ఈ ఐపీఓ మాత్రం ప్రైమరీ మార్కెట్లోకి వచ్చిన కొన్ని గంటల్లోనే 100% కాదు, 1500% సబ్ స్క్రైబ్ అయి, రికార్డు సృష్టించింది. ఈ ఎస్ఎంఈ ఐపీఓ ద్వారా రూ.49.26 కోట్లు సమీకరించాలని కంపెనీ యోచిస్తోంది.తొలిరోజే, కొన్ని గంటల్లోనే 15 రెట్లు సబ్ స్క్రైబ్ అయిన ఐపీఓటైర్ల తయారీ సంస్థ ఎమరాల్డ్ టైర్ మాన్యు ఫాక్చ రర్స్ లిమిటెడ్ ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ డిసెంబర్ 5న సబ్స్క్రి ప్షన్ కోసం ప్రారంభమైంది. ఇది ఎస్ఎంఈ ఐపీఓ. ఇది ఎన్ఎస్ఈ ఎస్ఎంఈలో లిస్ట్ అవుతుంది. ఎమరాల్డ్ టైర్ మాన్యు ఫాక్చరర్స్ ఐపీఓ డిసెంబర్ 9 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ సంస్థ విస్తృత శ్రేణి టైర్లను తయారు చేసి సరఫరా చేస్తుంది. తన ఉత్పత్తులను "జీఆర్కే" బ్రాండ్ తో అందిస్తుంది. ఎమరాల్డ్ టైర్ మాన్యుఫాక్చరర్స్ ఐపీఓకు బిడ్డింగ్ పీరియడ్ తొలి రోజు నేడు. ఎమరాల్డ్ టైర్ మాన్యుఫాక్చరర్స్ ఐపీఓ జీఎంపీ, సబ్ స్క్రిప్షన్ స్టేటస్, ఎస్ ఎంఈ ఐపీవోకు సంబంధించిన ఇతర కీలక వివరాలను ఇక్కడ చూద్దాం.ఎమరాల్డ్ టైర్ మాన్యుఫాక్చరర్స్ ఐపీఓ సబ్ స్క్రిప్షన్ స్టేటస్ఎమరాల్డ్ టైర్ మాన్యుఫాక్చరర్స్ ఐపీఓ బిడ్డింగ్ ప్రక్రియలో మొదటి రోజైన డిసెంబర్ 5న మొత్తం 15.84 రెట్లు సబ్ స్క్రైబ్ అయింది. గురువారం మధ్యాహ్నం 12:15 గంటల వరకు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం పబ్లిక్ ఇష్యూలో 34.21 లక్షల షేర్లకు గాను 5.42 కోట్ల ఈక్విటీ షేర్లకు బిడ్లు వచ్చాయి. ఇప్పటివరకు రిటైల్ విభాగంలో 27.37 సార్లు, నాన్ ఇన్ స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ (ఎన్ ఐఐ)లో 10.04 సార్లు ఐపీఓ సబ్ స్క్రైబ్ అయింది. క్వాలిఫైడ్ ఇన్ స్టిట్యూషనల్ బయ్యర్స్ (క్యూఐబీ) ఈ ఇష్యూ కోసం ఇంకా బిడ్ వేయలేదు.ఎమరాల్డ్ టైర్ మాన్యుఫాక్చరర్స్ ఐపీఓ జీఎంపీఎమరాల్డ్ టైర్ మాన్యుఫాక్చరర్స్ షేర్లు గ్రే మార్కెట్లో బలమైన ట్రెండ్ ను చూపిస్తున్నాయి. స్టాక్ మార్కెట్ పరిశీలకుల అభిప్రాయం ప్రకారం, ఎమరాల్డ్ టైర్ మాన్యుఫాక్చరర్స్ ఐపిఓ జీఎంపీ నేడు లేదా గ్రే మార్కెట్ ప్రీమియం ఒక షేరుకు రూ .75. అంటే గ్రే మార్కెట్లో ఎమరాల్డ్ టైర్ మాన్యుఫాక్చరర్స్ షేరు ఇష్యూ ధర రూ.170 కంటే రూ.75 పెరిగి ట్రేడవుతోంది, ఇది ఇష్యూ ధర రూ.95కు 78.95% ప్రీమియం.ఎమరాల్డ్ టైర్ మాన్యుఫాక్చరర్స్ ఐపీఓ వివరాలుఎమరాల్డ్ టైర్ మాన్యుఫాక్చరర్స్ ఐపీఓ డిసెంబర్ 5 గురువారం సబ్ స్క్రిప్షన్ కోసం ప్రారంభమైంది. డిసెంబర్ 10న ఐపీఓ కేటాయింపు, డిసెంబర్ 12న ఐపీవో లిస్టింగ్ తేదీ ఖరారయ్యే అవకాశం ఉంది. ఎమరాల్డ్ టైర్ మాన్యుఫాక్చరర్స్ ఐపీఓ అనేది ఎస్ఎంఈ ఐపీఓ. కంపెనీ ఈక్విటీ షేర్లు ఎన్ఎస్ఈ ఎస్ఎంఈలో లిస్ట్ అవుతాయి.ఐపీఓ ప్రైస్ బ్యాండ్, ఇతర వివరాలుఎమరాల్డ్ టైర్ మాన్యుఫాక్చరర్స్ ఐపీఓ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.90 నుంచి రూ.95గా నిర్ణయించారు. రూ.47.37 కోట్ల విలువైన 49.86 లక్షల ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూ, రూ.1.89 కోట్ల విలువైన 1.99 లక్షల షేర్ల ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) కాంపొనెంట్ కలిపి బుక్ బిల్ట్ ఇష్యూ ద్వారా రూ.49.26 కోట్లు సమీకరించాలని కంపెనీ యోచిస్తోంది. ఐపీఓ లాట్ పరిమాణం 1200 షేర్లు, రిటైల్ ఇన్వెస్టర్లకు అవసరమైన కనీస పెట్టుబడి మొత్తం రూ.1,14,000. జీవైఆర్ క్యాపిటల్ అడ్వైజర్స్ ఎమరాల్డ్ టైర్ మాన్యుఫాక్చరర్స్ ఐపీఓకు లీడ్ మేనేజర్ కాగా, లింక్ ఇన్టైమ్ ఇండియా ఐపీఓ రిజిస్ట్రార్గా వ్యవహరిస్తున్నారు.

# ఈ రోజు మీ నగరంలో బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి..

**హైదరాబాద్:** దేశంలో బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. వెండి ధరలు సైతం గురువారం మారలేదు. ఈ నేపథ్యంలో హైదరాబాద్?తో పాటు దేశంలోని ఇతర నగరాల్లో నేటి పసిడి, వెండి ధరల వివరాలను ఇక్కడ తెలుసుకోండి..స్థిరంగా కొనసాగుతున్న బంగారం ధరలుదేశంలో బంగారం ధరలు గురువారం స్థిరంగా ఉన్నాయి. 24 క్యారెట్ల బంగారం(10గ్రాములు) ధర రూ. 77,770 గా ఉంది. క్రితం రోజు కూడా ఇదే ధర పలికింది. అదే సమయంలో 100 గ్రాముల (24క్యారెట్లు) పసిడి ధర రూ. 7,77,700గా ఉంది. 1 గ్రామ్‌గోల్డ్‌ధర రూ. 7,777గా ఉంది. మరోవైపు 10గ్రాముల పసిడి(22క్యారెట్లు) ధర రూ. 71,290 గా ఉంది. మంగళవారం కూడా ఇదే ధర పలికింది. ఇక 100 గ్రాముల (22క్యారెట్లు) బంగారం ధర రూ. 7,12,900 గా ఉంది. 1 గ్రామ్ గోల్డ్ బుధవారం 7,129 గా ఉంది.ప్రధాన నగరాల్లో బంగారం ధరలు..ఇక దేశంలోని కీలక ప్రాంతాల్లో సైతం పసిడి రేట్లు గురువారం స్థిరంగా ఉన్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 22



క్యారెట్ల పసిడి ధర రూ. 71,440 గాను.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 77,920 గా ఉంది. కోల్‌కతాలో ప్రస్తుతం 22 క్యారెట్ల పసిడి ధర రూ. 71,290 పలుకుతోంది. 24 క్యారెట్ల గోల్డ్.. 77,770 గా ఉంది. ముంబై, కేరళలోనూ ఇవే రేట్లు కొనసాగుతున్నాయి. కాగా.. చెన్నైలో 22క్యారెట్ల గోల్డ్ ధర రూ. 71,320 గాను, 24 క్యారెట్ల పసిడి ధర రూ. 77,770 గాను ఉంది. ఇక బెంగళూరులో 22 క్యారెట్ల గోల్డ్ రూ. 71,290 గాను.. 24 క్యారెట్ల పసిడి రూ. 77,770 గాను ఉంది. హైదరాబాద్‌లో ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 71,290గా ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 77,770 గా నమోదైంది. విజయవాడలో సైతం ఈ రేట్లే కొనసాగుతున్నాయి. విశాఖపట్నంలో కూడా ధరలు ఈ విధంగానే ఉన్నాయి. అహ్మదాబాద్‌లో.. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 71,340 గా.. 24 క్యారెట్ల పసిడి ధర రూ. 77,820 గా కొనసాగుతోంది.సూరత్ లో 22 క్యారెట్ల బంగారం రేటు రూ. 71,340 గా.. 24 క్యారెట్ల పసిడి ధర రూ. 77,820 గా ఉంది.ఫెడ్ వడ్డీ రేట్లు కోత, అంతర్జాతీయ అనిశ్చితి వంటి అంశాలు పసిడి ధరల్లో హెచ్చుతగ్గులకు కారణమవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు.ఈ రోజు వెండి ధర..దేశంలో వెండి ధర గురువారం స్వల్పంగా తగ్గాయి. ప్రస్తుతం.. 100 గ్రాముల వెండి ధర రూ. 9,090గా ఉంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి



**అనంతగిరి :డిసెంబర్ 5,:** అనంతగిరి మండల తహసీల్దార్ హిమబిందు ధాన్యం కొనుగోలు మరింత వేగవంతం చేయాలని మండల తహసీల్దార్ హిమబిందు కేంద్రాల నిర్వహకులకు సూచించారుఅనంతగిరి మండలం వాయిల సింగవరం గ్రామంలో అమీనా బాద్ ఐకేపీ ధాన్యం కొనుగోలు సభ్ సెంటర్ కేంద్రాన్ని గురువారం సందర్శిం చినారు.ఈ సంధర్భంగా కొనుగోలు కేంద్రానికి వచ్చే ధాన్యం వివరాలు నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు.కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా వెంటనే పూర్తి చేయాలని సృష్టంచేశారు.రైతులు తొందరపడి బయట అమ్ముకొని నష్టపోవద్దని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్నరకం ధాన్యం విక్రయించి ప్రభుత్వం ఇస్తున్న 500 రూపాయలు బోనస్ పొందాలని సూచించారు.ఈ సంధర్భంగా వాయిలసింగవరం గ్రామానికి ధాన్యం కొనుగోలు సభ్ సెంటర్ మంజూరు చేసినందుకు మండల తహసీల్దార్ హిమబిందు మరియు మండల మహిళా సమాఖ్య ఏపీయమ్ పాయిలిలక్ష్మికి వాయిలసింగవరం గ్రామ రైతులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల మాజీ ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు,
మహిళా సమాఖ్య సీసీ యేసు, ఏఈవో అన్వేష్, ఐకేపీ కొనుగోలు నిర్వాహకులు పండగ శైలజ, ఇరుగు భారతమ్మ గోపతి,కవిత, రైతులు కొల్లు సుబ్బారావు, గద్దె రామారావు,సిరాపురపు శ్రీకాంత్, తెలగపల్లి సత్యనారాయణ, రేపూరి కొండయ్య, బుర్రా మోహన్రావు, గడ్డం పుల్లయ్య,బుర్రా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం, 14000 ఆర్థిక సహాయం అందజేత



**గార్ల: డిసెంబర్ 5, :**మండల కేంద్రానికి చెందిన మహావీర్ మిల్లులో హమాలీ కార్మికుడు గా పని చేస్తున్న దొండ నంద మృతి చెందగా గురువారం మృతుడి కుటుంబానికి నాలుగు శాఖల హమాలీ కార్మికుల సహకారం 14 వేల రూపాయల ఆర్థిక సహాయం,50 కేజీల బియ్యాన్ని అందించారు.నిత్యం హమాలీ పని చేస్తూ మృతి చెందిన హమాలీ కార్మికుడి కుటుం బానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి, ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి లు ఉప్పరి మల్లయ్య,ఎ. వీరస్వామి, ప్రవీణ్ కుమార్, ఎస్ కె సర్వర్, ఇస్తారి, కోటయ్య, నాగరాజు, వీరన్న, సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, సిపియం మండల కార్యదర్శి అలవాల సత్యవతి తదితరులు ఉన్నారు.

## నిషేధిత గంజాయి స్వాధీనం.. ఒకరిపై కేసు నమోదు



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :డిసెంబర్ 05,** :కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ., డివి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు వాంకిడి మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ నిషేధిత గంజాయిని టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం.. వాంకిడి మండలం సవాతి గ్రామం లో గంజాయిని విక్రయిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు సవాతి గ్రామంలోని ఒక ఇంట్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గ్రామానికి చెందిన షిండే .శంరావు/ తండ్రి/ చిన్నూ, కులం,భారే, ఇంట్లో తనిఖీ చేపట్టగా అతని ఇంట్లో ప్రభుత్వ నిషేధిత డ్రై గంజాయి 1600 గ్రాములు (1.6 కేజీ) సుమారు విలువ 40,000/- లభ్యమయ్యాయి . సదరు నిందితుడు మహారాష్ట్ర నుండి గంజాయిని తెచ్చి వాంకిడి, ఆసిఫాబాద్, కరీంనగర్ లోని పరిసర గ్రామాల ప్రజలకు విక్రయిస్తున్నట్లు కనుగొన్నారు.గంజాయి నీ మరియు నిందితున్ని వాంకిడి పోలీసు స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలియజేశారు.
ఈ టాస్క్ లో పాల్గొన్న వారు టాస్క్ ఫోర్స్ సీఐ. రాణా ప్రతాప్, ఎస్ఐ. వెంకటేష్ పీసీ లు మధు, రమేష్, దేవేందర్, సంజీవ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ ఎన్.శ్రీధర్

**హైదరాబాద్,డిసెంబర్ 5 :** విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ ఎన్.శ్రీధర్‌ను ప్రభుత్వం నియమించింది. ఆయనకు పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీచేశారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆయన కొనసాగుతారని పేర్కొన్నారు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిగా ఉన్న బుర్రా వెంకటేశంను ప్రభుత్వం టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమించిన విషయం తెలిసిందే. దీంతో ఆయన వాలంటరీ రిటైర్‌మెంట్‌కు ప్రభుత్వం అనుమతించింది. ఈ నేపథ్యంలో వెంకటేశం స్థానంలో ఎన్.శ్రీధర్‌కు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. శ్రీధర్ 1997 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ఆయన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలు క్యాడర్లలో సేవలందించారు. మొదట రాజమండ్రి సబ్ కలెక్టర్‌గా, ఉట్నూరు ఐటీడీఏ పీఓగా, పోర్ట్స్ డైరెక్టర్‌గా కాకినాడలో పని చేశారు. అనంతరం అనంతపురం, కృష్ణ, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో కలెక్టర్‌గా పని చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయంలో స్పెషల్ సెక్రెటరీగా మూడేళ్ల మూడు నెలల పాటు పని చేశారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత నుంచి 2015 జనవరి ఒకటి నుంచి ఇప్పటి వరకు తెలంగాణలోని సింగరేణి కంపెనీ కాలరీస్ లిమిటెడ్ సీఎండీగా బాధ్యతలు నిర్వర్తించారు. గతేడాది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రీధర్ స్థానంలో బలరామ్‌ను సీఎండీగా నియమించిన విషయం తెలిసిందే.

## జార్ఖండ్ మంత్రివర్గ విస్తరణ

### 11మందికి చోటు... ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులు

**రాంచి, డిసెంబర్ 5:** జార్ఖండ్ 14వ ముఖ్యమంత్రిగా జేఎమ్ఎమ్ నేత హేమంత్ సోరేన్ గతవారం ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన తన మంత్రివర్గ విస్తరణ చేపట్టారు. ఇందులో భాగంగా 11 మందికి చోటు కల్పించారు. వారంతా మంత్రులుగా ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు. జేఎమ్ఎమ్ ఎమ్మెల్యేలు దీపక్ బిరువా, చమ్ర లిండా, రాందాస్ సోరెన్, హఫీజుల్ హసన్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాధా కృష్ణ కిషోర్, ఇర్ఫాన్ అన్సారీ, ఆర్జేడీ ఎమ్మెల్యే సంజయ్ ప్రసాద్ యాదవ్ తదితరులు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్‌గా జేఎమ్ఎమ్ ఎమ్మెల్యే స్టీఫెన్ మరాండీ ప్రమాణం చేశారు. రాంచీలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులచే గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయించారు.

# నేల తల్లిని విస్మరిస్తే ప్రమాదాలు తప్పవు

**రొట్టె సురేష్, న్యాయకళాశాల విద్యార్థి.**
**సమాచార హక్కు రక్షణ చట్టం-2005 నర్సంపేట నియోజకవర్గం ఉపాధ్యక్షులు**



**నర్సంపేట,5 డిసెంబర్** మనందరికీ స్వాతంత్ర్య దినోత్సవం, వాలెంటైన్స్ డే వంటివి తెలుసుగానీ.. ప్రపంచ నేల దినోత్సవం అనేది ఒకటుందని తెలియదు. ఎందుకంటే దీని గురించి అంతగా ప్రచారం జరగడం లేదు. కానీ ఇది చాలా ముఖ్యమైనది. మనం జీవించేందుకు నేల కావాలి. ఆహారం పండేందుకు నేల కావాలి. నేల లేనిదే మనం లేము. అలాంటి నేల తల్లికి మనం తగిన ప్రాధాన్యత ఇస్తున్నామా? మన నేల తల్లిని పట్టించుకుంటున్నామా అన్నది నేటి ప్రశ్న.అసలు భూమి(నేల)కాలుష్యం అంటే ఏమిటి? భూమి కాలుష్యం అనేది భూమి, నీరు మరియు గాలిలోకి హానికరమైన పదార్థాలను సరిగ్గా పారవేయడం లేదా ప్రమాదవశాత్తూ విడుదల చేయడం వల్ల భూమి యొక్క ఉపరితలం క్షీణించడం. ఇది వివిధ రూపాలను తీసుకోవచ్చు.మనుషులు నేల నుంచి అన్నీ రకాల వసతులు పొందుతున్నారు. కానీ మళ్లీ ఆ నేలను నాశనం చేస్తున్నారు. భూ కాలుష్యం, పురుగుమందులు, మైనింగ్ వంటి ఇలా ఎన్నో అంశాలు భూమాతను.విచ్ఛిన్నం( పనికిరాకుండా )చేస్తున్నాయి. మనం కూర్చున్న కొమ్మనే మనం నరుక్కోవడం అంటే ఇదే కదా. ఈ సమస్యల్ని ప్రస్తావించేందుకు ఉన్నదే ప్రపంచ నేల దినోత్సవం.భూగోళంపై నాలుగు వంతు లలో మూడొంతులు నీరే ఉంది. భూమి ఉన్నది ఒక వంతే. అదీకాక.ఈ విశ్వంలో మనం జీవించేందుకు ప్రస్తుతానికి ఉన్న ఒకే ఆప్షన్ భూమి. అంటే అది అమూల్యమైనది. దాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత. దీనిపై అవగాహన కలిగించేందుకే ఏటా డిసెంబర్ 5న ప్రపంచ నేల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.పంచభూతాల్లో ఒకటైన భూమి లేకపోతే.ఈ ప్రపంచమే లేనట్లు. సకల జీవరాశుల మనుగడకు జీవనాధారం భూమి కీలకం. కానీ వాతావరణ మార్పులు, భూతాపం, కాలుష్యం మన భూమినీ, (నేలనూ) రోజురోజుకి పనికిరాకుండా చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం డిసెంబర్ 5న నేల దినోత్సవం రోజున పాఠశాలలో విద్యార్థులకు దీనిపై అవగాహన కలిగిస్తున్నారు. నేలను కాపాడకపోతే.చెట్లు పెరగవనీ.పంటలు పండవనే విషయాన్ని గుర్తు చేస్తున్నారు.ప్రస్తుతం భూమి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రోజూ లక్షల టన్నుల చెత్త భూమిపై పేరుకుపోయి. ఆధునిక జీవన విధానంలో మానవులకు ప్లాస్టిక్ వాడకం ఎక్కువైపోయింది.భూమికి హానికరంగా మారింది. డ్రైనేజీ, మురుగు నీరంతా సముద్రాల్లో కలుస్తూ. వాటిని కాలుష్యం చేస్తున్నాయి. అంతటా ఇదే పరిస్థితి. దీని వల్లన నేలలో సహజసారం దెబ్బతింటోంది. పంటల దిగుబడి బాగా తగ్గింది. దిగుబడిని పెంచేందుకు ఎరువుల వాడకం విపరీతంగా పెరిగింది. దీని వల్ల భూమి సారహీనం అవుతోంది.భారీ లోహాలు, పురుగుమందులు, ప్లాస్టిక్, చెత్తాచెదారం మరియు ఫార్మాస్యూటికల్స్ వంటి వివిధ వ్యర్థ పదార్థాలు మరియు కాలుష్య కారకాలు మన మట్టిలోకి చేరడం వలన, అవి దాని సహజ కూర్పును మారుస్తాయి మరియు క్షీణిస్తాయి. కాలక్రమేణా, కొన్ని కాలుష్య కారకాలు రసాయన రూపాంతరం చెందుతాయి, ఫ్యూమరిక్ మరియు థాలిక్ ఆమ్లాల వంటి ద్వితీయ కాలుష్య కారకాలను సృష్టిస్తాయి.వ్యర్థాల క్రింద నేల నిర్మాణాల పారగమ్యత భూమి కాలుష్యం ప్రమాదాన్ని పెంచుతుంది లేదా తగ్గిస్తుంది. నేల యొక్క పారగమ్యత ఎక్కువ, భూమి కాలుష్యం సంభవించే అవకాశం ఉంటుంది. ఇంతలో, తుఫానులు మరియు వరదలు వంటి తీవ్రమైన వాతావరణ సంఘటనలు కొన్ని కాలుష్య కారకాలను చెదరగొట్టడం లేదా కేంద్రీకరించడం వలన భూమి కాలుష్యం యొక్క ప్రభావాలను మరింత తీవ్రతరం చేస్తాయి. ఇలాంటి రోజు వచ్చినప్పుడు మనం విచారం వ్యక్తం చేసి.మర్నాడు మళ్లీ మామూలే. రోజువారీ పనుల్లో పడి మనం భూమిని కాపాడాలనే అంశాన్ని మర్చిపోతునాము.అందుకే పరిస్థితులు మారడం లేదు. ప్రతి ఒక్కరం ఎంతో కొంత ప్రయత్నించడం ద్వారా భూమికి జరిగే నష్టాన్ని కొంతైనా తగ్గించవచ్చంటున్నారు భూగర్భ శాస్త్రవేత్తలు. సంప్రదాయపద్ధతుల్లో పంటలు పండించాలని కోరుతున్నారు. నీటి వృథాను తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. అడవుల పెంపకం ద్వారా భూసారం పెరుగుతుందని చెబుతున్నారు.భూమి కాలుష్యం మన గ్రహం మరియు దాని నివాసుల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. భూమి యొక్క నిర్వాహకులుగా, భూమి కాలుష్యం వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడం మరియు సరిదిద్దడం మన బాధ్యత. చారిత్రాత్మకంగా, ఈ సమస్యకు దోహదపడే అనేక అభ్యాసాలు అజ్ఞానం లేదా నిబంధనల లేకపోవడం వల్ల భూమి కాలుష్యం – లేదా బయటి కలుషితాల వల్ల మన నేల క్షీణించడం – ఎక్కువగా నిలకడలేని వ్యవసాయ పద్ధతులు, వ్యర్థాలను సరికాని పారవేయడం (ప్రమాదకరమైన మరియు ప్రమాదకరం కానివి), మైనింగ్ (తరచుగా "ఖనిజ వెలికితీత" అని పిలుస్తారు), భాగంగా బ్లాస్టింగ్ చేయడం తో భూమి క్షీణిస్తుంది ,అక్రమ డంపింగ్ మరియు చెత్తను వేయడం.
పెద్ద ఎత్తున భూ కాలుష్య నివారణకు విధానం మరియు నియంత్రణలో మార్పులు అవసరం అయితే, భూమి కాలుష్యాన్ని నిరోధి ,ంచడంలో వ్యక్తులు తమ దైనందిన జీవితంలో తీసుకోగల చర్యలు ఉన్నాయి.ఇప్పటికైనా మానవ మనుగడ సజావుగా సాగాలంటే ,నేలను కాపాడాలంటే మానవులు ప్లాస్టిక్ వాడకం తగ్గించి, మైనింగ్ తవ్వకాలను పరిమితికి మించి చేయకుండా కర్మగరాలనుండి నుంచి వచ్చే
ఆ టువంటి విషపు, కలుషితపు నీటిని సముద్రాలలోకి పంపించకుండా, ప్రతి ఒక్కరు తమదైన బాధ్యతగా భూల్లి కాపాడుకోవాలని శాస్త్రవేత్తలు నేటికీ చెప్తూనే ఉన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**గీసుగొండ ఏఎస్ఐ గౌస్**



**గీసుగొండ:5 డిసెంబర్ :**వరంగల్ జిల్లా,గీసుగొండ మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య భవనంలో గురువారం శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగ గీసుగొండ యూనియన్ బ్యాంక్ ఆర్.డి.ఓ. రమ్య మరియు లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి మాట్లాడుతూ:అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన పథకాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.అనంతరం గీసుగొండ పోలీస్ స్టేషన్ ఎ.ఎస్.ఐ. గౌస్, సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి మాట్లాడుతూ: సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు డబ్బు సంపాదిం చుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ ఖాన్, సి.ఎ.లు ప్రేమలత, భవాని, చైతన్య, నిర్మల, అపర్ణ, మాదవి, మోహన్ రెడ్డి, హరిచందర్, కమలాకర్, చెన్నయ్య, సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, సాంబరాజు, రాజేందర్ పాల్గొన్నారు.

## సంచలనం రేపుతోన్న

# హరీష్ ఫోన్ ట్యాపింగ్ కేసు



హరీష్ రావుపై ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపుతోంది. ఈ కేసులో మాజీ మంత్రి హరీష్ రావుపై కేసు నమోదైంది. సిద్దిపేట కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేస్గు ÷ల్ చేశారు. హరీష్‌తోపాటు ట్యాపింగ్ కేసులో నిందితుడైన రాధాకిషన్ రావుపై 120 బీ, 386, 409, ఐటీ యాక్ట్ కింద కేసులు పెట్టారు. పక్కా ఆధారాలతో అన్నీ జనం ముందు ఉంచింది. ఇప్పుడు కేసు ఆ దిశగానే ముందుకు వెళ్తున్నట్టు కనిపిస్తోంది. గత నెల 18న సిద్దిపేట కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో హరీష్ రావు పాత్రపై వివరాలు పోలీసులకు అందించారు. గతంలో ఓసారి డీజీపీకి, జూబ్లీహిల్స్ ఏసీపీని కలిసి ఈయన ఫిర్యాదు చేశారు. దానికి సంబంధించి తర్వాత వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా తన ఫోన్‌ను హరీష్ రావు ట్యాప్ చేసినట్టు పేర్కొన్నారు చక్రధర్ గౌడ్. ఆయన ఇచ్చిన ఆధారాలను స్వీకరించిన పోలీసులు విచారణ మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే హరీష్‌పై పంజాగుట్ట పీఎస్‌లో కేస్గు ÷ల్ అయింది. తనపై అక్రమ కేసులు పెట్టి వేధించారని చక్రధర్ గౌడ్ కీలక విషయాలను పోలీసులకు వివరించినట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సిద్దిపేటలో వార్ రూం ఏర్పాటు చేశారు ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు, భుజంగరావు. తర్వాత తన ఫోన్ ట్యాప్ చేశారని అంటున్నారు చక్రధర్ గౌడ్. హరీష్ రావు దగ్గరుండి ఇదంతా చేయించారని ఆరోపించారు. ఆయనకు రాజకీయంగా అడ్డు వస్తున్నానని కక్షగట్టి ఇలా చేశారని, ఆయన్ను జైల్లో వేయాలని కోరారు. 2023 నుండి ఇప్పటిదాకా ఫోన్ ట్యాపింగ్ పైన కొట్లాడుతున్నానని, గతంలో డీజీపీకి వినతిపత్రం ఇచ్చానని చెప్పారు. న్యాయం జరగకపోవడంతో కోర్టుకు వెళ్లానన్నారు. తన ఇంట్లో 20 ఫోన్లు ట్యాప్ అయ్యాయని, రాధాకిషన్ రావు చంపుతా అని బెదిరించాడని తెలిపారు. తన మీద అత్యాచారం కేసు, ఉద్యోగాల మోసం కేసులు పెట్టించి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని వాపోయారు. హరీష్ రావు ఎన్నో కుటుంబాలను, వ్యాపారస్తులను లొంగదీసుకున్నారని, తన మీద 6 కేసులు పెట్టించారని ఆరోపించారు చక్రధర్ గౌడ్. అనేక ఇబ్బందులు పెట్టి బీఆర్ఎస్ పార్టీలోకి రమ్మని ఒత్తిడి చేశారని అన్నారు. హరీష్ రావుతో తనకు ప్రాణహాని ఉందని డీజీపీకి విన్నవించుకున్నానని, ఆయనే ఫోన్ ట్యాపింగ్ సూత్రధారి అని చెప్పారు. హయాంలో అప్పటి ప్రతిపక్ష నాయకుల ఫోన్లను విచ్చలవిడిగా ట్యాప్ చేశారని,కేటీఆర్, హరీష్ రావు సూచనల మేరకు ఫోన్ ట్యాపింగ్ జరిగిందనేది కాంగ్రెస్ నేతల వాదన. అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, కుటుంబ సభ్యుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని, నిఘా వ్యవస్థ, పోలీస్ వ్యవస్థను ఎలా తప్పుదారిన వాడుకున్నారో ఇదే నిదర్శనమని విమర్శించారు. వ్యక్తిగత అవసరాల కోసం ప్రభుత్వ వ్యవస్థను ఉపయోగించడమే కాకుండా ప్రత్యేక పరికరాలు తెప్పించి ట్యాపింగ్‌కు పాల్పడ్డారని పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ఇప్పుడు తాజాగా హరీష్ రావుపై కేసు నమోదు కావడంతో ఏం జరుగుతుందో అనే ఉత్కంఠ నెలకొంది. కానీ, ఆయన మాత్రం ఇది అక్రమ కేసుగా కొట్టిపారేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలను ప్రోత్సహిస్తూ ఆయనే ఓ ఫ్యాక్షనిస్టులా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఎవరేమన్నా చట్టం తన పని తాను చేసుకుపోతుంది.

# రాష్ట్ర సమాచార కమిషన్ ను ఏర్పాటు చేయాలి

## సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సభ్యులు



**ఆదిలాబాద్ : 05,** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 సొసైటీ జిల్లా ప్రచార కార్యదర్శి తాళ్ల రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ను త్వరగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో రాష్ట్ర సమాచార కమిషన్ పదవి కాలం ముగిసిందని, అప్పటి నుండి సమాచార కమిషన్ ఏర్పాటు చేయక పోవడం తో సమాచారం కోసం దరకాస్తు చేసుకున్న వేలాది దరకాస్తులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. సమాచార కమిషన్ లేకపోవడంతో ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పిలెట్ అధికారులు సమాచారం అందించడంలో నిర్లక్షం వహిస్తున్నారని అన్నారు. ప్రజలు కోరే సమాచారం సకాలంలో అందకపోవడం వల్లన చట్టం పైన ప్రజలకు విశ్వాసం పోయే అవకాశం ఉందని అన్నారు. సమాచార హక్కు చట్టం పకడ్బందీగా, పారదర్శకంగా అమలు కావడం కొరకు గతంలో రాష్ట్ర హైకోర్ట్ సూచించిన విధంగా రాష్ట్ర సమాచార కమిషన్ త్వరగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ జైనథ్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి పోచన్న, సభ్యులు ప్రభాకర్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# తడ్కల్ ముడవ అంగన్వాడీ సెంటర్లో శ్యామ్ మ్యామ్,పిల్లల పషణ,పెంపకంను సంరక్షకులకు వివరించిన అంగన్వాడీ టీచర్ ప్రేమల



**సంగారెడ్డి,కంగ్టి, డిసెంబర్ 05 :** సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలోని మూడవ అంగన్వాడి సెంటర్లో గురువారం శ్యామ్ మ్యామ్,పిల్లల పోషణ పెంపకం,పిల్లలకి అందించాల్సిన పౌష్టిక ఆహారని చిన్నారుల సంరక్షకులకు అంగన్వాడి టీచర్ ప్రేమల వివరించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ తమ పిల్లలకు నిత్యం తూచా తప్పకుండా స్నానం పోసి తయా రుచేసి అంగన్వాడి సెంటర్ కు పంపించాలని అన్నారు. సెంటర్కు పంపించడం వల్ల ప్రభుత్వం అందిస్తున్న పోషక పదార్థాలను వండి పెట్టడంతో పాటు, ఉడికించిన గుడ్లను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. బరువు తక్కువ పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పోషక పదార్థాలను గుడ్లను తినిపించినట్లయితే బరువు తక్కువ పిల్లలు బరువుతో పాటు,శరీర దృఢత్వం,ఏర్పడి ఆరోగ్యకరంగా ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయమ్మ లలిత, చిన్నారుల సంరక్షకులు పాల్గొన్నారు.

# ఏపీలో దివ్యాంగులకు ఉచితంగా త్రిచక్ర వాహనాలు



**ఆంధ్ర ప్రదేశ్ : డిసెంబర్ 5, :** ఏపీలో కూటమి ప్రభుత్వం త్వరలో దివ్యాంగులకు తీపి కబురు అందించనుంది. వారికి 100శాతం రాయితీతో త్రిచక్ర వాహనాలు (రెట్రోఫిటెడ్ మోటారు వాహనాలు) అందించాలని నిర్ణయించింది. 2024-25 ఏడాదికి ప్రతీ నియోజక వర్గానికి 10 మంది చొప్పున 1,750 మంది దివ్యాంగులకు త్రిచక్ర వాహనాలు అందించనున్నారు ఒక్కో వాహనం ఖరీదు రూ.లక్ష వరకు ఉంటుందని అధికారులు అంచనావేస్తున్నారు. మొత్తం వాహనాల పంపిణీకి రూ.17.50కోట్ల వ్యయం అవుతుందని ప్రాథమికంగా నిర్ధారించారు.

# సిపిఎం,గిరిజన సంఘం ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



**గార్ల :డిసెంబర్ 5 :** గార్ల మండలం, శేరిపురం - మర్రిగూడెం కి చెందిన దారావత్ మత్తి ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పటల్ లో చికిత్స పొందడం తో టీచర్స్ ఎం ఎల్ సి అలుగుబెల్లి నర్సిరెడ్డి ద్వారా వచ్చిన రూ.45,000/- ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్ ) మహ-బాద్ జిల్లా కార్యదర్శి భూక్యా హరి, సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యావతి, రెడ్ స్టార్ బ్లడ్ డోనార్స్ క్లబ్ కన్వెర్ట్ సీఐటీయూ ఖమ్మం జిల్లా నాయకులు చింత కొండల్ రావు చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు భూక్యా ఫుల్ సింగ్,బొడియ,శ్రీను బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సరం గడిచింది అరెస్టులు తప్ప అభివృద్ధి లేదు.

## బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఆరిబండి సురేష్ బాబు.



**నేరేడుచర్ల : డిసెంబర్ 5, :**మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీశ్వర్ రెడ్డి మరియు ఎమ్మెల్యే పాడి కౌ శిక్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్న నేరేడుచర్ల మండల మరియు పట్టణ పార్టీ నాయకులు. ఇది ప్రజా పాల నా లేక రాక్షస పాలననా, ప్రభుత్వ వైఫ ల్యాలను ప్రశ్నిస్తే కేసులు పెట్టీ జైల్లో వేస్తారా, కాసుకో రేవంత్ నీపిట్ట బెదిరింపులకు - ఉడత ఊపులకు మేము బయపడం. సమ్మక్క సారక్క మీద ఒట్టు వేసి భూకంపం వచ్చిన ఏది ఆగదు అన్నావు. సంవత్సరం గడిచింది అందుకొరకే భూకంపం వచ్చింది. అయినా నీకు సిగ్గు రాకపోయే.ఎక్కడికి వెళ్ళినా దేవుళ్ళ మీద ఒట్టు వేసినవు అందుకొరకే నీవు గద్దె దిగే టైం దగ్గర పడుతుంది. ఇకనైనా అభివృద్ధి చేసుకో లేదా అల్ప బుద్ధి మరియు అరెస్టులు చేయడం మానుకో.ఇక్కడ ఉన్నది కెసిఆర్ సైన్యం ఉద్యమం నుండే ప్రాణాలను సైతం లెక్కచేయని వాళ్ళం.

ఎన్ని కేసులు పెడతావో, ఎంత మందిని అరెస్టు చేస్తావో చేసుకో ,ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు మా బిఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మరియు పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 9 ఉట్నూర్ ఆదివాసీల పోరాట దినోత్సవం ను జయప్రదం చేయండి

స్థలం..రగల్ జెండా ఇంద్రవెల్లి,జిల్లా అదిలాబాద్

**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :డిసెంబర్ 05 :**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ లో 2024 డిసెంబర్ 9 న రగల్ జెండా ఇంద్రవెల్లి లో కలదు. కావున ఆదివాసి ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు ఆహ్వానం పలుకుతూ

ఈసందర్భంగా గోడం గణేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదివాసి చట్టాలు హక్కులు జీవోలు అన్నీ కూడా కాలరాస్తూ ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలపై ఆదివాసులపై చేస్తున్న దాడులను తిప్పికొడుతూ ఆదివాసీల అస్తిత్వాన్ని కాపాడుకునే సందర్భంగా డిసెంబర్ 9,న ఇంద్రవెల్లిలోని రగల్ జెండా యందు ఆదివాసీల పోరాట దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుంది.కావున ఈ యొక్క పోరాట దినోత్సవానికి ఆదివాసి ప్రజలు పటేల్ దేవరి మహాజన్ గట్టియల్ మరియు ప్రజాస్వామ్యవాదులు మేధావులు, బుద్ధ జీవులు, ఉద్యోగ - ఉపాధ్యాయ వర్గాలు,కార్మిక, కర్షక, విద్యార్థి,మహిళ, యువజనులు పెద్ద ఎత్తున పాల్గొని పోరాట దినోత్సవాన్ని విజయవంతం చేయగలరని ప్రకటనలో పేర్కొన్నారు.డిమాండ్స్ 1, చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా



నుండి తొలగించాలి2, గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 11, కులాలను ఎస్టీ జాబితాలో కలుపుతు తేదీ,2023 ఫిబ్రవరీ 9, శుక్రవారం రోజున చేసిన అసెంబ్లీ తీర్మానాన్ని రద్దు చేయాలి ,3, ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో 100,%, విద్య ఉద్యోగ వైద్య ఉపాధి అవకాశాలు ఆదివాసులకే కల్పించాలి, 4, ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక సంస్థల ఎన్నికలల 100,% రిజర్వేషన్స్ ఆదివాసీలకే కేటాయించాలి ,5, ఆదివాసులు సాగు చేసుకుంటున్నా పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి ,6, జై నూర్ సంఘటనతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి ,7, మెస్రం నీలాబాయికి నీలాబాయి కుటుంబానికి ప్రభుత్వమే ఆదుకోవాలి, 8, ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ వేసి ఆదివాసి యువతీ యువకుల చేతనే ఉద్యోగ నియమకాలు చేపట్టాలి, 9, 1/59,1/70, పిసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి,10, జిల్లా, మండల కేంద్రాల్లో ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ఆదివాసీలకు ఇంటి స్థలాలకు పట్టాలు మంజూరు చేసి నీరు కరెంటు విద్య వైద్య సౌకర్యాలు కల్పించాలి ,11, ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ రైతు భరోసా అమలు చేయాలి, 12, ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో జి ఓ నంబర్ 317ను రద్దు చేయాలి,

ఈ కార్యక్రమంలో గోడం గణేష్ తుడుం దెబ్బ రాష్ట్ర కోకన్వీనర్ మెస్రం దుర్గు పటేల్ జిల్లా మేడిపుర్కా బాపురావు రాష్ట్ర నాయకులుపెందుర్ దాది రావు జిల్లా అధ్యక్షులు వెట్టి మనోజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెందూర్ పుష్ప రాణి ఆదివాసి మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్నాక్ బరిక్ రావు జిల్లా కోశాధికారి సలాం.వరుణ్ ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సలాం దేవురావు ఉట్నూర్ సార్ మేడి గేడం భారత్ జిల్లా ప్రచార కార్యదర్శి కట్లె పృథ్వీ రాజ్ యువజన సంఘం జిల్లా నాయకులుపేందూర్ మూర్తి ఉట్నూర్ అధ్యక్షులు పుర్క చిత్రు ఇంద్రవెల్లి మండల అధ్యక్షుడు సిడం సోనేరావుఆదివాసి నాయకులు తొడసం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజా పాలన కాదు

## ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన



**దమ్మపేట : డిసెంబర్ 5, :**తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు అరెస్టును, అశ్వారావుపేట నియోజకవర్గ, బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే, మెచ్చా నాగేశ ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మార్గపు పాలన నడుస్తుందని, తెలంగాణ ఈరోజు అక్రమ అరెస్టులకు అడ్డగా మారిం దని,ప్రశించిన ప్రతి ఒక్కరిపై కేసులు పెట్టీ అణిచివేతకు గురి చేస్తున్నారని,దుర్మార్గమైన రీతిలో ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని,రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఎడది పూర్తయినా హామీల అమలులో పూర్తిగా విఫలమైన విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని,అతి తక్కువ సమయంలోనే పెద్ద ఎత్తున వేతిరేకతను ముటకట్టుకున్న ఏకైక ప్రభుత్వ కాంగ్రెస్ ప్రభుత్వమని,నెంబర్ వన్ గా ఉన్న రాష్ట్రాన్ని సర్వ నాశనం చేస్తున్నారని, ఇదేంటని ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీ వారిపై కేసులు పెడుతున్నారని, ప్రతి చోట ప్రజలు తిరగబడుతుంటే ఏం చెయ్యాలో అర్థం కాక, అణచివేయాలని ఇలాంటి దిక్కుమాలిన చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతున్నారని అన్నారు. అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, మెచ్చా. నాగేశ్వరరావు.

# కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న మాజీ ఎంపీ సోయం బాపూరావు



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : డిసెంబర్ 05. :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ బిజెపి ఎంపీ సోయం బాపూరావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. 2019 ఎలక్షన్ లో బిజెపి ఎంపీ అభ్యర్థిగా గెలుపొందిన సోయంబాబు రావు 2024లో బిజెపి టికెట్ రాకపోవడంతో, గేడం నాగేష్ కు టికెట్ ఇవ్వగా గెలుపొందారు. దీంతో సోయం బాపురావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. 2019 ఆసిఫాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆత్రం సక్కు అప్పటి అధికార పక్షమైన బిఆర్ఎస్ పార్టీలో చేరారు. 2024లో బి ఆర్ ఎస్ టికెట్ ఇవ్వకపోవడంతో, కోవలక్ష్మికి టికెట్ ఇవ్వగా ఆమె గెలుపొందారు. టికెట్ రాకపోవడంతో ఆత్రం సక్కు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

## మద్నూర్ ఎస్సై విజయ్ కొండ



**మద్నూర్: డిసెంబర్ 5,**కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల్ ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలని ఆటో డ్రైవర్ల అందరికీ మద్నూర్ పోలీస్ స్టేషన్ పిలిపించి అవగాహన కల్పించడం జరిగింది. ఆటోలకు సంబంధించిన అన్ని పేపర్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తో పాటు డ్రెస్ కోడ్ పాటించాలని ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించుకోకూడదని పలు విషయాలపై వాళ్లకు గురువారం రోజున తెలియజేయడం జరిగింది. మద్నూర్ బస్టాండ్ లో నిలిపే ఆటోలు ఇబ్బడి ముబ్బడిగా నిల్పకుండా రోడ్డుపై నిలబకుండా వరుస క్రమంలో క్యూ లైన్ లో నిలబెట్టుకోవాలని డ్రైవర్లకు సూచించడం జరిగింది. మద్యం తాగి ఆటోలు నడిపితే కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించడం జరిగింది. పలు విషయాలపై డ్రైవర్లకు అవగాహన కల్పించడం జరిగింది....

# ఓదెల మండలం ఉద్యమకారుల సమావేశం



**ఓదెల : డిసెంబర్ 5 :**ఓదెల మండలం పొట్కపల్లి గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాట్లు చేసి అనంతరం మాట్లాడుతూ పెద్దపల్లి గడ్డమీద తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకటికి నాలుగు సార్లు ఉద్యమకారుల పోరాట ఫలితంగా అమరుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదని చెప్పడం ఉద్యమకారుల అదృష్టంగా భావిస్తున్నాము. త్వరలో ఉద్యమకారుల ఆశయాలు నెరవేరుస్తానని భావిస్తున్నాం. ఉద్యమకారులకు 250 గజాల స్థలం,పెన్షన్ చేస్తారని భావిస్తున్నాం. మన ఆశయాలు నెరవేరుస్తారని మన పెద్దపల్లి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, వాళ్ల నాయకత్వంలో ఉద్యమకారుల ఆశాభావం వ్యక్తం చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్, పలకల నరసింహారెడ్డి,ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, వంగ రవీందర్,మేకల శ్రీనివాస్, మాచర్ల రవీందర్ గౌడ్,జూన్ తులా రవీందర్ రెడ్డి,పలకల కరుణాకర్ రెడ్డి, పిట్టల తిరుపతి,ఉడత రాజయ్య, అరెల్లి కుమార్,మర్ధారి బాలయ్య యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా గెలుపొందిన పుల్ల శ్రీకాంత్ వైస్ ప్రెసిడెంట్ గా -చిప్ప అంజన్న



**సిర్పూర్ (టీ ):డిసెంబర్ 5,** :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగ కాంగ్రెస్ ప్రభుత్వం యువజన కాంగ్రెస్ ఎన్నికలను నిర్వహించడం జరిగింది ఈ ఎన్నికల ఫలితాలలో సిర్పూర్ (టీ ) నియోజకవర్గం నుండి పుల్ల శ్రీకాంత్ ప్రెసిడెంట్ గా, చిప్ప అంజన్న వైస్ ప్రెసిడెంట్ నియామకం అయ్యారు.గెలిపించిన వారికి ధన్యవాదములు తెలిపారు.

# అక్రమంగా మహారాష్ట్రకుబోలోరో వ్యాన్లో తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు

## సిర్పూర్ ఎస్సై కమలాకర్



**సిర్పూర్ :డిసెంబర్ 05,:**కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ. .డీ.వీ. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, కాగజ్నగర్ డిఎస్పీ రామానుజం మరియు కౌటాల సిఐ ముత్యం రమేష్ఆదేశానుసారం..ఈ రోజు తెల్లవారుజామున సిర్పూర్ (టి) పోలీసు స్టేషను పరిధిలోని హుడికిలి చెక్ పోస్ట్ వద్ద సిర్పూర్(టి) నుండి మహారాష్ట్ర వైపు బొలెరో వ్యాన్ లో సుమారు 30 క్వింటాళ్ళ రేషన్ బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నాము. ఈ రేషన్ బియ్యం విలువ సుమారు 1 లక్ష 8 వేలు ఉంటుంది. హుడికిలి గ్రామానికి చెందిన కిర్మిరే తరుణ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము.

# సవంత్సరీక కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొనేరు కొనప్ప



**బెజ్జూర్: డిసెంబర్ 05,** బెజ్జూర్ మండలం సలుగుపల్లి గ్రామానికి చెందిన కొడుప విశ్వేశ్వర్ తండ్రి గత ఏడాది మాసికంగ పరమ పదించారు. ఇట్టి విషయంపై వారి కుటుంబ సభ్యులు సంవత్సరీకం కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిర్పూర్ నియోజక వర్గ తాజా మాజి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిడెం సాకారం, బెజ్జూర్ మండల మాజీ కో-ఆప్షన్ సభ్యులు బషారత్ ఖాన్, డొకె వెంకన్న, కొండ్ర రవి గౌడ్, అజీమ్ ఖాన్, గోమాస నారాయణ, కోనేరు అభిమానులతోపాటు తదితరులు పాల్గొని, వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మట్టితోనే మనిషి మనుగడ



**మంచిర్యాల :-**మనందరికీ స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం తెలుసుగానీ ప్రపంచ నేల, మట్టి దినోత్సవం అనేది ఒకటి ఉందని తెలియదు. ఎందుకంటే దీని గురించి అంతగా ప్రచారం జరగట్లేదు. కానీ ఇది చాలా ముఖ్యమైనది. మనం జీవించేందుకు నేల కావాలి, ఆహారంపండించేందుకు నేల కావాలి, నేల లేనిదే మనము లేము.ఉద్దేశ్యంఆహార భద్రత, ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థలు, మానవ శ్రేయస్సు కోసం నేల నాణ్యత పై అవగాహన కల్పించడం ప్రపంచ నేల, మట్టి దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం.
చరిత్రజి2002లో ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ సాయిల్ సెన్సెస్ ప్రపంచ నేల, మట్టి దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 5న జరుపుకోవాలని సిఫారసు చేసింది. 2012లో థాయిలాండ్ దేశం నాయకత్వంలో, గ్లోబల్ పార్టనర్షిప్ చట్రంలో ప్రపంచ అవగాహన పెంచే వేదికగా అధికారికంగా నేల, మట్టి దినోత్సవం ఏర్పాటు చేయడానికి ఎఫ్ఏఓ మద్దతునిచ్చింది.
ఎఫ్ఏఓ సమావేశం 2013 జూన్ లో ప్రపంచ నేల దినోత్సవం ఏకగ్రీవంగా ఆమోదించింది, 68వ యు యెన్ సర్వసభ్య సమావేశంలో అధికారికంగా ఈ దినోత్సవాన్ని ప్రకటించాలని అభ్యర్థించింది. 2013 డిసెంబర్ లో 68వ సర్వసభ్య సమావేశంలో యు ఎన్ జనరల్ అసెంబ్లీ డిసెంబర్ 5ను ప్రపంచ నేల దినంగా ప్రకటించింది. మొదటి ప్రపంచ నేల, మట్టి దినోత్సవాన్ని 2014 డిసెంబర్ 5న జరుపుకున్నారు.
నేల కాలుష్యంనేడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న కాలుష్యాలలో నేల కాలుష్యం కూడా ఒకటి. భూ ఉపరితలాన్ని 71 శాతం ఆవరించి ఉంది. కేవలం 29 శాతం మాత్రమే నేల ఆవరించి ఉంది. మనం తినే ఆహారంలో 95శాతం మట్టి నుండి వస్తుంది. .ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయానికి అవసరమైన నీటిలో 90 శాతం నీటికి మట్టే ఆధారం.71 శాతం పేదలు మట్టి నిస్సారం అవడం వల్ల ప్రత్యక్షంగా ప్రభావితం అవుతున్నారు. 52 శాతం వ్యవసాయ భూములు ఇప్పటికే నిస్సారమయ్యాయి. మట్టి నిస్సారం అవడం వల్ల, భూమి మీద వృక్ష సంపద, ఉత్పాదకత 20 శాతం తగ్గిపోయింది..నేల క్షీణత ప్రపంచవ్యాప్తంగా 320 కోట్ల మంది ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. వరదలు భారీ వర్షాలు నేలకోతకు కారణం అవుతున్నాయి. సారవంతమైన నేల పైపొర కొట్టుకుపోవడాన్ని మృత్తిక క్రమక్షయం అంటారు..అలాగే నీరు ఎక్కువ కాలం పాటు ఒకే చోట నిల్వ ఉండడం వల్ల నేల ఉప్పురికి సారాన్ని పోగొట్టుకుంది.
పరిశ్రమలు రసాయన వ్యర్థాలను, నేలపై విచక్షణ రహితంగా పోరాటం వల్ల, వ్యవసాయ రంగంలో పురుగుల మందులను ఎక్కువగా ఉపయోగించడం వల్ల నేల విషతుల్యం అవుతుంది. దీనివల్ల నేల సారం దెబ్బతింటుంది.నివారణ చర్యలు
మనిషి నడిచేది మట్టి పైనే. నిలిచేది మట్టిపైనే, మనిషి పోయాక ఆయన మీద కప్పేది మట్టే. మనిషి పుట్టినప్పటి నుండి.. చనిపోయేంతవరకు మట్టితో మనిషిది విడదీయరానిబంధం ..అలాంటి మట్టిని కాపాడుకోవడం మనందరి బాధ్యత. నేల పరిరక్షణ పద్ధతుల ద్వారా నేల కోతను తగ్గించవచ్చు. నేల నిర్మాణాన్ని మెరుగుపరచవచ్చు. తద్వారా స్థిరమైన వ్యవసాయ పద్ధతులను పెంపొందించడం, సహజ ఆవాసాలను సంరక్షించడం చేయవచ్చు, నీటి వనరుల నిర్వహణ ద్వారా అధిక నాణ్యత గల నీటిని సమర్థవంతంగా ఉపయోగించడం అడవుల పెంపకం, సుస్థిర వ్యవసాయ పద్ధతులు, పర్యావరణ బాధ్యతను ప్రోత్సహించడం నేల ఆరోగ్యం, ఉత్పాదకతకు సంబంధించి అనేక సమస్యలను పరిష్కరించడానికి గ్రామాల్లో వర్క్ షాప్ లు, శిబిరాలు, ఇతర కార్యక్రమాలను ఏర్పాటు చేయడం ద్వారా నేల తల్లిని కాపాడుకోవచ్చు.(డిసెంబర్ 5,ప్రపంచ నేల, మట్టి దినోత్సవం సందర్భంగా)లీగల్ కన్సల్టెంట్ అండ్ అడ్వకేట్, సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షులు రాజలింగు మోతే 9676761221

## ప్రభుత్వ విద్యాలయాల్లో చదివే ప్రతి విద్యార్థికి రాయడం, చదవడం రావాలని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు





**నిర్మల్:** జిల్లా కేంద్రంలో గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆయన ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాల పెరుగుదలకు చేపట్టవ లసిన చర్యలపై అధికారులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి చదవడం రాయడం వచ్చేలా నాణ్యమైన విద్యను అందించాలన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందన్నారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించేందుకు వీలుగా పాఠశాలల్లో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించాలన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యచరణలు రూపొందించి చదువులో వెనుక బడిన విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. మెరుగైన విద్యతో పాటు, నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు తీసుకోవలసిన చర్యలపై ఉపాధ్యాయుల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కేజీబీవీలు, సంక్షేమ వసతి గృహాలు, ఇతర ప్రభుత్వ పాఠశాలలను మండల ప్రత్యేక అధికారులు ప్రతి మంగళ, శుక్రవారాల్లో తనిఖీ చేస్తూ విద్య, భోజనం, కల్పిస్తున్న వసతులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని వసతిగృహాల ప్రత్యేక అధికారులు, ప్రిన్సిపాల్ లు, విద్య శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు పలు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, జిల్లా విద్యాధికారి పి. రామారావు, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు అంబాజీ, రాజేశ్వర్ గౌడ్, మోహన్ సింగ్, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పత్రాలు అందజేత



**మందమర్రి:-**సింగరేణి ఏరియాలోని కేకే 5 గనిలో విధులు నిర్వహిస్తున్న పలువురు కార్మికులకు వివిధ డిసిగ్నేషన్ నకు సంబంధించిన పత్రాలను అందజేశారు. గురువారం గనిపై నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గని మేనేజర్ ప్రవీణ్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ లు హాజరై, కార్మికులకు పదోన్నతి పత్రాలు అందజేశారు. అనంతరం శైలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ, ఒకప్పుడు పదోన్నతుల కోసం ఎన్నో సంవత్సరాలు ఎదురు చూసేవారని, కానీ ప్రస్తుతం ఖాళీలు ఉన్న వెంటనే పదోన్నతులు ఇవ్వాలని గుర్తింపు సంఘంగా కోరడమైనదని తెలిపారు. దానికి అనుగుణంగానే నేడు కార్మికులకు పదోన్నతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్మికులందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంత కుముందు జనరల్ మజ్దూర్ లుగా ఉంటే, అన్ని పనులు చేయాల్సి వచ్చేదని, ఇకముందు ఏ పదోన్నతి వచ్చిందో, ఆ పనులనే చేయాల్సి ఉంటుందని తెలిపారు. రానున్న రోజుల్లో యాక్టింగ్ చేసిన వాళ్లందరికీ పదోన్నతి ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా కేకే 5 గనిలో ఎస్డిఎల్ యంత్రాలపై యాక్టింగ్ చేస్తున్న ఉద్యోగులకు ఖాళీలతో సంబంధం లేకుండా పదోన్నతులు ఇవ్వాలని ఏరియా జీఎం తో మాట్లాడి, కార్పొరేట్ కు లెటర్ పెట్టిస్తామని తెలిపారు. అదే విధంగా కార్పొరేట్ స్థాయిలో సమస్యలు పరిష్కరిస్తామని, అలవెన్సులపై ఐటి ని యాజమాన్యమే భరించేలా, కార్మికులకు సొంతింటి పథకం కోసం కృషి చేస్తామన్నారు. ఏఐటియుసి ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన ఉంటుందని, కొన్ని సంఘాలు స్ట్రక్చర్ కమిటీ పై అవగాహన లేక ఏఐటియుసి పై బురదజల్లే విధంగా మాట్లాడుతున్నారని, ఇటువంటి విమర్శలు మానుకొని, కార్మికుల పక్షాన నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ లు విక్రమ్ సింగ్, కుమారస్వామి, గని యూనియన్ ఉపాధ్యక్షుడు గోవిందుల రమేష్, గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ప్రేమ్ లాల్, మైనింగ్ స్టాఫ్ పిట్ కార్యదర్శి బానోతు నాగేశ్వరరావు నాయక్, సేఫ్టీ కమిటీ సభ్యులు మేకల సంతోష్, పంగ చంద్రశేఖర్, ఊదారి శ్రీకాంత్, భుక్య రాజేందర్ లు పాల్గొన్నారు.

# కాకినాడ సెజ్, పోర్టు ఆక్రమణలో జగన్‌ను ఏ1గా చేర్చాలి

### ఆక్వాకల్చర్ అథారిటీ ఛైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి

**నెల్లూరు, డిసెంబర్ 5 :** కాకినాడ సెజ్, పోర్టు ఆక్రమణల కేసులో జగన్‌ఏ1గా ఎఫ్ఐఆర్‌లో సీఐడీ చేర్చాలని ఆక్వాకల్చర్ అథారిటీ ఛైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి డిమాండ్ చేశారు. వైసీపీ నేతలు పందుల గుంపు మాదిరి 8320 ఎకరాల కాకినాడ సెజ్ దోపిడీకి దిగారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా గురువారం ఆయన నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ.. కత్తులు, గన్నులతో కేవీరావును అన్ని విధాలా బెదిరించి భయపెట్టి 4 వేల ఎకరాల భూమిని కేవలం 12 కోట్ల రూపాయల పేరుతో అప్పనంగా కొట్టేశారని ఆరోపించారు. భారతదేశంలో రూ.29 వేలకు ఎక్కడా దొరకని ఎకరా భూమి జగన్ వర్గీయులకు మాత్రమే కాకినాడ సెజ్‌లో ఎలా దొరుకుతుందని ఆయన ప్రశ్నించారు. డబ్బులు సంపాదించే కంపెనీని బెదిరించి గుంజుకోవటం వీరి నైజమని అన్నారు. ప్రముఖ కన్సల్టెంట్ రోహిత్ చతుర్వేది ఇచ్చిన నివేదిక ప్రకారం కాకినాడ సెజ్‌లో ఎకరా రేటు రూ. 50 లక్షల పైచిలుకు ఉందని ఆనం వెంకట రమణారెడ్డి అన్నారు. 2 వేల కోట్ల రూపాయల విలువైన కేవీరావు వాటా భూమిని రూ.12 కోట్లు ఇస్తామని చెప్పి కొట్టేశారన్నది సుస్పష్టమన్నారు. చెక్ రూపంలో ఇచ్చిన రూ. 12 కోట్లు కూడా 6 నెలల తర్వాత బ్యాంకులో జమ చేసుకోమనటాన్ని దోపిడీ అనాలా దొంగతనం అనాలా.. చెక్ రూపంలో ఇచ్చిన రూ. 12 కోట్లు 6 నెలల తర్వాత జమ కావటం సాధ్యమా.. అని ప్రశ్నించారు. జగన్ ప్రమేయం లేకుండా ఇది జరగని పని అని, కాకినాడ పోర్టు కైవసం కోసం భారీ మోసానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఒకే కంపెనీని ఇద్దరు కన్సెల్టెంట్లు ఆడిట్ చేసి వెయ్యి కోట్ల రూపాయలు ప్రభుత్వానికి కట్టాలని ఒత్తిడి తెచ్చారని, అలా కట్టని పక్షంలో పోర్టు స్వాధీనం చేయాలని బెదిరించి లొంగతీసుకోవటంతో పాటు షిప్పింగ్ ఏజెంట్లను భయపెట్టారని, కేవీరావు వాటా అమ్మే వరకూ గొంతుమీద కత్తి పెట్టి మరీ బెదిరించారని ఆనం వెంకట రమణారెడ్డి దుయ్యబట్టారు. కాగా వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయి రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ సీఐడీ విభాగం లుక్ ఔట్ సర్క్యులర్ జారీ చేసింది. ఆయనతోపాటు వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి, అరబిందో యజమాని శరత్ చంద్ర రెడ్డిపై ఎల్వోసీ ఇచ్చింది. ఈ ముగ్గురూ విదేశాలకు పారిపోకుండా ముందు జాగ్రత్తగా ఈ సర్క్యులర్ జారీ చేసింది. కాకినాడ సీ పోర్ట్ లిమిటెడ్, కాకినాడ సెజ్‌లోని రూ. 3,600 కోట్ల విలువైన వాటాలను కర్నాటి వెంకటేశ్వరరావు, కేవీ రావు నుంచి గత ప్రభుత్వ హాయంలో బలవంతంగా లాగేసుకున్నారంటూ సీఐడీ నమోదు చేసిన కేసులో కీలక నిందితులుగా వీరున్నారు. వాటాలు రాసివ్వకపోతే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని కేవీ రావును బెదిరించి, భయపెట్టి అత్యధిక షేర్లను అరబిందో సంస్థ సొంతం చేసుకుందనేది ప్రధాన అభియోగం. దీనిపై కేవీ రావు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు సీఐడీ అధికారులు నమోదు చేసిన కేసులో విజయసాయిరెడ్డి, విక్రాంత్ రెడ్డి, శరత్ చంద్రారెడ్డి.. ఈ ముగ్గురు కీలక నిందితులుగా ఉన్నారు. కేవీ రావు స్టేట్‌మెంట్‌ను అధికారులు రికార్డు చేస్తున్నారు. విక్రాంత్ రెడ్డిపై ఇప్పటికే సీఐడీ గురిపెట్టింది. కేవీ రావుతోపాటు మరికొందరి స్టేట్‌మెంట్లు కూడా రికార్డు చేయాలని సీఐడీ అధికారులు భావిస్తున్నారు. అధికారులు కేసు రిజిస్టర్ చేసిన వెంటనే లుకౌట్ నోటీసులుజారీ చేశారు. ఈ ముగ్గురు విదేశాలకు పారిపోకుండా దేశంలో ఉన్న అన్ని విమానాశ్రయాలకు ఎల్వోసీలు పంపినట్లు సీఐడీ అధికారులు పేర్కొన్నారు. వారిని విచారించేందుకు త్వరలో నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## సీఎం కప్ పోటీలలో విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు



**తేదీ, డిసెంబర్ 05, 2024 నిర్మల్:** జిల్లా కేంద్రంతోపాటు యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు
సీఎం కప్ క్రీడలు ఈనెల ఏడవ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఔత్సాహికులైన క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనడానికి రేపటి వరకు (అనగా ఈనెల ఆరో తేదీ వరకు) ఆన్లైన్లో లింకు ద్వారా తమ పేర్లను నమోదు చేసుకో వచ్చని తెలిపారు. పోటీలలో పాల్గొన దలచిన వారు ఆధార్ కార్డ్, పాస్ పోర్టులతో నమోదు చేసుకోవచ్చని అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయాల్లో నమూనా దరఖాస్తు ఫారములు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇతర వివరములకు 9951198890నెంబరును సంప్రదించవచ్చునన్నారు. సీఎం కప్ పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొని ఈ పోటీలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలు కోరారు.

## యువజన కాంగ్రెస్ నూతన రాష్ట్ర అధ్యక్షుడితో సమావేశమైన మహంత్ అర్జున్ కుమార్



**మందమర్రి:-**యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన జక్కిడి శివ చరణ్ రెడ్డి తో గురువారం యువజన కాంగ్రెస్ నాయకుడు మహంత్ అర్జున్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన చరణ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అర్జున్ మాట్లాడుతూ, చరణ్ రెడ్డి నాయకత్వంలో పని చేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ యువజన శ్రేణులందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. దేశ యువతగా దేశ భవిష్యత్తును రూపొందించడంలో యువకులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. చరణ్ రెడ్డి నాయకత్వంతో యువతరం సానుకూల ప్రభా వాన్ని చూపగలమని, అర్థవంతమైన మార్పును తీసుకురాగలమని విశ్వసిస్తున్నమని తెలిపారు. యువత శక్తిని గుర్తుంచుకోవాలని నూతన అధ్యక్షుడైన చరణ్ రెడ్డిని కోరారు. భావితరాలకు ట్రస్టీలు, భవిష్యత్ తరాలకు మెరుగైన ప్రపంచం వదిలిపెట్టేలా చూసుకునే బాధ్యత యువతపై ఉందన్నారు.

# షిండే శఖం ముగిసింది.. ఆయన మళ్లీ సీఎం కాలేరు

### సంజయ్‌రౌత్ కీలక వ్యాఖ్యలు

**ముంబై, డిసెంబర్ 5 :** ఏక్‌నాథ్ షిండేని బీజేపీ ఇన్ని రోజులూ ఉపయోగించుకుందని.. ఇప్పుడు మాత్రం పక్కకు నెట్టేసిందని వ్యాఖ్యానించారు. 'షిండేని బీజేపీ పావులా వాడుకుంది. ఇప్పుడు పక్కకు నెట్టేసింది. ఇక షిండే శకం ముగిసింది. ఆయన మళ్లీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాలేరు. ఆయన అవసరం కూడా బీజేపీకి లేదు. అవసరమైతే షిండే పార్టీని కూడా బీజేపీ విచ్ఛిన్నం చేయగలదు. ఇది ప్రధాని మోదీ రాజకీయ పంథా' అని సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. మహాయుతికి స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ.. 15 రోజులైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయారని రౌత్ అన్నారు. అంటే వారి కూటమిలో ఏదో లోపం ఉందని అర్థమవుతోందన్నారు. అది ఇవాళ కాకపోయినా తర్వాతైనా బయటకి వస్తుందని చెప్పుకొచ్చారు. బుధవారం విధాన్ భవన్‌లో జరిగిన సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలు ఫడ్నవీస్‌ను బీజేపీ ఎల్పీ నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కానున్నారని, మహారాష్ట్రలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడుతున్నట్టు బీజేపీ పరిశీలకులు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, విజయ్ రూపాని ప్రకటించారు. దీంతో ఫడ్నవీస్, ఏక్‌నాథ్ సిండే, అజిత్ పవార్ నేతృత్వంలోని మహాయుతి ప్రతినిధి బృందం బుధవారం సాయంత్రం గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరింది. గురువారం సాయంత్రం 5.30 గంటలకు దక్షిణ ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడోసారి దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. ఫడ్నవీస్‌తో పాటు ఉప ముఖ్యమంత్రులుగా శివసేన నేత, మాజీ సీఎం ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఉప ముఖ్యమంత్రి పదవి తీసుకునేందుకు మొదట షిండే మొండికేశారు. ఆయనను డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించాల్సిందిగా బీజేపీ అధిష్ఠానం, ఫడ్నవీస్ పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఆయన స్పందించలేదు. చివరకు బుధవారం సాయంత్రం అంగీకరించిన షిండే.. ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తానని ప్రకటించారు.

# ఢిల్లీలో కొంత మెరుగు

### పెరుగుతున్న గాలిలో నాణ్యత

**న్యూఢిల్లీ, డిసెంబర్ 5 :** ఢిల్లీలో వాయు కాలుష్యం మెరుగుపడింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 165గా నమోదైంది. ఆనంద్ విహార్‌లో ఏక్యూఐ 178, ఛాందినీ చౌక్ వద్ద 194, ఐటీవో ప్రాంతంలో 130, వాజీపూర్‌లో 152, ఓఖ్లా ఫేజ్-2 వద్ద 147, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 145, పట్పర్గంజ్‌లో 164, ఆయా నగర్‌లో 107, లోధి రోడ్డులో 128, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ 3 వద్ద 162, పంజాబీ భాగ్‌లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 152గా నమోదైంది. అదే సమయంలో కొన్ని ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో గాలి నాణ్యత పూర్ కేటగిరీలో నమోదైంది. ఆర్కేపురంలో 204, ముండ్కాలో 222, షాదీపూర్‌లో 249, నెహ్రూ నగర్‌లో 247, జహన్‌గిర్‌పురిలో 206గా గాలి నాణ్యత సూచీ నమోదైంది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.

## కూటమి ప్రభుత్వంపై పోరుకు వైసీపీ సిద్ధం - తేదీలు ఖరారు

**అమరావతి, డిసెంబర్ 5 :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల సమస్యపై నిర్లక్ష్యం వహించడాన్ని నిరసిస్తూ వైసీపీ పోరుబాటకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బుధవారం అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. చంద్రబాబు ప్రభుత్వంపై నిరసన తేదీలను ఖరారు చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 11న ర్యాలీలు, కలెక్టర్లకు విజ్ఞాపన పత్రాలు అందజేయాలని నాయకులకు వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. ధాన్యానికి మద్దతు ధర, ఉచిత పంటల బీమా పునరుద్ధరణ, రూ. 20 వేల పెట్టుబడి సాయం, డిసెంబర్ 27న పెంచిన కరెంటు ఛార్జీలపై , జనవరి 3న ఫీజు రియింబర్స్‌మెంట్ అంశంపై ఆందోళనలు చేపట్టాలని సూచించారు.

# ఆస్ట్రేలియాతో రెండో టెస్టులో ఓపెనర్లు ఎవరో చెప్పేసిన కెప్టెన్ రోహిత్ శర్మ.. టీమ్ షాకింగ్ నిర్ణయం

ఆస్ట్రేలియాతో తొలి టెస్టు గెలిచిన టీమిండియా.. ఇప్పుడు పింక్ బాల్ టెస్టుకు సిద్ధమవుతోంది. శుక్రవారం నుంచి అడిలైడ్ లో డేనైట్ టెస్టు జరగబోతోంది. పెర్త్ లో బౌన్స్ పరీక్షను సమర్థంగా ఎదుర్కొన్న ఇండియన్ టీమ్ కు ఈ డేనైట్ టెస్టు మరో సవాలు. అయితే ఈ టెస్టులోనూ ఓపెనర్ గా కేఎల్ రాహులే రాబోతున్నట్లు కెప్టెన్ రోహిత్ తేల్చేశాడు.రాహుల్, యశస్వి ఓపెనింగ్పెర్త్ టెస్టులో టీమిండియా సంచలన విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించిన ఓపెనర్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహులే రెండో టెస్టులోనూ ఓపెనర్లుగా కొనసాగనున్నారు. రోహిత్ తిరిగి రావడంతో రాహుల్ మిడిలార్డర్ లో ఆడాల్సి వస్తుందని అందరూ భావించారు. కానీ రాహులే ఓపెనింగ్ చేస్తాడని రోహిత్ స్పష్టం చేశాడు. గురువారం (డిసెంబర్ 5) మీడియాతో అతడు మాట్లాడాడు."రాహుల్ ఓపెనింగ్ చేస్తాడు. నేను మిడిలార్డర్ లో ఎక్కడైనా ఆడతాను" అని రోహిత్ చెప్పడం గమనార్హం. ఈ నిర్ణయం ఒకింత షాక్ కు గురి చేసింది. ఎందుకంటే కొన్నేళ్లుగా రోహితే ఓపెనింగ్ చేస్తూ వస్తున్నాడు. 2018లో చివరిసారి మిడిలార్డర్ లో ఆడిన అతడు.. ఆరేళ్ల తర్వాత మళ్లీ టాపార్డర్ స్థానాన్ని వదులుకున్నాడు.రోహిత్



ఏ స్థానంలో ఆడతాడు?కేఎల్ రాహుల్ ఓపెనింగ్ చేస్తాడని రోహిత్ కన్ఫమ్ చేయడంతో ఇప్పుడతని స్థానం ఏంటన్నది తేలాల్సి ఉంది. ఎందుకంటే మూడో స్థానంలో శుభ్‌మన్ గిల్ రానున్నాడు. దీంతో అక్కడా రోహిత్ కు ఛాన్స్ లేదు. నాలుగో స్థానంలో కోహ్లి వస్తే.. ఐదో స్థానంలోగానీ రోహిత్ కు అవకాశం ఉండదు. నిజానికి ఆ స్థానంలో రిషబ్ పంత్ కొన్నాళ్లుగా నిలకడగా ఆడుతున్నాడు. రోహిత్ కోసం పంత్ ఒక స్థానం తగ్గాల్సి రావచ్చు. కెప్టెన్ కామెంట్స్ బట్టి చూస్తే.. రాహుల్, యశస్వి, గిల్, కోహ్లి, రోహిత్, రిషబ్.. బ్యాటింగ్ ఆర్డర్ ఇలా ఉండే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.పెర్త్ టెస్టులో రోహిత్ లేకపోవడంతో ఓపెనర్ గా వచ్చిన కేఎల్ రాహుల్ సక్సెసయ్యాడు. బ్యాటింగ్ కు ఎంతో కష్టంగా అనిపించిన పెర్త్ లో తొలి ఇన్నింగ్స్ లో 26 రన్స్ చేసిన అతడు.. రెండో ఇన్నింగ్స్ లో 77 రన్స్ చేశాడు. అటు యశస్వి రెండో ఇన్నింగ్స్ లో భారీ సెంచరీ చేశాడు. దీంతో మంచి ఫామ్ లో ఉన్న ఓపెనింగ్ కాంబినేషన్ ను చెడగొట్టకూడదని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. అందుకే రోహిత్ తన స్థానాన్ని త్యాగం చేసి మిడిలార్డర్ కు పరిమితం కానున్నాడు. రోహిత్, గిల్ తప్ప మిగిలిన టీమ్ అంతా తొలి టెస్టులో ఆడిన వాళ్లతోనే నిండిపోనుంది.తొలి టెస్టులో ఏకంగా 295 పరుగులతో గెలిచిన టీమిండియా ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో 1-0 ఆధిక్యంలో ఉంది. అయితే అడిలైడ్ లో డేనైట్ టెస్ట్ రూపంలో పెద్ద సవాలే ఎదురు కానుంది. ఎందుకంటే పింక్ బాల్ టెస్టులో ఆస్ట్రేలియాను ఓడించడం దాదాపు అసాధ్యమనేలా ఆ టీమ్ రికార్డు ఉంది. ఇప్పటి వరకూ 12 డేనైట్ టెస్టులు ఆడిన ఆస్ట్రేలియా ఒక దాంట్లోనే ఓడింది.

# టీ20ల్లో మరో వరల్డ్ రికార్డు.. 349 రన్స్.. 37 సిక్సులు.. బౌలర్ల ఊచకోత.. హార్దిక్ పాండ్యా లేకపోయినా..

టీ20 క్రికెట్లో బరోడా టీమ్ సంచలనం సృష్టించింది. 20 ఓవర్లలో ఏకంగా 349 రన్స్ బాది వరల్డ్ రికార్డు క్రియేట్ చేసింది. అత్యధిక పరుగులే కాదు.. ఒక ఇన్నింగ్స్ లో 37 సిక్స్ లతో అత్యధిక సిక్స్‌ల వరల్డ్ రికార్డును కూడా సొంతం చేసుకుంది. రెండు నెలల కిందట జింబాబ్వే టీమ్ క్రియేట్ చేసిన రికార్డులను ఇప్పుడు బరోడా తిరగరాసింది.బరోడా టీ20 వరల్డ్ రికార్డుప్రస్తుతం దేశంలో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ జరుగుతున్న విషయం తెలుసు కదా. ఇందులో భాగంగా బరోడా, సిక్కిం మధ్య జరిగిన మ్యాచ్ లో వరల్డ్ రికార్డు నమోదైంది. టీ20 చరిత్రలో ఒక ఇన్నింగ్స్ లో అత్యధిక పరుగులు, అత్యధిక సిక్స్ ల రికార్డులు నమోదు కావడం విశేషం. సిక్కింపై 20 ఓవర్లలోనే బరోడా 5 వికెట్లకు 349 రన్స్ చేసింది. ఇంతకుముందు గాంబియాపై జింబాబ్వే టీమ్ 20 ఓవర్లలో 344 రన్స్ చేయగా.. ఆ రికార్డు ఇప్పుడు కనుమరుగైంది.అంతేకాదు ఆ మ్యాచ్ లో జింబాబ్వే 27 సిక్స్ లు బాదగా.. బరోడా ఇప్పుడు 37 సిక్స్ లతో దానిని



తిరగరాసింది. ఇండోర్ లోని ఎమరాల్డ్ హై స్కూల్ గ్రౌండ్లో జరిగిన ఈ మ్యాచ్ లో బరోడా బ్యాటర్ల ధాటికి సిక్కిం బౌలర్ల దగ్గర అసలు సమాధానమే లేకుండా పోయింది. పవర్ ప్లేలోనే 100, 11వ ఓవర్లో 200, 18వ ఓవర్లోనే 300 పరుగులు మైలురాయి చేరుకుంది. తొలి ఓవర్ నుంచి చివరి వరకు 17 రన్ రేట్ కు తక్కువ కాకుండా రన్స్ చేయడం విశేషం.పాండ్యా లేకపోయినా..

బరోడా టీమ్ తరఫున స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా ఈ మ్యాచ్ లో బరిలోకి దిగలేదు. అయినా ఆ టీమ్ తరఫున భాను పనియా సెంచరీ, మరో ముగ్గురు హాఫ్ సెంచరీలు చేశారు. ముఖ్యంగా భాను పనియా అయితే కేవలం 51 బంతుల్లోనే 134 రన్స్ చేశాడు. అందులో 15 సిక్స్ లు ఉన్నాయి. ఇక అభిమన్యు రాజ్‌పుత్, శివాలిక్ శర్మ, విష్ణు సోలంకి కూడా హాఫ్ సెంచరీలు చేశారు. ఈ క్రమంలో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో గతంలో పంజాబ్ పేరిట ఉన్న 275 రన్స్ రికార్డును కూడా బరోడా తిరగరాసింది. పురుషుల టీ20 క్రికెట్ ఒక ఇన్నింగ్స్ లో 300కుపైగా పరుగులు చేసిన మూడో టీమ్ బరోడా. గతంలో నేపాల్, జింబాబ్వే టీమ్స్ ఈ రికార్డును అందుకున్నాయి. భారత గడ్డపైనా టీ20ల్లో ఇదే అత్యధిక స్కోరు. ఈ మధ్యే బంగ్లాదేశ్ పై ఇండియన్ టీమ్ హైదరాబాద్ లో 297 రన్స్ చేయగా.. ఇప్పుడా రికార్డు మరుగున పడింది.

# ఆస్ట్రేలియాతో రెండో టెస్టుకు టీమిండియా తుది జట్టు ఇదే.. ఆ ఇద్దరూ ఔట్.. మరో రెండు మార్పులు కూడా?

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా పెర్త్ లో జరిగిన తొలి టెస్టులో అనూహ్యంగా భారీ విజయం సాధించిన టీమిండియా.. ఇప్పుడు అడిలైడ్ లో డేనైట్ పింక్ బాల్ టెస్టుకు సిద్ధమవుతోంది. అయితే ఈ మ్యాచ్ కు ఇండియన్ టీమ్ తుది జట్టు ఎలా ఉండబోతుందన్నది ఆసక్తికరంగా మారింది. కెప్టెన్ రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ తిరిగి రావడంతో రెండు మార్పులు పక్కాగా జరగనుండగా.. కేఎల్ రాహుల్ ఏ స్థానంలో ఆడతాడన్న ప్రశ్న కూడా తలెత్తుతోంది.రోహిత్, గిల్ ఇన్.. పడిక్కల్, జురెల్ ఔట్

ఆస్ట్రేలియాతో పెర్త్ లో జరిగిన తొలి టెస్టుకు కెప్టెన్ రోహిత్ శర్మ దూరంగా ఉన్న విషయం తెలిసిందే. ఈ మధ్యే అతడు మరోసారి తండ్రి కావడంతో కాస్త ఆలస్యంగా ఆస్ట్రేలియాకు వచ్చాడు. అటు శుభ్‌మన్ గిల్ గాయంతో ఆడలేదు. అయితే ఇప్పుడీ ఇద్దరూ రెండో టెస్టుకు తుది జట్టులోకి రానున్నారు. దీంతో తొలి టెస్టులో మూడో స్థానంలో వచ్చిన దేవదత్ పడిక్కల్, ధృవ్ జురెల్ ఇద్దరూ తప్పుకోనున్నారు. ఇది ముందుగానే ఊహించిందే అయినా.. రోహిత్ రాకతో తొలి టెస్టులో ఓపెనర్ గా రాణించిన కేఎల్ రాహుల్ ఇప్పుడా స్థానాన్ని అతనికి వదులుకోవాల్సిన





పరిస్థితి.ఇక మూడో స్థానంలో గిల్ ఉండటంతో అక్కడా చోటు లేదు. దీంతో రాహుల్ మరోసారి మిడిలార్డర్ లోనే బరిలోకి దిగాల్సి రావచ్చు. తాను ఏ స్థానంలో ఆడాలన్నది రోహిత్, గంభీర్ చెప్పినా.. దానిని బయటకు వెల్లడించబోనని రాహుల్ ఇప్పటికే స్పష్టం చేశాడు. ఓపెనర్లు రోహిత్, యశస్వి.. మూడో స్థానంలో గిల్, నాలుగో స్థానంలో కోహ్లి, ఐదో స్థానంలో రిషబ్ పంత్ వస్తే.. రాహుల్ ఆరో స్థానానికి పరిమితం కావాల్సి ఉంటుంది.మరో రెండు మార్పులు చేస్తారా?తుది జట్టులో ఈ రెండు మార్పులైతే పక్కా. ఇవి కాకుండా మరో రెండు మార్పులు కూడా జరిగే అవకాశాలు ఉన్నట్లు కొన్ని వార్తలు వస్తున్నాయి. అడిలైడ్ పిచ్ కాస్త స్పిన్ కు కూడా అనుకూలించే అవకాశం ఉండటంతో సుందర్ స్థానంలో అశ్విన్, హర్షిత్ రాణా స్థానంలో ఆకాశ్ దీప్ ను తీసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఇప్పటి వరకూ స్పష్టత లేదు.అడిలైడ్ లో జరగబోయే పింక్ బాల్ డేనైట్ టెస్టు కావడంతో టీమ్ మరీ ఎక్కువ మార్పులు చేర్పులు చేసే అవకాశం కనిపించడం లేదు. ఆస్ట్రేలియాలో ఆ జట్టుతో డేనైట్ టెస్టు అంటే అంత సులువు కాదు. ఇప్పటి వరకూ ఆస్ట్రేలియా 12 డేనైట్ టెస్టులు ఆడగా కేవలం ఒక్కదాంట్లోనే ఓడిపోయింది. ఆ లెక్కన అడిలైడ్ లో టీమిండియాకు ఆస్ట్రేలియా నుంచి గట్టి ప్రతిఘటన ఎదురయ్యే ఛాన్స్ కచ్చితంగా ఉంది.టీమిండియా తుది జట్టు అంచనా

రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, రిషబ్ పంత్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా, సిరాజ్, బుమ్రా

# అడిలైడ్ టెస్ట్‌లో యశ్వసీతో ఓపెనింగ్ చేసేదెవరు..?

బోర్డర్ గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో శుక్రవారం నుంచి రెండో టెస్ట్ జరుగనున్నది. టెస్ట్‌కు ముందు భారత కెప్టెన్ రోహిత్ శర్మ బ్యాటింగ్ ఆర్డర్‌పై కీలక వివరాలను వెల్లడించారు. మిడిలార్డర్‌లో తాను బ్యాటింగ్‌కు వస్తానని చెప్పాడు. పింక్ బాల్ టెస్ట్‌లో యశస్వీ జైస్వాల్‌తో కలిసి కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తాడని ప్రకటించాడు. పెర్త్ టెస్ట్‌లో రోహిత్ శర్మ దూరమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జైస్వాల్-రాహుల్ జోడీ చెలరేగిన విషయం తెలిసిందే. రోహిత్ ఎంట్రీ తర్వాత మళ్లీ ఓపెనింగ్ ఎవరు చేస్తారనే చర్చ సాగింది. అడిలైడ్ వేదికగా భారత్-ఆస్ట్రేలియా మధ్య డే-నైట్ జరుగనున్నది. ఇప్పటికు ఐదు టెస్టుల సిరీస్‌లో





టీమిండియా 1-0తో ఆధిక్యంలో ఉన్నది. మ్యాచ్‌కు ముందు విలేకరుల సమావేశంలో రోహిత్ శర్మ మాట్లాడుతూ కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్‌ని ప్రారంభిస్తాడని.. తాను మిడిలార్డర్‌లో వస్తానని చెప్పాడు.ఆస్ట్రేలియా ప్రైమ్‌మినిస్టర్స్ ఎలెవన్‌తో జరిగిన మ్యాచ్‌లో రాహుల్-యశస్వీ ఇన్నింగ్స్‌ను ప్రారంభించగా.. రోహిత్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. డే-నైట్ టెస్టులో ఏ స్థానంలో బ్యాటింగ్ చేస్తాడో చూడాల్సిందే. పెర్త్ టెస్ట్‌లో రాహుల్, జైస్వాల్ భారత్‌కు శుభారంభం అందించారు. తొలి టెస్ట్ రెండో ఇన్నింగ్‌లో 200పైగా పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. రాహుల్ 77 పరుగులు చేశాడు. ప్రైమ్‌మినిస్టర్స్ ఎలెవన్‌తో జరిగిన ప్రాక్టీస్ టెస్ట్‌లో యశస్వి, రాహుల్ ఇన్నింగ్స్ ప్రారంభించి అర్ధ సెంచరీ భాగస్వామ్యాన్ని నమోదు చేశారు.

# మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేస్తా.. త్యాగం చేసిన రోహిత్ శర్మ



**అడిలైడ్:** రోహిత్ శర్మ తన బ్యాటింగ్ పొజిషన్‌ను మార్చేశాడు. అడిలైడ్‌లో ఆస్ట్రేలియాతో జరిగే రెండో టెస్టులో.. కేఎల్ రాహుల్ ఓపెనింగ్‌లో ఆడనున్నట్లు తెలిపాడు. పెర్త్ టెస్టులో ఓపెనింగ్‌లో ఆడిన రాహుల్.. 26, 77 రన్స్ స్కోర్ చేశాడు. సెకండ్ ఇన్నింగ్స్‌లో జైస్వాల్‌తో కలిసి 201 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఆ టెస్టులో ఇండియా 295 రన్స్ తేడాతో నెగ్గిన విషయం తెలిసిందే. పెర్త్ టెస్టుకు రోహిత్ శర్మ గైర్హాజరు కావడంతో.. జైస్వాల్‌తో కలిసి రాహుల్ ఇన్నింగ్స్ ఓపెన్ చేశాడు.ఇవాళ మీడియాతో మాట్లాడిన కెప్టెన్ రోహిత్ ఈ విషయంపై క్లారిటీ ఇచ్చాడు. కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్‌ను ఓపెన్ చేస్తాడని, మిడిల్ ఆర్డర్‌లో తాను ఆడనున్నట్లు చెప్పాడు. ఆ పొజిషన్‌లో ఆడడం తనకు ఈజీ కాదు అని, కానీ జట్టు మంచి కోసం తన పొజిషన్‌ను త్యాగం చేయాల్సి వస్తుందని రోహిత్ తెలిపాడు. కుమారుడు పుట్టడంతో.. రోహిత్ శర్మ తొలి టెస్టుకు దూరం అయ్యాడు. ఆ బ్రేక్ నుంచి వచ్చిన అతను రేపటి నుంచి జరిగే టెస్టులో ఆడనున్నాడు.

# టీ20ల్లో బరోడా వరల్డ్ రికార్డు.. అత్యధిక సిక్సర్లు నమోదు



**ఇండోర్:** సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ మ్యాచ్‌లో బరోడా జట్టు ప్రపంచ రికార్డు నమోదు చేసింది. టీ20ల్లో అత్యధిక స్కోరు చేసిన జట్టుగా నిలిచింది. సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన బరోడా జట్టు 5 వికెట్ల నష్టానికి 349 రన్స్ చేసింది. ఇండోర్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో బరోడా బ్యాటర్ భాను పానియా 51 బంతుల్లో 134 రన్స్ చేశాడు. ఆ రైట్‌హ్యాండ్ బ్యాటర్ 15 సిక్సర్లు, 5 బౌండరీలు బాదాడు. 260 స్ట్రయిక్ రేట్‌తో అతను స్కోరింగ్ చేశాడు. శివాలిక్ శర్మ 17 బంతుల్లో 55, విష్ణు సోలాంకి 16 బంతుల్లో 50, అభిమన్యు సింగ్ 17 బంతుల్లో 53 రన్స్ చేశారు.టీ20 ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డును బరోడా సొంతం చేసుకున్నది. ఈ మ్యాచ్‌లో 37 సిక్సర్లు బాదింది బరోడా.

గతంలో గాంబియాతో జరిగిన మ్యా చ్‌లో జింబాబ్వే జట్టు 27 సిక్సర్లు కొట్టింది. టీ20ల్లో గతంలో ఓ సారి 300 స్కోరు దాటింది. 2023లో మంగోలియాతో జరిగిన టీ20 మ్యాచ్‌లో నేపాల్ 3 వికెట్ల నష్టానికి 314 రన్స్ చేసింది.

# కోహ్లీ ఫిట్‌నెస్ సీక్రెట్ బయటపెట్టిన అనుష్క.. ఆ మూడింటికే అధిక ప్రాధాన్యం



స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఫిట్‌నెస్‌కి అధిక ప్రాధాన్యం ఇస్తాడన్న విషయం అందరికీ తెలిసిందే. ప్రపంచంలోని ఫిట్టెస్ట్ క్రికెటర్ఎవరు? అని అడిగితే.. కోహ్లీ అని ఎవరైనా ఠక్కున చెప్పేస్తారు. ఇందులో ఎలాంటి సందేహం లేదు. నిరంతరం కష్టపడుతూ తన శరీరాన్ని దృఢంగా ఉంచుకుంటాడు. ఆటతో పాటు ఫిట్‌నెస్‌తో విరాట్ కోట్లాది మంది అభిమానుల మనసు గెలిచాడు. ఫిట్‌నెస్‌లో భారత క్రికెట్ జట్టు సభ్యులందరూ విరాట్‌ను స్ఫూర్తిగా తీసుకుంటారు. వ్యాయామం, డైట్‌కు అంతలా ప్రాధాన్యమిస్తాడు ఈ స్టార్ బ్యాట్స్‌మెన్.అయితే, కోహ్లీ ఫిట్‌నెస్ వెనుక ఉన్న రహస్యాన్ని ఆయన సతీమణి, స్టార్ నటి అనుష్క శర్మ తాజాగా బయటపెట్టారు. కోహ్లీ మూడింటికే అధిక ప్రాధాన్యత ఇస్తారని చెప్పుకొచ్చారు. ఫిట్‌నెస్, ఆహారం విషయంలో క్రమశిక్షణతో ఉంటారని తెలిపారు. రోజూ ఉదయం లేవగానే కార్డియో వర్కవుట్స్ చేస్తారని వెల్లడించారు. తనతో క్రికెట్ కూడా ప్రాక్టీస్ చేస్తారని అనుష్క చెప్పుకొచ్చారు. ఇక ఆహారం విషయానికి వస్తే.. జంక్ ఫుడ్ అస్సలు తినరని, కూల్ డ్రింక్స్ వంటి వాటికి దూరంగా ఉంటారని స్పష్టం చేశారు. కోహ్లీ దాదాపు 10 ఏళ్లుగా బటర్ చికెన్ తినలేదని అనుష్క చెప్పుకొచ్చారు. ఇక కోహ్లీ నిద్రకు కూడా తగిన ప్రాధానత్య ఇస్తారని తెలిపారు. నిద్ర విషయంలో అస్సలు రాజీపడరని చెప్పారు. దాదాపు ఎనిమిది గంటలపాటు ప్రశాంతంగా నిద్రపోతారని వివరించారు. మంచి నిద్రతో తగిన విశ్రాంతి పొందుతాడని అనుష్క తెలిపారు.

# అడిలైడ్ టెస్ట్‌కు ఎలాంటి పిచ్ తయారు చేస్తున్నారంటే..? పింక్ బాల్ టెస్ట్‌లో పైచేయి ఎవరిది..?

బోర్డర్ గవాస్కర్ టెస్ సిరీస్‌లో భాగంగా రెండో మ్యాచ్ అడిలైడ్ వేదికగా జరుగనున్నది. ఈ డే-నైట్ మ్యాచ్‌లో గులాబీ బంతితో ఆస్ట్రేలియాతో టీమిండియా తలపడనున్నది. ఈ మ్యాచ్‌లో త్వరగా పాతబడకుండా ఉండేందుకు పిచ్‌పై ఆరు మిల్లీమీటర్ల గడ్డిని అలాగే ఉంచనున్నట్లు మ్యాచ్‌కు ముందు అడిలైడ్ ఓవల్ పిచ్ క్యూరేటర్ డామియన్ హాఫ్ చెప్పారు. పెర్త్‌లో టీమిండియా రికార్డు స్థాయిలో 295 పరుగుల తేడాతో విజయం సాధించింది. ప్రస్తుతం సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో భారత్ ఆధిక్యంలో ఉన్నది. రెండో టెస్ట్‌లో స్పిన్ బౌలింగ్ కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. పిచ్‌పై గడ్డి ఉండడంతో ఆరంభంలో ఫాస్ట్ బౌలర్లకు సహకరించే అవకాశం ఉంది. మ్యాచ్ సాగుతున్న కొద్దీ స్పిన్నర్లు సహకరిస్తుందని క్యూరేటర్ డామియన్ పేర్కొన్నారు.అడిలైడ్‌లో లైట్ల వెలుతురులో బ్యాటింగ్ కష్టమని చరిత్ర చెబుతున్నది. పిచ్‌పై ఆరు మిల్లీమీటర్ల గ్రాస్ ఉండడం బ్యాటింగ్‌కు కష్టంగా మారే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఎండిపోయి కట్టిగా ఉన్న గడ్డిని వదిలేసేందుకు ప్రయత్నిస్తున్నామని.. గరిష్ఠ వేగంతో పాటు బౌన్స్ వచ్చేందుకు గ్రాస్‌ని వదిలేస్తున్నట్లు క్యూరేటర్ పేర్కొన్నారు. పెర్త్ టెస్ట్‌లో మ్యాచ్ సాగుతున్న కొద్దీ బ్యాటింగ్ సులువుగా మారింది. పిక్ బాల్ టెస్ట్ కోసం సైతం క్యూరేటర్ ఇదే ప్రణాళికతో పిచ్‌ను రెడీ చేస్తున్నారు. సాధారణంగా స్పిన్ పాత్ర పోషిస్తుంది. గడ్డి కారణంగా బంతి వేగంగా దూసుకెళ్లడంతో పాటు సాధారణంగా బౌన్స్ వస్తుంది.బంతి పాతబడుతున్న కొద్దీ



బ్యాట్స్‌మన్ దాన్ని సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తున్నట్లు క్యూరేటర్ చెప్పుకొచ్చారు. పెర్త్ టెస్టులో స్పిన్నర్లు పెద్దగా ప్రభావం చూపలేకపోయారని.. అడిలైడ్ ఓవల్ పిచ్ స్పిన్నర్లకు అనుకూలిస్తుందని చెప్పారు. అడిలైడ్‌లో స్పిన్ కీలకపాత్ర పోషిస్తుందని.. మ్యాచ్‌లో స్పెషలిస్ట్ స్పిన్నర్‌ని తుదిజట్టులో తీసుకోవాలన్నారు. మ్యాచ్‌లో ఇరు జట్లు రాణించడమే లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఫాస్ట్ బౌలర్లతో పాటు రాత్రి సెషన్‌లో స్పిన్ కీలకపాత్ర పోషించేలా బ్యాలెన్స్‌ను సరి చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. 2020లో ఇదే మైదానంలో భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 36 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఆ తర్వాత ఆస్ట్రేలియాలో టీమిండియాకు ఇదే తొలి పింక్ బాల్ టెస్ట్. అయితే, పిచ్‌లో ఎలాంటి లోపం లేదని హాఫ్ చెప్పుకొచ్చారు.ఆస్ట్రేలియా జట్టు..పాట్ కమిన్స్ (కెప్టెన్), స్కాట్ బోలాండ్, అలెక్స్ కారీ (వికెట్ కీపర్), జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లాబుషాగ్నే, నాథన్ లియోన్, మిచెల్ మార్ష్, నాథన్ మెక్‌స్వీనీ, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్.భారత్ జట్టు..
రోహిత్ శర్మ (కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, అభిమన్యు ఈశ్వరన్, దేవదత్ పడిక్కల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, రెడ్డి, వాషింగ్టన్ సుందర్.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# హైదరాబాద్ సంధ్య థియేటర్ యాజమాన్యంపై కేసు




ఆర్టీసీ క్రాస్ రోడ్స్?లోని సంధ్య థియేటర్? యాజమాన్యంపై కేసు నమోదు అయ్యింది. సంధ్య థియేటర్‌లో పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా విషాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. సినిమా చూసేందుకు వచ్చిన అభిమానుల మధ్య జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతిచెందారు.బుధవారం రాత్రి పుష్ప 2 బెనిఫిట్ షోను చూసేందుకు హీరో అల్లు అర్జున్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌కు రాగా.. అతడిని చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు. దీంతో తొక్కిసలాట చోటుచేసుకున్నది. ఈ క్రమంలో వారిని నిలువరించేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేశారు. దీంతో దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన రేవతి (39) అనే మహిళతో పాటు ఆమె కుమారుడు శ్రీతేజ్ (9) కింద పడిపోయి జనాల కాళ్ల మధ్య నలిగిపోయారు. వారిద్దరూ తీవ్ర గాయాలతో సొమ్మసిల్లి పడిపోయారు. వెంటనే తల్లీకుమారులను పోలీసులు పక్కకు తీసుకెళ్లి సీపీఆర్ చేశారు. ఆ తర్వాత ఓ ప్రైవేట్ దవాఖాన తరలించగా.. చికిత్స పొందుతూ రేవతి మృతి చెందారు. శ్రీతేజ్ పరిస్థితి విషమంగా ఉండటంతో నిమ్స్?హాస్పిటల్‌కు తరలించగా.. ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు.అయితే ఈ ఘటనకు సంబంధించి సంధ్య థియేటర్? యాజమాన్యంపై కేసు నమోదు అయ్యింది. థియేటర్ యాజమాన్యం సెక్యూరిటీ సరిగ్గా ఏర్పాటు చేయకపోవడంతోనే తొక్కిసలాట జరిగి ఓ మహిళ మృతి చెందరాని పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు సంధ్య థియేటర్ యాజమాన్యంపై ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు.

## శోభిత మెడలో తాళి కట్టిన చైతూ..



అక్కినేని నాగచైతన్య శోభిత ధూళిపాళ్లవివాహం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వీరిద్దరూ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయ బద్ధంగా వీరి వివాహం జరిగింది. ఇరు కుటుంబ సభ్యుల సమక్షంలో శోభిత మెడలో చైతూ తాళి కట్టారు. ఆ సమయంలో వేదికపై నాగార్జున, అమల, అఖిల్ అక్కినేని, వెంకటేశ్, దగ్గుబాటి సురేశ్ బాబు సహా ఇతర కుటుంబ సభ్యులు ఎంతో సంతోషంగా కనిపించారు. ఇక చైతూ.. శోభిత మెడలో తాళి కడుతున్న సమయంలో అఖిల్ తెగ హంగామా చేశారు. ఈలలు వేస్తూ సందడి చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.ఈ వివాహ వేడుకకు చిరంజీవి, సుబ్బిరామిరెడ్డి, హీరో కార్తి, రామ్‌చరణ్, రానా, నాని, కీరవాణితో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. 'చైతన్య, శోభిత తమ జీవితంలో అందమైన అధ్యాయాన్ని మొదలుపెట్టారు. నాకిది భావోద్వేగభరితమైన క్షణం. శోభితను మా అక్కినేని కుటుంబంలోకి ఆహ్వానిస్తున్నాం. నాన్న ఏఎన్నార్ శతజయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయన విగ్రహం ముందు ఈ పెళ్లి వేడుక పేర్కొన్నారు.

## ఓటీటీలోకి అలియా భట్ 'జిగ్రా'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?




బాలీవుడ్ అగ్ర కథానాయిక అలియా భట్ నటించిన రీసెంట్ సూపర్ హిట్ చిత్రం 'జిగ్రా' ఈ సినిమాకు వసన్ బాల దర్శకత్వం వహించగా.. ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, అలియా భట్, షాహీన్ భట్ సోమెన్ మిశ్రా సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం డిసెంబర్ 06 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. బ్రదర్, సిస్టర్ సెంటిమెంట్‌తో వచ్చిన ఈ సినిమాలో అలియా భట్ అక్కగా నటించగా.. వేదాంగ్ రైనా తమ్ముడి పాత్రలో నటించాడు. టాలీవుడ్ నటుడు రాహుల్ రవీంద్రన్ కీలక పాత్రలో మెరిశాడు.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తమ చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన సత్యభామ ఆనంద్ (అలియా భట్) తమ్ముడికి (వేదాంగ్ రైనా) అన్ని తానై పెంచుతుంది.

# పవర్ ఫిలాసఫీ.. పూరి జగన్నాథ్ కొత్త పాడ్ కాస్ట్

టాలీవుడ్ అగ్ర దర్శకుడు పూరీ జగన్నాథ్ మరో కొత్త పాడ్ కాస్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. పూరీ సినిమాలను తెరకెక్కించడమే కాకుండా అప్పుడప్పుడు సోషల్ మీడియాలో ఫిలాసఫీ పేరిటా పాడ్ కాస్ట్‌లు చేస్తాడన్న విషయం తెలిసిందే. పూరి మ్యూజింగ్స్ అనే పేరుతో పూరీ తన భావాలను వివిధ అంశాలపై మాట్లాడుతుంటాడు. ఈ విషయాలను యూట్యూబ్ వేదికగా అప్లోడ్ చేస్తూ ఉంటాడు. దీనికి ప్రేక్షకుల నుంచి కూడా మంచి ఆదరణ ఉంది. ఈ వారం పవర్ ఫిలాసఫీ అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు.

పవర్ అంటే ఏంటి.. నాకు అది కావాలి ఇది కావాలి అని కోరుకోవడం పవర్ కాదు. అవి నాకు వద్దు అనుకోవడం పవర్. జీవితంలో కొన్ని కొన్ని వదులుకునే సత్తా ఉండటం పవర్. చెయ్యి చాచటం పవర్ కాదు దానం చేయటం పవర్. అంత చలిలో నీ ఒంటి మీద ఉన్న శాలువ తీసి పక్కవాడికి కప్పడం పవర్. దాచుకోవడం పవర్ కాదు. పదిమందికి పంచడం పవర్. చాలా విషయాల్లో చాలా మందికి నో చెప్పగలగాలి. కానీ అలా చెప్పకపోవడం పవర్. జీవితంలో ఒంటరిగా ఉండగలగటం పవర్. నాకు పిల్లలు వద్దు అనుకోవడం పవర్.

ఒంటరిగా నీతో నువ్వు కూర్చోగలగడం.. నీ నిర్ణయాలు నువ్వు తీసుకోగలగడం. ఎవరి మీద ఆధారపడకుండా బతకడం పవర్. సమస్యలు వస్తే వాటికి దూరంగా పోవడం పవర్ అవ్వదు. వాటిని ధైర్యంగా ఎదుర్కోవడం పవర్. సింపుల్‌గా బతకటం ఎవ్వరిని నొప్పించకుండా ఉండటం. ఇవన్నీ



పవర్‌ఫుల్ లక్షణాలు. ఒక రాజ్యాన్ని సృష్టించడానికి మీకు పవర్ కావాలి. అదే రాజ్యాన్ని వదులుకోవడానికి కూడా ఇంకా పవర్ కావాలి. ఈ విషయంలో మంచి ఉదాహరణ గౌతమ బుద్ధుడు. ఈ మధ్యకాలంలో బుద్ధుడి కంటే ఎక్కువ త్యాగం చేసిన వ్యక్తి ఒకడు ఉన్నాడు. అతని పేరు సిరిపాన్ని. అతను మలేషియన్ బిలియనర్. తన వద్ద ఉన్న 50 వేల కోట్ల ఆస్తిని వదులుకొని బౌద్ధ సన్యాసిగా మారాడు. అతను ఇప్పుడు థాయిలాండ్, మయన్మార్ బోర్డర్‌లో ఒక ఫారెస్ట్ లో ఉన్న బౌద్ధ మఠంలో సన్యాసి జీవితం గడుపుతున్నాడు. అంత డబ్బు మనం జీవితంలో సంపాదించలేము.

# 'పుష్ప 2' స్క్రీనింగ్ లేనట్లే.. అధికారికంగా ప్రకటించిన ప్రసాద్స్ మల్టీప్లెక్స్




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన తాజా చిత్రం పుష్ప 2 ది రూల్ నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే బుధవారం రాత్రి నుంచి ప్రీమియర్ షోలు పడుతుండగా.. బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకుని రన్ అవుతుంది ఈ చిత్రం. అయితే ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ ప్రసాద్స్ మల్టీప్లెక్స్ ఓపెన్ అవ్వలేదన్న విషయం తెలిసిందే. గత నాలుగు రోజులు నుంచి అభిమానులు కూడా ప్రసాద్స్‌లో ఎప్పుడు స్టార్ట్ అవుతాయా ఎప్పుడూ బుకింగ్ చేద్దామా అని ఆతృతతో ఎదురుచూస్తున్నారు. దీనికి కారణం ఏంటి అని చూస్తే.. ప్రసాద్ మల్టీప్లెక్స్ యాజమాన్యంకు.. 'పుష్ప 2' నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్‌కి ఇంకా డీల్ కుదరట్లేదు అని తెలుస్తుంది. ఈ సినిమాకు సంబంధించి ప్రసాద్ నుంచి ఎక్కువ షేర్ మైత్రి అడిగినట్లు సమాచారం. అయితే ఈ వార్తలపై ప్రసాద్స్ మల్టీప్లెక్స్ తాజాగా స్పందించింది. పుష్ప 2 సినిమాను ప్రసాద్స్‌లో ప్రదర్శించట్లేమని వెల్లడించింది.మా విలువైన స్పాన్సర్స్ కి, పార్టనర్స్‌కి.. 2 దశాబ్దాలకు పైగా.. మేము సినీ ప్రేక్షకులకి గొప్ప సినిమా అనుభూతిని అందించడానికి కట్టుబడి ఉన్నాము. అనుకోని కారణాల వల్ల, మేము పుష్ప 2 సినిమాను ప్రసాద్స్ మల్టీప్లెక్స్‌లో ప్రదర్శించలేక పోతున్నాము. ఈ విషయం మీకు ఇబ్బంది కలిగించి ఉంటే మేము దానికి చాలా చింతిస్తున్నాము. ఈ విషయంలో మా హృదయపూర్వక క్షమాపణలు తెలుపుకుంటున్నాము. ఈ వివాదాన్ని అర్థం చేసుకొని మాతో ఉన్నందుకు ధన్యవాదాలు. మీ మద్దతు..వెల్లడించింది.

## అభిమానికి క్షమాపణలు చెప్పిన నానా పటేకర్



ఏడాది కిందట జరిగిన ఒక సంఘటనకు సంబంధించి బాలీవుడ్ విలక్షణ నటుడు నానా పటేకర్ క్షమాపణలు తెలిపాడు. నానా పటేకర్ ప్రధాన పాత్రల్లో వస్తున్న తాజా చిత్రం వన్‌వాస్ ఈ సినిమా డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు నానాజీ. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన గత ఏడాది ఈ సినిమా షూటింగ్‌లో జరిగిన సంఘటనపై క్షమాపణలు తెలిపాడు. కాశీలో ఈ సినిమా షూటింగ్ జరుగుతుండగా.. నానా పటేకర్ దగ్గరికి వచ్చి ఓ అభిమాని సెల్ఫీ దిగాలని చూస్తాడు. దీంతో అసహనానికి గురైన నానా యువకుడి తలపై గట్టిగా కొట్టారు. ఈ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నానాపటేకర్‌పై విమర్శలు వెల్లువెత్తాయి.తాజాగా ఈ విషయంపై స్పందించిన నానా జరిగిన ఘటనపై పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. యువకుడికి క్షమాపణలు చెప్పారు. ఆరోజు నేను షూటింగ్‌లో ఉన్నాను.

## పుష్ప- ది రూల్ మూవీ రివ్యూ

### : అల్లు అర్జున్ మాస్ జాతర ఎలా వుంది?



గత కొద్ది వారాలుగా దేశం మొత్తం, అన్ని భాషల్లో ఎక్కడ చూసినా 'పుష్ప -2' చర్చనే నడుస్తున్నది.. 'పుష్ప అంటే ఫైర్ అనుకుంటివా.. కాదు వైల్డ్ ఫైర్' అని ట్రైలర్‌లో చూపించిన డైలాగ్ తరహాలోనే పుష్పరాజ్ మేనియా ఓ దావానంలా వ్యాపించింది.. అందుక్కారణం పార్ట్-1లో పుష్పరాజ్ పాత్ర క్రియేట్ చేసిన ఇంపాక్ట్ అని చెప్పొచ్చు.. ముఖ్యంగా మాస్ ఆడియన్స్‌కి పుష్పరాజ్ బాగా చేరువయ్యాడు.. దీనితోపాటు 'పుష్ప' బాక్సఫీస్ వద్ద అద్భుత విజయం సాధించటం, అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు గెలుచుకోవడంతో 'పుష్ప -2'పై అంచనాలు ఆకాశాన్నంటాయి. పాట్నా మొదలుకొని మొన్నటి హైదరాబాద్ ప్రీ రిలీజ్ ఈవెంట్ వరకు చిత్ర బృందం దూకుడుగా చేసిన ప్రమోషనల్ కార్యక్రమాలు సినిమాపై మరింత క్రేజ్‌ని పెంచాయిఇక విడుదలకు ముందే అనేక రికార్డులు బద్దలుకొట్టింది పుష్ప 2. ప్రీ రిలీజ్, ప్రీ బుకింగ్స్ లో కొత్త రికార్డులు నెలకొల్పింది. ఆరు భాషల్లో 12 వేలకిపైగా థియేటర్లలో విడుదలైన ఏకైక తెలుగు సినిమాగా నిలిచింది.. మరి ఇన్ని భారీ అంచనాల మధ్య విడుదలైన 'పుష్ప 2హాయిగా జీవితం సాగిస్తుంటాడు.

# ఓటీటీలోకి వచ్చేసిన 'మట్కా', 'అమరన్'.. స్ట్రీమింగ్ ఎందులో అంటే.!




తెలుగు సినీ ప్రేక్షకులకు ఈరోజు పండగనే చెప్పుకోవాలి. ఒకవైపు నేడు పుష్ప 2 ది రూల్ విడుదలై థియేటర్లో సందడి చేస్తుంటే.. మరోవైపు ప్రేక్షకులను అలరించడానికి రెండు బడా సినిమాలు ఓటీటీలోకి వచ్చాయి. వరుణ్ తేజ్ నటించిన రీసెంట్ మూవీ మట్కాతో పాటు శివ కార్తికేయన్ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం అమరన్‌లు ఓటీటీలో సందడి చేస్తున్నాయి.విడుదలై నెల కూడా కాకుండానే ఓటీటీలోకి వచ్చేసింది వరుణ్ తేజ్ మట్కా మూవీ. వరుణ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ డిజాస్టర్‌గా నిలిచిన ఈ సినిమా తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. మెగా హీరో వరుణ్ తేజ్‌కి ఈ మధ్య అసలు కలిసి రావాట్లేదన్న విషయం తెలిసిందే. అప్పుడెప్పుడో ఫిదా, తొలిప్రేమ సినిమాలతో సాలిడ్ హిట్లు అందుకున్న ఈ కుర్ర హీరో కెరీర్ గ్రాఫ్ సడన్‌గా పడిపోయింది. ఆపరేషన్ వాలంటైన్, గాండీవ ధారి అర్జున, గని సినిమాలతో వరుస డిజాస్టర్‌లను అందుకున్నాడు. ఇప్పుడు మట్కా సినిమాతో తాజాగా మరో డిజాస్టర్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఈ సినిమా ఎంతటి పరజయం అందుకుంది అంటూ కనీసం పెట్టిన బడ్జెట్ కూడా రాకపోవడం విశేషం. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. తమిళ అగ్ర కథానాయకుడు శివ కార్తికేయన్, నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ అమరన్. ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించాడు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861